

శనివారం 27 జూన్ 2026 https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## డేటా లేక్‌తో సమగ్ర పాలన!

రాష్ట్రంలో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ వినియోగంపై ప్రజల్లో మరింతగా అవగాహన కల్పించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీజీఎస్ లక్ష్యాలు, ప్రాజెక్టుల ప్రగతిపై ఆ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రభుత్వ శాఖల సమాచారాన్ని క్రోడీకరించేందుకు చేపట్టిన డేటా లేక్ పనులన్నీ జులైనాటికి పూర్తికావాలని మంత్రి ఆదేశించారు. "కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల జారీలో అడ్డంకులు తొలగించాలి. రేషన్ కార్డుల విభజన, కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడం, తొలగించే ప్రక్రియను మరింత సులభతరం చేయాలి. సంజీవని కార్య క్రమాన్ని కూడా డేటా లేక్‌తో అనుసంధా నించాలి. పాఠశాలల్లో డ్రాప్ అవుట్లను డేటా లేక్ ద్వారా విశ్లేషించి, తగ్గించడానికి గల మార్గాలను అన్వేషించాలి" అని మంత్రి సూచించారు.

- 'మనమిత్ర'పై ప్రజలకు అవగాహన కల్పించాలి
- కుల, ఆదాయ పత్రాల జారీలో అడ్డంకులు తొలగించాలి
- రేషన్ కార్డుల విభజనను మరింత సులభతరం చేయండి
- అభ్యర్థి ఆధార్ నెంబర్‌తో సర్టిఫికెట్లన్నీ డీజీ వెరిపై చేసేలా ఉండాలి
- ఆర్టీజీఎస్‌పై సమీక్షలో మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం

2



## టీచర్లే.. ఛేంజ్ మేకర్లు

- విద్యావ్యవస్థలో మార్పునకు ఉపాధ్యాయులు నాయకత్వం వహించాలి
- కష్టపడి మంచి ఫలితాలు సాధించే ఉపాధ్యాయులకు గుర్తింపునిస్తాం
- విద్యావ్యవస్థలో సంస్కరణల వల్లే ప్రైవేటునుంచి లక్షమంది చేరిక
- అందరం కలిసికట్టుగా ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ సాధిద్దాం
- విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్‌ను నెం.1గా నిలబెడదాం
- సింగపూర్ అధ్యయన యాత్రకు వెళ్లిన టీచర్లతో మంత్రి లోకేష్ భేటీ

3

## 'ఫ్రైడే - డ్రైడే' పక్కాగా అమలు చేయాలి



- ప్రజారోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత
- పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి
- అధికారులతో సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్

3



## మనమంతా ఒకే కుటుంబం

- ఉపాధి హామీ కార్మికులతో మంత్రి నిమ్మల
- కుటుంబాల సమేతంగా భోజనాలు.. మహిళలకు చీరలు అందజేత

6



## వెలిగొండకు సీఎం చంద్రబాబు

- నేడు మార్కాపురం జిల్లాలో పర్యటన
- ప్రాజెక్టు పరిశీలన... లబ్ధిదారులతో భేటీ
- గిద్దలూరులో 'సంజీవని' ప్రారంభించనున్న సీఎం

- వివరాలు 2 లో..



## పొగాకు గిట్టుబాటు ధరకు ప్రభుత్వం భరోసా

- మార్కెట్ పరిస్థితులపై నిరంతర నిఘా పెట్టాలి
- టెలీ కాన్ఫరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు


- వివరాలు 10 లో..



## దేశానికే రోల్ మోడల్‌గా 'సంజీవని'

- ఆగస్టు 15నాటికి రాష్ట్రవ్యాప్తంగా అమలు
- ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రతే సీఎం ధ్యేయం
- 104 మొబైల్ ల్యాబ్ సేవలు.. 75 వరకు ఉచిత వైద్య పరీక్షలు
- సంజీవినితో లారీ డ్రైవర్ ప్రాణాలు కాపాడిన ప్రభుత్వం
- గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి


- వివరాలు 11 లో..



## కరవుగడ్డకు కృష్ణమ్మ జలాలు

- తుది దశకు చేరిన వెలిగొండ ఫేజ్ 1 పనులు
- నేడు నిర్వాసితులకు పరిహారం అందించనున్న చంద్రన్న
- వచ్చే నెలలో సాగునీటి విడుదలకు సన్నాహాలు





9

దశాబ్దాల నిరీక్షణకు తెరపడే సమయం ఆసన్నమైంది. కరవుతో కన్నీరు మిగిలిన లక్షలాది రైతుల జీవితాల్లో కృష్ణా జలాలు వెలుగు నింపబోతున్నాయి. ఆ చారిత్రాత్మక క్షణానికి సాక్షిగా నిలవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు స్వయంగా వెలిగొండ ప్రాజెక్టును సందర్శించనున్నారు. ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల దాహార్తిని తీర్చేందుకు 1996లో చంద్రబాబే శంకుస్థాపన చేసిన ఈ మహాప్రాజెక్టు – నిధుల కొరత, పాలనా జాప్యాలు, వైసీపీ నిర్లక్ష్యంతో దశాబ్దాలపాటు నత్తనడకన సాగింది. ఐదేళ్ల గొడ్డలి పాలనలో బిల్లులు నిలిపి, టీబీఎం ఇరికించి, 7,555 నిర్వాసితులకు ఒక్క రూపాయీ ఇవ్వని దుస్థితి నెలకొంది. కానీ 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చిత్రం మారిపోయింది. కేవలం 24 నెలల్లోనే రూ.758కోట్ల పనులు పూర్తిచేసి, టీబీఎం తొలగింపు నుంచి ఫీడర్ కాలువ లైనింగ్ వరకూ – అన్నీ చివరి దశకు తీసుకొచ్చారు. జూలై 2026 నాటికి 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యం ఇప్పుడు చేతికందే దూరంలో ఉంది. ఆసియా అతిపెద్ద సాగునీటి టన్నెల్స్ ద్వారా కరవు భూముల్లో చిరుమొలకలు తొడగడమే తరువాయి..!

# వెలిగొండకు సీఎం చంద్రబాబు

- నేడు మార్కాపురం జిల్లాలో పర్యటన
- ప్రాజెక్టు పరిశీలన... లబ్ధిదారులతో భేటీ
- గిద్దలూరులో 'సంజీవని' ప్రారంభించనున్న సీఎం

అమరావతి(చైతన్యరథం):ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు మార్కాపురం జిల్లాలో పర్యటించను న్నారు. ఒకే రోజున యర్రగొండపాలెం, గిద్దలూరు నియోజకవర్గాల్లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. జూలై నాటికి మొదటి ఫేజ్ పూర్తి చేయాలనే లక్ష్యంతో శరవేగంగాసాగుతోన్న వెలిగొండ ప్రాజెక్టు పనుల పరిశీలనతోపాటు గిద్దలూరు నియోజ కవర్గంలో సంజీవని కార్యక్రమంలో పాల్గొంటారు.

### వెలిగొండ లబ్ధిదారులతో సమావేశం

మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు వెలిగొండ ప్రాజెక్టు ఎంతో కీలకం.ఇది పూర్తైతే 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 జిల్లాల్లోని 30 మండ లాల్లో 15.25లక్షల మందికి తాగునీటి కష్టాలు తీర తాయి. అంతేకాదు దశాబ్దాలుగా నెలకొన్న ఫ్లోరైడ్ సమస్యకూ పరిష్కారం లభిస్తుంది. రెండు దశలుగా సాగుతోన్న ప్రాజెక్టులో...స్టేజ్-1లో 1,19,000 ఎక రాలకు సాగునీరు, 4 లక్షలమందికి తాగునీరు, స్టేజ్-2లో 3,28,300 ఎకరాలకు సాగునీరు, 11.25 లక్షలమందికి తాగునీరు అందుతుంది. స్టేజ్-1కోసం ఇప్పటికే ప్రభుత్వం రూ.5,000 కోట్లకు పైగా ఖర్చు చేసింది. దాదాపు 19కి.మీ. మేర టన్నెల్-1 తవ్వకం, ఎగ్జిట్ ఛానల్ మరియు లింక్ ఛానల్ పనులు పూర్త య్యాయి. ఫీడర్ కాలువ,తీగలేరు,గొట్టిపడియ ప్రధాన కాలువ సిద్ధమయ్యాయి. రెండు హెడ్ రెగ్యులేటర్లు, టన్నెల్ లైనింగ్, అప్రోచ్ ఛానల్, తూర్పు ప్రధాన కాలువ పనులు చివరి దశకు వచ్చాయి. ఆర్ అండ్ ఆర్ కోసం ప్రభుత్వం ఇప్పటివరకు రూ.190కోట్లను ఖర్చు చేసింది. మొత్తం 11 గ్రామాల్లోని నిర్వాసిత కుటుంబాలున్నాయి. ఈ మేరకు నేడు ప్రాజెక్టును సందర్శించిన అనంతరం లబ్ధిదారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమవుతారు.

### సంజీవనితో మెరుగైన సేవలు

ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా ప్రభుత్వం సంజీవని ప్రాజెక్ట్ తీసుకొచ్చింది. అందరికీ ఆరోగ్య సేవలు, ఆరోగ్య భద్రత చేకూర్చాలన్నది కార్యక్రమం




లక్ష్యం. నాణ్యమైన, అందుబాటు ధరల్లో, సకాలంలో వైద్య సేవలు అందించే సమగ్ర డిజిటల్ ఆరోగ్య వేదిక సంజీవని. పీహెచ్‌సీల నుంచి జిల్లా ఆసుపత్రి వరకు, ఆరోగ్య ఉపకేంద్రం నుంచి సూపర్ స్పెషాలిటీ సేవల వరకు మొత్తం ఆరోగ్య వ్యవస్థను ఒకే డిజిటల్ వేదికపై అనుసంధానించనున్నారు. ఎన్‌సీడీ స్క్రీనింగ్, మాతృ-శిశు ఆరోగ్య సేవలు, 108 ఎమర్జెన్సీ, 104 మొబైల్ మెడికల్ యూనిట్లు, ఈ-ఔషధ వంటి అన్నిం టినీ ఒకే డిజిటల్ ప్లాట్‌ఫామ్ కిందకు తెస్తోంది. గతే డాది జూలై 3న కుప్పంలో, ఈ ఏడాది మార్చి 15న చిత్తూరు జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా 'సంజీవని' ప్రభు త్వం ప్రారంభించింది. దీనిలో గొప్ప ఫలితాలు రావ డంతో రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 15నుంచిఅమలు చేయ నుంది. సంజీవని ద్వారా డాక్టర్‌తో అపాయింట్మెంట్ బుక్ చేసుకునే సదుపాయం, వైద్యం తర్వాత డాక్టర్ స్వయంగా ఆరోగ్యంపై ఫాలోఅప్ చేయడం, వర్చువల్ కనెక్ట్ ద్వారా ఎక్స్‌పర్ట్స్ ఉన్న ప్రాంతం నుంచి కూడా వైద్యం అందించడం, సంజీవని కార్డు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డ్స్ మానిటర్ చేయడం, సంజీవని వెల్‌నెస్ యాప్ ద్వారా మీ ఆరోగ్య సూచనలు పొందవచ్చు. డిజిటల్ హెల్త్ రికార్డ్స్‌తో ఒక ఏఐ డాక్టర్‌ను ఇవ్వడమే సంజీవని ముఖ్య ఉద్దేశం.

### ముఖ్యమంత్రి పర్యటన వివరాలు

నేటి ఉదయం 10:45కు దోర్నాల మండలం గంటవానిపల్లెకు చేరుకుంటారు. 11నుంచి మధ్యాహ్నం 12:20 గంటల వరకూ వెలిగొండ ప్రాజెక్టును పరిశీలించి.. అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. అనంతరం లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహిస్తారు. వెలిగొండ ప్రాజెక్టు పర్యటన ముగించుకుని 12:35 గిద్దలూరు నియోజకవర్గం కృష్ణంసెట్టిపల్లికి బయలుదేరుతారు. మధ్యాహ్నం 1.10 నుంచి 1.40 వరకు కృష్ణంసెట్టిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంజీవని పథకం లబ్ధిదారులు, వైద్య సిబ్బందితో సమావేశమవుతారు. 1:45కు ప్రజావేదిక సభలో ప్రసంగిస్తారు. 3.35 గంటలకు టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. సాయంత్రం 6.15 గంటలకు అమరావతి చేరుకుంటారు.

# డేటా లేక్‌తో సమగ్ర పాలన!



- 'మనమిత్ర'పై ప్రజలకు అవగాహన కల్పించాలి
- కుల, ఆదాయ పత్రాల జారీలో అడ్డంకులు తొలగించాలి
- రేషన్ కార్డుల విభజనను మరింత సులభతరం చేయండి
- అభ్యర్థి ఆధార్ నెంబర్‌తో సర్టిఫికెట్లన్నీ డీజీ వెరిఫై చేసేలా ఉండాలి
- ఆర్టీజీఎస్‌పై సమీక్షలో మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ వినియోగంపై ప్రజల్లో మరింతగా అవగాహన కల్పించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీజీఎస్ లక్ష్యాలు, ప్రాజెక్టుల ప్రగతిపై ఆ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రభుత్వ శాఖల సమాచారాన్ని క్రోడీకరించేందుకు చేపట్టిన డేటా లేక్ పనులన్నీ జులైనాటికి పూర్తికావాలని మంత్రి ఆదేశించారు. "కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల జారీలో అడ్డంకులు తొలగించాలి. రేషన్ కార్డుల విభజన, కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడం, తొలగించే ప్రక్రియను మరింత సులభతరం చేయాలి. సంజీవని కార్య క్రమాన్ని కూడా డేటా లేక్‌తో అనుసంధా నించాలి. పాఠశాలల్లో డ్రాప్ అవుట్లను డేటా లేక్ ద్వారా విశ్లేషించి, తగ్గించడానికి గల మార్గా లను అన్వేషించాలి. విద్యారంగంలో సమగ్ర సమాచారాన్ని ట్రాక్ చేస్తున్నాం. అన్ని శాఖల సమాచారం డేటా లేక్ ద్వారా అనుసంధానం కావాలి" అని మంత్రి సూచించారు.

### మనమిత్ర ప్రజలకు మరింత చేరువ కావాలి

ప్రజల్లో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ వినియోగంపై మరింతగా అవగాహన కలిగేలా నెలరోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ప్రజలకు కలిగే ఉపయోగం, వినియోగం, సులభంగా ప్రభుత్వ సేవలు ఎలా పొందవచ్చో ప్రజలకు వివరించాలన్నారు.

### సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు ఆధార్

విద్యార్థులు, అభ్యర్థులకు విద్యా - క్రీడా సంస్థలు ఇచ్చే సర్టిఫికెట్లు, స్పోర్ట్స్ సర్టిఫికెట్లన్నీ అభ్యర్థి ఆధార్‌నంబర్ ఆధారంగా పారదర్శకంగా పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అభ్యర్థి ఆధార్ నంబర్ కొడితే ఆ విద్యార్థి లేదా అభ్యర్థికి ఆ సర్టిఫికెట్లు ఏ సంస్థ, ఎప్పుడు, ఎవరు జారీ చేశారనే వివరాలు కూడా రియల్ టైమ్‌లో తెలిసేలా డీజీ వెరిఫైని పకడ్బందీగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. దీనివల్ల 99 శాతం అధికారుల పని కూడా సులభతరం అవుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఇచ్చే వేలాది పోస్టుల నోటిఫికేషన్లకు, లక్షల సంఖ్యలో అభ్యర్థులు దరఖాస్తు చేసుకుంటారని, వీరందరి సర్టిఫికెట్లు పొందుపరచడంలో ఇబ్బందులు లేకుండా డీజీ వెరిఫైని సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

### వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొందాం


రాష్ట్రంపై ఎల్‌నినో ప్రభావంపైనా మంత్రి నారా లోకేష్ సమీక్షించారు. ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే వర్షాభావ పరిస్థితులను జలవనరుల శాఖ, వ్యవసాయ శాఖ, ఇతర శాఖలన్నీ కూడా సమన్వయంతో, ప్రణాళికా బద్ధంగా పనిచేసి సమర్థవంతంగా ఎదుర్కోవాలన్నారు. నీరువృథాను అరికట్టి, తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండించే దిశగా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. జలాశయాల్లో నీటి లభ్యత ఎంత ఉంది, భూగర్భజల మట్టాలు ఏ స్థాయిలో ఉన్నాయనేది ఆర్టీజీఎస్‌లోని అవేర్ విభాగం ద్వారా రియల్ టైమ్‌లో ఎప్పటికప్పుడు తెలుసుకుని ఆ దిశగా అధికారులు కార్యాచరణ చేపట్టాలి. రాయలసీమలో నీటి ఎద్దడి లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. యూరియా సరఫరాపైనా మంత్రి ఆరా తీశారు.

### విద్యుత్ డిమాండ్‌పైనా దృష్టి కేంద్రీకరించాలి

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జల విద్యుత్ ఉత్పత్తి తగ్గడంతో ఎదురయ్యే సమస్య లు అధిగమించేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేయాలని మంత్రి సూచించారు. జలాశయాల్లో నీటి మట్టాలు, పెరుగుతున్న విద్యుత్తు వినియోగం, భూగర్భ జలాలు వీటన్నిటినీ క్రోడీకరించి ఆర్టీజీఎస్‌లోని అవేర్ విభాగం విశ్లేషించి అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందజేయాలి.

విద్యుత్తు సరఫరాకు ఎక్కడా ఎలాంటి అంతరాయం లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. సమీక్ష సమావేశంలో సీఎంవో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి, ఆర్టీజీఎస్ సీఈవో ప్రఖర్ జైన్, సంయుక్త కార్యదర్శి మాలిక గార్గ్, ఆర్టీఐహెచ్ సీఈవో ధాత్రి రెడ్డి, ఫైబర్‌నెట్ ఎండీ గీతాంజలి శర్మ, సివిల్ సప్లైస్ కమిషనర్ కన్నబాబు, ఉన్నత విద్యాశాఖ కమిషనర్ నారాయణ భరత్ గుప్త, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ తమీమ్ అన్సారియా, వ్యవసాయ శాఖ డైరెక్టర్ మన్జీర్ జిలానీ పాల్గొన్నారు.

## గోవా గవర్నర్‌కు చంద్రబాబు శుభాకాంక్షలు



అమరావతి (చైతన్య రథం): గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "మీరు సంపూర్ణ ఆయురారోగ్యాలు, ఆనందాలతో ఇలాంటి మరెన్నో పుట్టినరోజులను ఘనంగా జరుపుకోవాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు.

### వితరణశీలి.. వందేళ్లు వర్ధిల్లాలి: లోకేష్

విలువల శిఖరం గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజుకి పుట్టినరోజు శుభాకాంక్షలు అని ఐటీ, విద్యా మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "ప్రజాస్వామ్యంలో నిలువెత్తు మానవత్వ రాజసం అశోక్ గజపతిరాజు. విద్యాలయాలకు వేల ఎకరాలు దానమిచ్చిన వితరణశీలి. ఆధ్యాత్మిక సేవకు ఆస్తులు ధారపోసిన ధర్మకర్త. రాజకీయాలలో అందరి మన్ననలు అందుకున్న అజాతశత్రువు. జనం మనిషిగా ప్రజా హృదయాల్లో స్థానం సంపాదించిన మనసున్న మహారాజు అశోక్ గజపతిరాజు ఆయురారోగ్య, ఆనందాలతో వందేళ్లు వర్ధిల్లాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను" అని పేర్కొన్నారు.

## మొహర్రం.. ఓ సత్యమార్గ స్ఫూర్తి

### త్యాగాన్ని గుర్తు చేసిన సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): ఎన్ని కష్టాలు ఎదురైనా సత్యమార్గంలో నడవాలనే స్ఫూర్తిని మొహర్రం పండుగ అందిస్తుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "మొహర్రం అంటేనే త్యాగం. సత్యం, న్యాయం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఇమామ్ హుస్సేన్ త్యాగాన్ని మొహర్రం సందర్భంగా స్మరించుకుందాం. మొహర్రం అందరికి శాంతిని చేకూర్చాలని, ధర్మమార్గాన్ని చూపాలని కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు.

### హజ్రత్ త్యాగమే మనకు స్ఫూర్తి: లోకేష్

"హజ్రత్ హుస్సేన్ మహనీయుని అమరత్వం, త్యాగాన్ని ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది ప్రజలు స్మరించుకునే సందర్భం మొహర్రం" అని ఐటీ, విద్యా మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "త్యాగం, సహనంతో ధర్మ పరిరక్షణకు పాటుపడటమే మొహర్రం మనకు ఇచ్చే సందేశం. అల్లాహ్ దీవెనలతో శాంతి, సామరస్యాల ప్రతీకగా మొహర్రం జరగాలని ఆకాంక్షిస్తున్నాను" అని పేర్కొన్నారు.



# టీచర్లే.. ఛేంజ్ మేకర్లు

- విద్యావ్యవస్థలో మార్పునకు ఉపాధ్యాయులు నాయకత్వం వహించాలి
- కష్టపడి మంచి ఫలితాలు సాధించే ఉపాధ్యాయులకు గుర్తింపునిస్తాం
- విద్యావ్యవస్థలో సంస్కరణల వల్లే ప్రైవేటునుంచి లక్షమంది చేరిక
- అందరం కలిసికట్టుగా ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ సాధిద్దాం
- విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్‌ను నెం.1గా నిలబెడదాం
- సింగపూర్ అధ్యయన యాత్రకు వెళ్లిన టీచర్లతో మంత్రి లోకేష్ భేటీ



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో చంద్రబాబు నాయుడి ప్రజా ప్రభుత్వం టీచర్లను లీడర్లుగా భావిస్తోందని, కష్టపడి మంచి ఫలితాలు సాధించే ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపునిస్తామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఇటీవల సింగపూర్ అధ్యయన యాత్రకు వెళ్లిన 37మంది ఉత్తమ ఉపాధ్యాయులతో మంత్రి లోకేష్ ఉండవల్లి నివాసంలో సమావేశమయ్యారు. సింగపూర్ అధ్యయన యాత్రలో తాము తెలుసుకున్న అంశాలు, రాష్ట్రంలో వాటిని అమలు చేయడానికి అవకాశాలను వారు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఉపాధ్యాయులు సమాజంలో మార్పునకునాయకత్వం వహించే లీడర్లని అన్నారు. విద్యద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుంది. అందుకోసమే నేను పట్టుదల, కమిట్‌మెంట్‌తో విద్యాశాఖను తీసుకున్నాను. ప్రపంచంలో అత్యుత్తమ మోడల్ విద్యావిధానం కోసం అధ్యయనం చేస్తున్నాం అని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశించిన స్వర్ణాంధ్ర సాధనలో విద్యాశాఖ కీలకపాత్ర వహిస్తుంది. క్వాంటమ్, ఏఐ వంటి అధునాతన సాంకేతికతలు అమలు చేయడం విద్యాశాఖ ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. నేను చిన్న వయసులోనే అమెరికా వెళ్లి స్టాన్‌ఫోర్డ్‌లో విద్యనభ్యసించాను. అక్కడ 100 దేశాల విద్యార్థులతో కలిసి ఐడియాస్, నాలెడ్జి, కల్చర్ పంచుకునే అవకాశం లభించిందని తెలిపారు.

విదేశాల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులంతా ఛేంజ్ మేకర్లుగా తయారు కావాలి. సింగపూర్ అధ్యయన యాత్రలో మీరు నేర్చుకున్న అంశాలను స్కూలు, క్లస్టర్, మండలాల్లో అమలు చేసేందుకు నాయకత్వం వహించండి. సహ టీచర్లకు మెంటరింగ్ చేయండి. టీచర్ -స్టూడెంట్ -సబ్జెక్ట్ రిలేషన్‌షిప్ ముఖ్యం. ప్రస్తుతం మనం మౌలిక సదుపాయాలపై దృష్టిపెట్టి, సాఫ్ట్‌వేర్ మర్చిపోతున్నాం. రాష్ట్రంలో లీప్ మోడల్ విద్యావ్యవస్థ సాధనకు కలిసికట్టుగా పని చేయాలి. టీచర్లు బోధనపైనే శ్రద్ధ వహించాలని దిశానిర్దేశం చేశారు. విద్యావ్యవస్థలో ఆశించిన మార్పు తేవడం వెనువెంటనే సాధ్యం కాదు, ఇందుకు కొంత సమయం పడుతుంది. రాష్ట్రంలో మనం చేపట్టిన సంస్కరణల కారణంగా ఈ ఏడాది లక్షమందికి పైగా విద్యార్థులు ప్రైవేటు స్కూళ్లనుంచి ప్రభుత్వ పాఠశాలలకు మారారు, ఇది శుభపరిణామం. ప్రభుత్వ ఉపాధ్యాయులకు మించిన టీచర్లు ప్రైవేటు స్కూళ్లలో లేరు. ఆదర్శవంతమైన విద్యావ్యవస్థ (ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్) సాధనకు మీ సహకారం కావాలి, కలిసికట్టుగా పనిచేసి అత్యుత్తమఫలితాలు సాధించాలి, లక్షలాది మంది బిడ్డల భవిష్యత్తు మనపై ఆధారపడి ఉంది” అని పిలుపునిచ్చారు.

ఈరోజు దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థ గురించి చర్చ జరుగుతోంది. ఇప్పుడు మనం ఇతర రాష్ట్రాలతో కాదు, ఇతర దేశాలతో పోటీపడాలి. ఉపాధ్యాయులకు నా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని మంత్రి లోకేష్ భరోసానిచ్చారు. ఎటువంటి పైరవీలకు తావులేకుండా టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్ తెచ్చి సీనియారిటీ ప్రాతిపదికన పారదర్శకంగా ప్రమోషన్లు ఇచ్చాం. మీకు అత్యంత శక్తి, సామర్థ్యాలున్నాయి, ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌ను ప్రపంచానికి చాటిచెప్పాలి, ఇందులో భాగంగా ఇప్పుడు తొలి అడుగు వేశాం... అభ్యసన ఫలితాలు,ఎనలిటికల్ థింకింగ్‌పై దృష్టి సారించాలి. విద్యావ్యవస్థలో అన్ని సమస్యలను ఒకే రోజు పరిష్కరించడం సాధ్యం కాదు. ప్రాధాన్యత క్రమంలో అన్నింటినీ పరిష్కరిస్తాం, ప్రజాప్రభుత్వం మీ వెంట ఉంది, విద్యారంగంలో ఏపీని నెం.1గా తయారుచేసేందుకు సమష్టిగా కృషిచేద్దాం”అని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు. సింగపూర్ టూర్ ద్వారా ఉపాధ్యాయులు వివిధ అంశాలపై కెపాసిటీ బిల్డింగ్‌పై శ్రద్ధ వహించాలి.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75ఏళ్ల వయసులో ఇప్పటికీ నేర్చుకుంటూనే ఉంటారు.ఇటీవల ఆయన సింగపూర్ వెళ్లి ప్రధాని,ఇతర మంత్రులను కలిసి పలు కొత్త విషయాలపై అధ్యయనం చేశారు. గత కొంతకాలంగా ప్రభుత్వ టీచర్లకు గౌరవం పెరిగింది. మీరు లీడర్లుగా, ఛేంజ్ మేకర్స్‌గా తయారు కండి. మీకు అండగా మేముంటా మని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు. సమావేశంలో విద్యాశాఖ కమిషనర్ తమీమ్ అన్సారియా, ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ ఎం.వెంకటకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ‘ఫ్రైడే - డ్రైడే’ పక్కాగా అమలు చేయాలి

- ప్రజారోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత
- పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి
- అధికారులతో సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చడమే లక్ష్యం అని.. ఇందు కోసం రాష్ట్రవ్యాప్తంగా ‘ఫ్రైడే - డ్రైడే’ పక్కాగా అమలు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ,దోమల నియంత్రణ చర్యలపై పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి కాంతి లాల్ దండే, కమిషనర్ కృష్ణతేజ ఇతర ఉన్నతాధికారులతో శుక్రవారం పవన్ సమీక్షించారు. ఏపీలో ప్రజారోగ్య పరిరక్షణే అత్యంత ప్రాధాన్యత అంశమని స్పష్టం చేశారు.వర్షాకాలం, మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.ముఖ్యంగా దోమలనివారణ, అంటువ్యాధుల నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన ‘ఫ్రైడే-డ్రైడే’ కార్యక్రమాన్ని కేవలం కాగితాలకే పరిమితం చేయకుండా, రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో పక్కాగా అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణను ప్రతి గ్రామ పంచాయతీ అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలన్నారు.

ఈ పారిశుద్ధ్య విధుల్లోపారదర్శకత పెంచేందుకు ప్రతి శుక్రవారం అధికారులు విధిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని పవన్‌కళ్యాణ్ ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో మురుగు నిల్వలను తక్షణమే తొలగించేలా శాశ్వత ఏర్పాట్లు చేయాలని, దోమల ఉత్పత్తి కేంద్రాలను నిర్మూలించాలని సూచించారు. ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడంతో పాటు క్రమం తప్పకుండా వీధుల పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టడం స్థానిక సంస్థల కనీస బాధ్యత అని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రంలోని అన్ని పంచాయతీల్లో ప్రజారోగ్యానికి ఎలాంటి ధోకా లేకుండా ముందస్తుగా బ్లీచింగ్ పౌడర్, క్లోరిన్ బిళ్లలను తగిన మోతాదులో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ, ప్రజలను కూడా ఈ పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని, అప్పుడే సీజనల్ వ్యాధుల రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దగలమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# డ్రగ్స్ రహిత రాష్ట్రానికి అందరూ సహకరించాలి

**- హెం మంత్రి అనిత పిలుపు**



విజయవాడ (చైతన్యరథం): ఏపీని డ్రగ్స్‌రహిత రాష్ట్రంగా మార్చేందుకు అందరూ సహకరించాలని హోంమంత్రి వంగలపూడి అనిత కోరారు. శుక్రవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం లో డ్రగ్ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ‘నషా ముక్త్ భారత్ అభియాన్ - విక్షిత్ భారత్ కీ పెహచాన’థీమ్‌తో నిర్వహించిన వర్క్‌షాప్‌కు హోం మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. గంజాయి, డ్రగ్స్ మత్తులో పడి యువతరం బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటు న్నామన్నారు. మాఫియాలపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. ఈగల్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నామని.. నిర్మానుష్య ప్రదేశాల్లో డ్రోన్స్ తిరుగుతున్నాయని హోం మంత్రి తెలిపారు. ఎక్కడో చెట్టు కింద కూర్చొని గంజాయి తీసుకున్నా కూడా డ్రోన్ పట్టే స్తుందన్నారు. అంత పకడ్బందీగా నిఘా నేత్రాలు పనిచేస్తున్నాయని చెప్పారు. విజయవాడ కమిషనరేట్‌లో ఏ మూలకు వెళ్లినా సీసీటీవీ కెమెరాలు పనిచేసే పరి స్థితులు ఉన్నాయన్నారు. భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని.. తల్లిదండ్రులు పెట్టుకు న్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని యువతకు సూచించారు. చిన్నచిన్న ఆనం దాల గురించి ఆరోగ్యాన్ని,జీవితాన్ని పాడు చేసుకోవద్దని.. తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చే పరిస్థితి తీసుకురావొద్దన్నారు.

లీగల్ టీమ్‘ఆపరేషన్ గరుడ’ పేరుతో మెడికల్ షాప్‌లను కూడా తనిఖీ చేస్తోంద ని అనిత తెలిపారు. గంజాయి పట్టడంలో పోలీస్ డాగ్‌లు ఉత్తమ అవార్డులు కూడా తెచ్చాయని తెలిపారు. మత్తు పదార్థాల సమాచారం ఉంటే 1972కి కాల్ చేయాలని.. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. డ్రగ్స్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్‌గా మార్చడానికి అందరి సహాయ సహకారాలు ఇవ్వాలని హోం మంత్రి అనిత పిలుపునిచ్చారు.

# సింగపూర్ స్ఫూర్తితో ఏపీ విద్య



- టీచర్లు చెప్పిన సింగపూర్ యాత్రా పాఠాలు
- క్రమశిక్షణే వాళ్లను ఆ స్థాయికి చేర్చింది..
- ప్రతిభ చూపితేనే హైస్కూలులో మంచిసీటు
- సీనియర్ టీచర్లు జూనియర్లకు గైడ్ చేస్తారు
- మంత్రి లోకేష్‌కు ఆసక్తికరమైన స్టడీ నివేదిక
- టీచర్ల గౌరవాన్ని పెంచారంటూ కృతజ్ఞతలు

అమరావతి (చైతన్యరథం): సింగపూర్‌లో అత్యంత విజ్ఞానవంతమైన, క్రమశిక్షణతో కూడిన విద్యావిధానం అమలులో ఉండటంవల్ల అక్కడ విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు కూడా బాధ్యాతాయుతంగా వ్యవహరిస్తున్నారని సింగపూర్ అధ్యయన యాత్రకు వెళ్లిన ఉత్తమ ఉపాధ్యాయులు మంత్రి లోకేష్‌కు నివేదించారు. సింగపూర్ టూర్‌కు వెళ్లిన ఉత్తమ ఉపాధ్యాయులతో మంత్రి లోకేష్ నిర్వహించిన సమావేశంలో పలు ఆసక్తికరమైన అంశాలను వెల్లడించారు. అక్కడ ఉపాధ్యాయులు వారానికోసారి నిర్వహించుకునే సమావేశంలో సబ్జెక్ట్ వైజ్ డిస్కషన్,వారి మధ్య కోఆర్డినేషన్ బాగున్నాయన్నారు.దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ... విద్యార్థుల్లో నైతిక విలువల పెంపుదలకే రాష్ట్రంలో మనం విలువల విద్యపై చాగంటి కోటేశ్వరరావు రూపొందించిన పాఠ్యాంశాలను ప్రవేశపెట్టామని చెప్పారు. 'నేను విద్యనభ్యసించిన స్టాన్ ఫోర్డ్ ఫైనల్ ఎగ్జామ్స్‌లో ఇన్విజిలేటర్లు ఉండరు. ఆనర్ కోడ్ ఉంటుంది. స్వీయ క్రమశిక్షణవల్ల ఎవరూ అక్కడ కాపీయింగ్ వంటివి చేయరు' అని గుర్తు చేసుకున్నారు. తల్లికి చెప్పలేని పని చేయొద్దన్న చాగంటి మాటలు తన మనసును హత్తుకున్నాయని చెప్పారు. భీమిలికి చెందిన హెచ్‌ఎం తిరుమల శ్రీదేవి మాట్లాడుతూ... "వెల్‌నెస్ అంబాసిడర్స్, మెంటల్ హెల్త్ కౌన్సిలర్ నియామకంవల్ల అక్కడ కెపాసిటీ బిల్డింగ్ బాగుంది. సీనియర్ టీచర్లు జూనియర్లకు గైడ్ చేస్తున్నారు. స్కూలుస్థాయిలో వెల్ బీయింగ్ కమ్యూనిటీస్, నెలకోసారి నిర్వహించే కాంప్లెక్ట్ మీటింగ్, స్ట్రెస్ మేనేజ్‌మెంట్ వర్క్‌షాపుల నిర్వహణ, టీచర్ ఎచీవ్‌మెంట్ సెలబ్రేషన్స్ వంటివి ఉపాధ్యాయులకు ప్రోత్సహకారంగా ఉన్నాయని వివరించారు.

## ప్రతిభ చూపితేనే హైస్కూలులో మంచిసీటు

ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపాల్ జాన్సన్ దేవరాజ్ మాట్లాడుతూ... విద్యార్థుల ప్రైమరీ స్కూల్ లెర్నింగ్ ఎగ్జామినేషన్ (పీఎస్‌ఎల్‌ఈ)లో మంచి మార్కులు సాధిస్తేనే విద్యార్థులకు 6వ తరగతిలో దగ్గరగా ఉన్న స్కూలులో సీటు లభిస్తుందని చెప్పారు. ఈ విధానాన్ని రాష్ట్రంలో అమలుచేస్తే బాగుంటుందన్నారు. దీనివల్ల అప్పర్ ప్రైమరీతోపాటు లోయర్ సెకండరీలో నాణ్యతా ప్రమాణాలు బాగుంటాయన్నారు. 7వ తరగతిలో కామన్ పరీక్షలు నిర్వహించే విధానాన్ని రాష్ట్రంలో 2007లో తొలగించారని చెప్పారు. దీనిపై మంత్రి లోకేష్ మాట్లాడుతూ... విద్యార్థులు ఒత్తిడి తట్టుకోగలరా? అనే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని, దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేయాల్సి ఉందని తెలిపారు. పల్నాడు జిల్లాకు చెందిన హెడ్‌మాస్టర్ మోటా పార్వతి మాట్లాడుతూ... "సింగపూర్‌లో ఫ్యూచర్ ఫోకస్ ఎడ్యుకేషన్ అమలులో ఉందని, విద్యార్థులు స్కూలునుంచే బయటకు వెళ్లే సమయానికి ఏదోక స్కిల్‌తో వెళ్తున్నారని, దీనివల్ల చదువు పూర్తయ్యాక ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూసే పరిస్థితి అక్కడ లేద"న్నారు. గుంటూరుకు చెందిన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ గుమ్మడి షీలా మాధురి మాట్లాడుతూ... సింగపూర్‌లో విద్యతోపాటు క్రీడలకు సమ ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. తాను 2000 సంవత్సరంలో డిఎస్సీ స్పోర్ట్స్ కోటాలో టీచర్‌గా ఎంపికయ్యానని, ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3 శాతం స్పోర్ట్స్ కోటా క్రీడలకు ప్రోత్సాహకరంగా ఉందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా మమ్మల్ని సింగపూర్ పంపి ప్రభుత్వ ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచారంటూ మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ... శాప్, ఏసీఏల ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించి, వైబ్రంట్ స్పోర్ట్స్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తామని చెప్పారు. సింగపూర్ ప్రజల్లో కసి ఉండటంవల్లే ఒక మత్స్యకార గ్రామం ప్రపంచ ప్రఖ్యాతదేశంగా అభివృద్ధి చెందింది. మనలో కూడా అటువంటి కసి రావాలని అన్నారు.

## టీచర్లు పరిశ్రమల్లో కూడా 3 నెలలు పనిచేయొచ్చు

అనంతపురం జిల్లా పామిడికి చెందిన ఏపీ మోడల్ స్కూలు ప్రిన్సిపాల్ అరుణ మాట్లాడుతూ... సింగపూర్‌లో టీచర్ ట్రైనింగ్, గ్రేడింగ్ ఆఫ్ టీచర్స్ విధానాలు బాగున్నాయి. ప్రతిఏటా వందగంటల ఆన్‌లైన్ శిక్షణను కంపల్సరీ చేయడం వల్ల ఏఐవంటి అధునాతన కోర్సుల్లో టీచర్లు అప్ గ్రేడ్ కావడానికి అవకాశమేర్పడుతుందని అన్నారు. టీచర్లు మూడు నెలలపాటు తమకు ఆసక్తి ఉన్న పరిశ్రమలో పనిచేసే అవకాశం కూడా అక్కడ ఉందని తెలిపారు. శ్రీకాళహస్తి మండలానికి చెందిన స్కూల్ అసిస్టెంట్ ఎన్.సుబ్రహ్మణ్య శర్మ మాట్లాడుతూ... అక్కడ ప్రైమరీ సెకండరీ విద్యార్థులకు నిర్వహించే స్లిప్ టెస్ట్, మిడ్ ఇయర్ ఎసెస్‌మెంట్ బాగుందన్నారు. మనవద్ద క్రియేటివిటీ, క్రిటికల్ థింకింగ్ అప్ గ్రేడ్ చేయాల్సి ఉందని తెలిపారు. అనంతపురం జిల్లా గుత్తికి చెందిన ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ బండి శ్రీనివాసులు మాట్లాడుతూ... అక్కడ ఫర్ ద టీచర్, బై ద టీచర్ విధానంతోపాటు అకాడమీ ఆఫ్‌సింగపూర్ నిర్వహించే సింపోజియం నిర్వహణ, మెంటరింగ్ విధానాలవల్ల టీచర్లు ఒత్తిడిలేకుండా బోధన చేయగలుగుతున్నారని తెలిపారు. మంత్రి లోకేష్ స్పందిస్తూ... సింగపూర్ వెళ్లిన టీచర్లు అద్భుతమైన సలహాలు ఇచ్చారు. మనవద్ద విద్యార్థి కేంద్రంగా సంస్కరణలు అమలు చేయాల్సి ఉంటుంది. అందువల్ల జాగ్రత్తగా అధ్యయనం చేయాల్సి ఉందన్నారు. సింగపూర్ అధ్యయన యాత్రకు వెళ్లిన ఉపాధ్యాయుల ఇచ్చిన సూచనలను అమలు చేసేందుకు ఒక ప్రత్యేక మెకానిజం ఏర్పాటు చేసి,సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామన్నారు. సింగపూర్ ప్రస్తుతస్థితికి రావడానికి ఐదారు దశాబ్దాలు పట్టిందని తెలిపారు. ఇందుకు ఉపాధ్యా యుల్లో కమిట్‌మెంట్, పట్టుదలకావాలి.ప్రభుత్వం ప్రవేశపెట్టిన లీప్ యాప్‌ను కేవలం 2శాతం తల్లిదండ్రులు మాత్రమే డౌన్‌లోడ్ చేసుకున్నారు, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ బిడ్డల భవిష్యత్తుపై బాధ్యత, శ్రద్ధ తీసుకుంటేనే వ్యవస్థలో మార్పు తేవడం సాధ్యమవుతుందని అన్నారు.

## బోధన, రూపకల్పన పద్ధతులు బాగున్నాయి



సింగపూర్‌లో బోధన, రూపకల్పన పద్ధతులు బాగున్నాయి. అక్కడి విద్యావ్యవస్థలో ఏడీడీఐఈ మోడల్ అనుసరిస్తున్నారు. అనాలిసిస్, డిజైనింగ్, డెవలప్‌మెంట్ ఆఫ్ కంటెంట్, ఇంప్లిమెంటేషన్, ఎవాల్యుయేషన్ అనేది వినూత్నమైన బోధనా ప్రక్రియ. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి అనుగుణంగా కంటెంట్ డెవలప్ చేసి అభ్యసనా సామర్థ్యాన్ని మెరుగుపరచడం ఈ విధానం ప్రత్యేకత. దీనిపై టీచర్లకు ముందుగా శిక్షణనిచ్చి, లెసన్ ప్లాన్‌లో పొందుపర్చాల్సి ఉంటుంది.

*– ఎఫ్.ఎం.ఎస్. ఖాదర్, స్కూల్ అసిస్టెంట్, ఎగువపల్లి, పెండ్లిమర్రి మండలం, కడప జిల్లా.*

## సింగపూర్‌లో టీచర్లకు నిరంతర శిక్షణ



సింగపూర్‌లో ప్రీ-సర్వీస్ టీచర్ ట్రైనింగ్, గ్రేడింగ్ చాలా బాగుంది. టీచర్లుగా ఎంపికైన అభ్యర్థులు 18నెలలపాటు ఈ శిక్షణ తీసుకోవాల్సి ఉంటుంది. గ్రాడ్యుయేషన్‌లో టాప్ 30శాతం నుంచి మాత్రమే టీచర్లుగా ఎంపిక చేస్తారు. అక్కడ ఉపాధ్యాయులు ప్రతి ఏటా 100గంటల కంటిన్యూయస్ ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ ఆన్‌లైన్ శిక్షణ కంపల్సరీగా చేయాల్సి ఉంటుంది. దీనినిబట్టి ఉపాధ్యాయులకు గ్రేడింగ్ ఇస్తారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు, కావాల్సిన చోటుకు బదిలీల అవకాశం ఉంటుంది. ప్రీ-ట్రైనింగ్‌లో ఏదైనా కారణంచేత విఫలమైతే రీ-ట్రైనింగ్ అవకాశం ఉంది.

*– వై.అరుణ, ప్రిన్సిపాల్, ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్, పామిడి, అనంతపురం జిల్లా.*

## టీచ్ లెస్.. లెర్న్ మోర్



సింగపూర్‌లో టీచ్ లెస్ -లెర్న్ మోర్ విద్యావిధానం బాగుంది. ఇందులో విద్యార్థులకు ఒక పీరియడ్ రియల్-లైఫ్ అప్లికేషన్ కంటెంట్ తయారుచేస్తారు. విద్యార్థుల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్ అభివృద్ధి చెందడంతోపాటు కోఆర్డినేషన్, ప్రాబ్లమ్-సాల్వింగ్ కెపాసిటీ పెరుగుతాయి. థింక్ స్కూల్స్ -లెర్న్ నేషన్ అనే విధానంవల్ల అడాప్టబిలిటీ, ఇన్నోవేషన్, లైఫ్ స్కిల్స్ మెరుగవుతాయి. విద్యార్థులకు పరీక్షల కేంద్రంగా బోధన చేసే విధానం కాకుండా స్కిల్-బేస్డ్ బోధన అక్కడ చేపడుతున్నారు. అసెస్‌మెంట్-బేస్డ్ లెర్నింగ్ వల్ల విద్యార్థుల్లో క్రిటికల్ థింకింగ్, లీడర్‌షిప్ క్వాలిటీస్ మెరుగవుతున్నాయి.

*– బి.విజయభారతి, గ్రేడ్-2 హెచ్‌ఎం,నేలబొంతు, మిళియపుట్టి మండలం, శ్రీకాకుళం జిల్లా.*

## లైఫ్ లాంగ్ లెర్నింగ్‌కు సింగపూర్ సిస్టమ్ బెస్ట్



సింగపూర్‌లో కాంపిటెన్సీ-బేస్డ్ అసెస్‌మెంట్ బాగుంది. అక్కడ ప్రాజెక్టులు, ప్రజెంటేషన్లు, అసైన్‌మెంట్లు, కంటెంట్ ఎలా తయారు చేస్తున్నారు? ఎలా అమలు చేస్తున్నారో అధ్యయనం చేశా. సింగపూర్ విద్యావిధానంతో విద్యార్థుల్లో క్రిటికల్ థింకింగ్, సమస్య పరిష్కార సామర్థ్యం పెరుగుతాయి. దీనివల్ల వారికి జీవితంలో ఎటువంటి సమస్యలనైనా ధైర్యంగా ఎదుర్కొనే శక్తి, సామర్థ్యాలు అభివృద్ధి చెందుతాయి. ఇన్నోవేషన్, క్రియేటివిటీ, కొలాబరేషన్ స్కిల్స్, లీడర్‌షిప్ క్వాలిటీ మెరుగవుతాయి.

*– వై.యశోద లక్ష్మి, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, ఎపీఎస్‌డబ్ల్యుఆర్‌ఐఈఎస్, శ్రీకాకుళం.*


## సెకండరీ స్కూలునుంచే స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ



ప్రాథమిక స్థాయినుంచే వొకేషనల్ ఎడ్యుకేషన్, స్కిల్ డెవలప్‌మెంట్‌కు సింగపూర్‌లో అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారు. ప్రతి సెకండరీ స్కూలును స్థానికంగా ఉండే ఫ్యాక్టరీ లేదా పరిశ్రమకు అనుసంధానించి విద్యార్థులకు ఆసక్తి ఉన్న కోర్సుల్లో శిక్షణనిస్తున్నారు. దీనివల్ల పరిశ్రమలకు కావాల్సిన నాణ్యమైన వర్క్‌ఫోర్స్ తయారుకావడమే కాక చదువు పూర్తయిన వెంటనే సులభంగా ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. మన రాష్ట్రంలో కూడా ఆయా ప్రాంతాల్లో ఉన్న పరిశ్రమలు, అవకాశాలకు అనుగుణంగా విద్యార్థులకు చిన్నతనం నుంచే ట్రైనింగ్ ఇవ్వాలి. విశాఖ రీజియన్‌లో మెరైన్, బీచ్ మేనేజ్‌మెంట్, గోదావరి రీజియన్‌లో ఫుడ్ ప్రాసెసింగ్, కొబ్బరి పరిశ్రమ, అమరావతిలో లాజిస్టిక్స్, ఏఐ కంట్రోల్డ్ ట్రాఫిక్, రాయలసీమలో రెన్యూవబుల్ ఎనర్జీ, మోటార్ వెహికల్ మ్యానుఫ్యాక్చరింగ్‌వంటి అంశాల్లో డిప్లొమా కోర్సులను డిజైన్ చేసి శిక్షణనిస్తే రాష్ట్రంలోని యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

*– ముత్తోజు సుధాకర్, హెడ్ మాస్టర్, జడ్‌పీహెచ్‌ఎస్, తర్లుపాడు, మార్కాపురం జిల్లా.*

## పాఠశాల నిర్వహణ విధానం అద్భుతం



సింగపూర్‌లో పాఠశాల నిర్వహణ విధానం బాగుంది. హెడ్ మాస్టర్, టీచర్లు టీమ్‌వర్క్‌తో పనిచేస్తున్నారు. ప్రతి వారాంతంలో సమావేశం ఏర్పాటు చేసుకుని రాబోయే వారంలో బోధనాంశాలపై ప్రణాళికలు రూపొందించుకొని అమలు చేస్తున్నారు. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యం మెరుగుదలకు అక్కడ "హమాలా" పద్ధతిని అమలుచేస్తున్నారు. హమాలా పద్ధతిలో హయ్యర్, మిడిల్, లోయర్ అచీవర్స్‌ను ముందుగా గుర్తిస్తారు. వారు ఏ సబ్జెక్టుల్లో వెనుకబడి ఉన్నారో గుర్తించి ప్రత్యేకంగా బోధిస్తూ ఆరు నెలల వ్యవధిలో హయ్యర్ లెవల్‌కు చేరుస్తున్నారు. ఈ విధానం నాకు బాగా నచ్చింది. అక్కడి స్కూళ్లలో విద్యార్థి కేంద్రంగా విద్యాభ్యాసం సాగుతోంది. అక్కడ చదువుకునే విషయంలో విద్యార్థులకు పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. టీచర్ అనే వ్యక్తి కేవలం ఫెసిలిటేటర్ మాత్రమే. హోలిస్టిక్ ప్రోగ్రెస్ విధానం కూడా బాగుంది. ఐడియాలు, నాలెడ్జ్ షేరింగ్‌వల్ల విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంది.

*– గుండేపల్లి ప్రభావతి, స్కూల్ అసిస్టెంట్, సఖినేటిపల్లి లంక, అంబేద్కర్ కోనసీమ జిల్లా.*

# ఎరువుల పంపిణీలో పారదర్శకతే లక్ష్యం

- దుష్ప్రచారాలను నమ్మొద్దు
- APAIMS 2.0తో అక్రమ మళ్లింపులకు పూర్తిగా అడ్డుకట్ట
- అక్రమాల దారులు మూసుకుపోవడంతోనే అసత్య ప్రచారం, పారదర్శక వ్యవస్థను చూసి కొందరిలో అసహనం
- నిజమైన రైతులకు మాత్రమే సబ్సిడీ ఎరువులు
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టీకరణ

అమరావతి (చైతన్యరథం): రైతులకు పారదర్శకంగా, సకాలంలో సబ్సిడీ ఎరువులు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన APAIMS 2.0 వ్యవస్థ విజయవంతంగా అమలవుతోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ ఏడాది జూన్ 8వ తేదీ నుంచి కృష్ణా, కాకినాడ జిల్లాలను మినహాయించి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో APAIMS 2.0 ద్వారా యూరియా, డీఏపీ పంపిణీ చేపట్టామని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 2,97,733 మంది రైతులకు 48,588 మెట్రిక్ టన్నుల యూరియా, 12,874 మెట్రిక్ టన్నుల డీఏపీ విజయవంతంగా పంపిణీ చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ వ్యవస్థను అమలు చేస్తోందన్నారు. దీనివల్ల అర్హులైన నిజమైన రైతులకు మాత్రమే సబ్సిడీ ఎరువులు అందేలా పూర్తి భరోసా కల్పించామని మంత్రి పేర్కొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా పంపిణీ

రైతు సాగు చేస్తున్న పంట, సాగు విస్తీర్ణం, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రీయ సిఫార్సుల ఆధారంగా అవసరమైన పరిమాణంలోనే ఎరువులు అందజేస్తున్నామని తెలిపారు. దీంతో సమతుల్య ఎరువుల వినియోగం పెరిగి, రైతులకు దిగుబడులు మెరుగుపడటంతో పాటు ప్రభుత్వ సబ్సిడీ కూడా సక్రమంగా వినియోగమవుతుందని చెప్పారు. APAIMS 2.0 ద్వారా ఎరువుల దుర్వినియోగం, అక్రమ నిల్వలు, మళ్లింపులు, రైతులు కాని వ్యక్తులకు విక్రయాలు పూర్తిగా అరికట్టే అవకాశం లభించిందన్నారు. ఎరువుల నిల్వలు, సరఫరా, పంపిణీపై రాష్ట్రవ్యాప్తంగా రియల్‌టైమ్ పర్యవేక్షణ సాధ్యమవుతోందని, iFMS, ఇ-క్రాప్‌×మీా, భౌతిక నిల్వల సమన్వయంతో ఖచ్చితమైన నిల్వల నిర్వహణ జరుగుతోందని వివరించారు. రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల కొరత తలెత్తకుండా, అవసరమైన సమయంలో అవసరమైన పరిమాణంలో రైతులకు ఎరువులు అందేలా ప్రణాళికా బద్ధంగా పంపిణీ నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. కౌలు రైతులతో సహా అర్హులైన ప్రతి రైతుకు సమాన అవకాశాలు కల్పించేలా ఈ వ్యవస్థ రూపొందించారని చెప్పారు.ఎరువుల కొరత, నాణ్యత, అధిక ధరలు లేదా పంపిణీలో ఏవైనా సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయడానికి టోల్ ఫ్రీ నంబర్ 155251కు కాల్ చేయవచ్చని మంత్రి తెలిపారు.

## నిరంతర పర్యవేక్షణ

రైతులు తమ ఎరువుల కొనుగోలు చరిత్ర, అర్హత వివరాలను కూడా సులభంగా తెలుసుకునే అవకాశం కల్పించామని, రైతు-కేంద్రీకృత, పారదర్శక, సాంకేతికత ఆధారిత ఎరువుల పంపిణీ వ్యవస్థగా APAIMS 2.0 వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఏ నిజమైన రైతుకూ ఎరువు నిరాకరించకూడదు... ఏ అనధికార వ్యక్తి లేదా రైతు కాని వ్యక్తికి సబ్సిడీ ఎరువు అందకూడదు అన్నదే APAIMS 2.0 మార్గదర్శక సూత్రమని మంత్రి స్పష్టం చేశారు. వ్యవస్థ ప్రారంభ దశలో కొద్దిపాటి సాంకేతిక సమస్యలు ఎదురైనప్పటికీ వాటిలో అధిక భాగం ఇప్పటికే పరిష్కరించామని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో అప్పుడప్పుడు ఓటీపీ లేదా సర్వర్‌కు సంబంధించిన తాత్కాలిక సమస్యలు ఎదురవుతున్నా, ప్రత్యేక సాంకేతిక బృందాలు నిరంతర పర్యవేక్షణ చేస్తూ వాటిని వెంటనే పరిష్కరిస్తున్నాయని చెప్పారు. ప్రస్తుతం APAIMS 2.0 పూర్తిస్థాయిలో సజావుగా పనిచేస్తూ రైతులకు ఎలాంటి అంతరాయం లేకుండా ఎరువుల పంపిణీ కొనసాగుతోందని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.

## అసత్య కథనాల 'సాక్షి'

గత ప్రభుత్వ హయాంలో సబ్సిడీ ఎరువుల పంపిణీలో చోటుచేసుకున్న అక్రమాలు, మళ్లింపులు, నిల్వలు, రైతులు కాని వ్యక్తులకు విక్రయాల వంటి అవకతవకలకు పూర్తిగా అడ్డుకట్ట వేయడానికే APAIMS 2.0 వ్యవస్థను ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఈ పారదర్శక విధానం అమలులోకి రావడంతో అక్రమాలకు అవకాశం లేకుండా పోయిందని, దీంతో కొందరి స్వార్థ



ప్రయోజనాలకు గండిపడిందని పేర్కొన్నారు. అందుకే మాజీ ముఖ్యమంత్రి జగన్ తనకు అనుకూలంగా ఉన్న పత్రిక ద్వారా రైతులను మభ్యపెట్టేలా నిరాధార కథనాలు ప్రచారం చేస్తూ ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో తనకు అను కూలమైన కొందరు డీలర్లు, డిస్ట్రిబ్యూటర్ల ద్వారా యూరియా, డీఏపీ వంటి సబ్సిడీ ఎరువులను అక్రమంగా మళ్లించే అవకాశం ఉండేదని, ఇప్పుడు APAIMS 2.0 వల్ల అలాంటి అక్రమాలకు పూర్తిగా చెక్ పడిందన్నారు. సాక్షి పత్రిక వాస్తవాలను పూర్తిగా విస్మరించి నిరాధార కథనాలను ప్రచురించడం బాధ్య తాయుత జర్నలిజానికి విరుద్ధం. క్షేత్రస్థాయి వాస్తవాలు, అధికారిక గణాంకాలు, సంబంధిత వివరాలను ధృవీకరించిన తర్వాతే వార్తలు ప్రచురించాలి. పత్రిక యజమాని జగన్‌రెడ్డి చెప్పగానే అసత్య కథనాలతో రైతులను మభ్యపెట్టే ప్రయత్నాలు ప్రజలను తప్పుదోవ పట్టించడమే తప్ప ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడవు. నిజాలను తెలుసు కుని, వాస్తవాలను ప్రతిబింబించేలా బాధ్యతతో వ్యవ హరించాలని మంత్రి ఘాటుగా వ్యాఖ్యానించారు. వాస్తవాలను వక్రీకరించి రాజకీయ లబ్ధి పొందాలని చేసే ప్రయత్నాలను రైతులు విశ్వసించరని, పారదర్శక పాలనతో నిజమైన రైతుల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## టమాటా ధరలపై తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు

రాష్ట్రంలో టమాటా ధరలు పూర్తిగా పతనమయ్యా యంటూ, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారంటూ జరుగుతున్న ప్రచారం వాస్తవాలకు విరుద్ధమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో నమోదవుతున్న అధికారిక ధరలను పరిశీలిస్తే టమాటా ధరలు స్థిరంగానే ఉన్నాయని తెలుస్తోందన్నారు. ములకల చెరువు వ్యవసాయ మార్కెట్ కమిటీలో జూన్ 25న 10 కిలోల టమాటా కనిష్ఠ ధర రూ.100, గరిష్ఠ ధర రూ.210, మోడల్ ధర రూ.180 నమోదైందన్నారు. అలాగే గుర్రంకొండ సబ్ మార్కెట్ యార్డులో 10 కిలోల టమాటా కనిష్ఠ ధర రూ.112, గరిష్ఠ ధర రూ.192, మోడల్ ధర రూ.152 నమోదైందని తెలిపారు. ఈ అధికారిక గణాంకాలే మార్కెట్‌లోని వాస్తవ పరిస్థితిని తెలియజేస్తున్నాయన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా అసత్య ప్రచారం చేయడం వల్ల రైతుల్లో అనవసర ఆందోళన నెలకొనడమే కాకుండా మార్కెట్‌పై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

అలాగే చిత్తూరు జిల్లాలోని గంగాధర నెల్లూరులో ఉన్న జైన్ మ్యాంగో పల్ప్ యూనిట్‌కు సంబంధించి వస్తున్న ప్రచారంపై కూడా మంత్రి స్పందించారు. రెండు యూనిట్లలో ఒకటి నిరంతరంగా పనిచేస్తుండ గా, మరో యూనిట్‌లో బాయిలింగ్ విభాగంలో ఏర్పడిన సాంకేతిక సమస్యను రెండు రోజుల వ్యవధి లోనే పరిష్కరించి తిరిగి కార్యకలాపాలు ప్రారంభించి నట్లు అధికారుల నివేదికలో స్పష్టమైందన్నారు. యూనిట్ అనేక రోజులుగా నిలిచిపోయిందన్న ప్రచారం నిజం కాదని, ప్రస్తుతం మామిడి పండ్ల అన్‌లోడింగ్ ప్రక్రియ కొనసాగుతోందని, రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, మార్కెట్ పరిస్థితులను ఎప్పటి కప్పుడు సమీక్షిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులు అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలని, నిరాధార ప్రచారాలను పట్టించుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మాదకద్రవ్యాలపై ఏపీ జీరో టాలరెన్స్

అమరావతి (చైతన్య రథం): అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై జీరో టాలరెన్స్ విధానాన్ని పునరుద్ఘాటించింది. "మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సాగే పోరాటం అంతిమంగా యువతరం కలలు, ఆరోగ్యం, భవిష్యత్తు కోసం సాగించే పోరాటమే"నని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈమేరకు ఎక్స్‌లో ట్వీట్ చేస్తూ.. "రాష్ట్రంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాదారులపై నిర్దాక్షిణ్యంగా చర్యలు తీసుకుంటామన్నారు. నేరస్తులను చట్టానికి అప్పగించేందుకు నిరంతరం కృషిచేస్తామని ప్రకటించారు. అదే సమయంలో వ్యసనానికి గురైనవారికి అన్ని విధాలా తోడ్పాటు అందించి, వారు గౌరవంగా కోలుకుని జీవితాన్ని పునర్నిర్మించుకునేలా సహాయపడతామని హామీ ఇచ్చింది. మాదకద్రవ్యాలు రాష్ట్రంలో పాగా వేసేందుకు అనుమతించిన రోజులు గతించిపోయాయని ప్రభుత్వం స్పష్టంచేసింది. నేడు ఆంధ్రప్రదేశ్ మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై జీరో టాలరెన్స్‌తో, వ్యసనం నుండి బయటపడాలనుకునేవారికి ఆశాకిరణంగా, ప్రతి కుటుంబానికి సురక్షితమైన భవిష్యత్తు అందించే దిశగా నిలబడిందని ప్రభుత్వం ప్రకటించింది..

# రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం

- ఈగల్, రైల్వే వ్యవస్థలతో గంజాయి అక్రమ రవాణాకు చెక్
- దేశంలోనే మొదటిసారి అల్లూరి సీతారామరాజు జిల్లాలో జీరో గంజాయి సాగు
- విశాఖ, కడప, గుంటూరులో మోడల్ డీ ఎడిక్షన్ సెంటర్లు
- గంజాయి, డ్రగ్స్ నేరస్తుల ఆస్తులు జప్తు చేస్తున్నాం
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

ప్రకాశం/ఒంగోలు (చైతన్యరథం): డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా అందరం కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగ వ్యతిరేక దినం సందర్భంగా జిల్లా దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రకాశం భవనం నుంచి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వరకు 'నషా ముక్తి భారత్ అభియాన్' పేరుతో సుమారు 1000 మందితో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మంత్రితోపాటు కలెక్టర్ పి.రాజాబాబు, జిల్లా నోడల్ ఆఫీసర్ కుమార్ రాజా, ఉన్నతాధికారులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. మంత్రి, కలెక్టర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ కుటుంబంలో ఎవరైనా మత్తు పదార్థాలకు బానిస అయితే మొత్తం కుటుంబం చిన్నాభిన్నం అవుతుందన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం డ్రగ్స్



రవాణా, వినియోగం, గంజాయి సాగుపై ఉక్కు పాదం మోపిందన్నారు. దీనికోసం ప్రత్యేకంగా 'ఈగల్' వ్యవస్థను తీసుకువచ్చింది అన్నారు. ఈ విషయంలో పొరుగు రాష్ట్రాలకు కూడా ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలిచిందన్నారు. 'ఆపరేషన్ చైతన్యం' పేరుతో మన్యం జిల్లాలలో గంజాయి సాగు లేకుండా చేశామన్నారు. ఆ ప్రాంతంలోని రైతులకు వేరే పంటలు సాగు చేసేలా చైతన్యం కల్పించామన్నారు. ఒకవైపు సాగు, రవాణాను అడ్డుకోవడంతోపాటు డ్రగ్స్ వినియోగం వలన కలిగే అనర్థాలపై పాఠశాలలు, కాలేజీలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి జిల్లాలోనూ ఒక డ్రగ్స్ డి-అడిక్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. నాలుగు ప్రధానమైన సబ్ జైళ్లలో కూడా ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మాదకద్రవ్యాల సాగు, వినియోగాన్ని ప్రోత్సహిస్తున్న వారి ఆస్తులను ప్రభుత్వం సీజ్ చేసిందని గుర్తు చేశారు. ఇప్పటివరకు దాదాపు 17 కోట్ల రూపాయలకు పైగా ఆస్తులను ఈ విధంగా సీజ్ చేసిందన్నారు. ఇలాంటి చర్యల ద్వారా యువత చెడు దారి పట్టకుండా ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. డ్రగ్స్‌కు అలవాటు పడితే వ్యక్తిగతంగా, కుటుంబపరంగా, సామాజికంగా నష్టపోవాల్సి ఉంటుందన్నారు. ఈ విషయాలపై గత వారం రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. డ్రగ్స్‌కు అలవాటు పడిన వారికి వాటి నుంచి విముక్తి కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని, ప్రజలందరూ కూడా డ్రగ్స్ రహిత సమాజ ఆవిష్కరణ కోసం తమ వంతు బాధ్యత నిర్వహించాలని మంత్రి పిలుపునిచ్చారు.

చైతన్యరథం

# రాష్ట్రాభివృద్ధి రొట్టె అందుకున్న మంత్రి నారాయణ

- నెల్లూరులో వైభవంగా ప్రారంభమైన రొట్టెల పండుగ
- పోటెత్తిన భక్తులు-రద్దీకి తగ్గట్టు ఏర్పాట్లు
- స్వర్ణాల చెరువులో బోట్ షికారు, డ్రోన్లు, సీసీ కెమెరాలతో పటిష్ట నిఘా
- బారాషహీద్ దర్గా ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా మార్చిన కూటమి ప్రభుత్వం
- 50 ఏళ్లుగా వస్తున్నానన్న ఎంపీ మాగుంట



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరులోని బారా షహీద్ దర్గా వద్ద నిర్వహిస్తున్న రొట్టెల పండుగను గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర పండుగగా గుర్తింపు ఇచ్చారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. శుక్రవారం బారా షహిద్ దర్గా వద్ద నిర్వహిస్తున్న రొట్టెల పండుగలో మంత్రి నారాయణ పాల్గొని ఏర్పాట్లను పరిశీలించారు. ఒంగోలు ఎంపీ మాగుంట, నెల్లూరు మేయర్ సుజాత, వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ అజీజ్, కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ అజితా వేజెండ్ల, కమిషనర్ నందన్ తో కలిసి బోట్ షికార్ చేశారు. స్వర్ణాల చెరువులో రాష్ట్ర అభివృద్ధి రొట్టెను అందుకున్నారు. దర్గాలో బారాషహీద్ ల సమాధులను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలీస్ కమాండ్ కంట్రోల్ పనితీరును పరిశీలించారు. అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ 412 సంవత్సరాల చరిత్ర ఉన్న బారా షహిద్ దర్గాలో భక్తుల సంఖ్య ప్రతీ ఏటా పెరుగుతోందన్నారు. సరైన వసతులు లేకపోవటంతో 2014 కి ముందు 4 లక్షల మంది భక్తులు వచ్చేవారన్నారు. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చాక ఇక్కడ వసతులు పూర్తిగా పెంచి అభివృద్ధి చేసామన్నారు. ఈ సంవత్సరం సుమారుగా 15 లక్షల మంది రానున్నారని అంచనా వేస్తున్నామని తెలిపారు. టూరిజం హబ్ గా బారా షహిద్ దర్గాను తీర్చిదిద్దుతున్నాం అని మంత్రి తెలిపారు. ఎంతో నమ్మకంతో దేశ, విదేశాల నుంచి భక్తులు వస్తున్నారన్నారు. స్వర్ణాల చెరువులో నీటి శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు.

6315 మంది మున్సిపల్ శాఖ సిబ్బంది, 1870 పోలీసులు, గజ ఈతగాళ్ళు, బోట్ షికారు కోసం 8 బోట్లు ఏర్పాటు చేశామన్నారు. సుదూర ప్రాంతాలనుండి, రాష్ట్ర నలుమూలల నుండి దేశ విదేశాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరాలు ఉన్నాయన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ 5 రోజుల పండుగ తర్వాత కూడా మరో 5 రోజులు భక్తులు వస్తూనే ఉంటారన్నారు. అపరిశుభ్రత లేకుండా దర్గా ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా రొట్టెల పండుగ కార్యక్రమంలో పాల్గొంటున్నాన్నారు. చాలా అద్భుతంగా ఏర్పాట్లు చేశారు. 2014 తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మంత్రి నారాయణ దర్గా అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. టూరిజం స్పాట్ గా బారా షహిద్ దర్గాను తీర్చిదిద్దడం చాలా సంతోషంగా ఉంది...మంత్రి నారాయణ ఆధ్వర్యంలో చెరువుని ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దాలని కోరుకుంటున్నానన్నారు.

వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా మతసమరస్యానికి ప్రతీకగా నెల్లూరు లో రొట్టెల పండుగ జరుగుతోందన్నారు. 2014కి ముందు ఒకలా ఉంటే ఆ తరువాత మరింత వేడుకగా ఈ పండుగ జరుగుతోందన్నారు. మంత్రిగా నారాయణ, మేయర్ గా తాను ఉన్న సమయంలో దర్గా అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. అప్పట్లో మంత్రి నారాయణ సహకారంతో ఘాట్ లు నిర్మించాం. టాయిలెట్స్, షవర్లు ఏర్పాటు చేసాం. సిమెంట్ రోడ్లు, షెల్టర్లు నిర్మించాం. భక్తులకు చిన్న ఇబ్బంది జరగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేసాం. సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిఘా పెంచాం. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే అతిథులని ఆదరిద్దాం... వారికి సహకరిద్దాం. 27వ తేదీ రాత్రి గంధమహోత్సవానికి భారీగా భక్తులు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, రొట్టెల పండగ కమిటీ ఛైర్మన్ మునీర్ అహ్మద్, మైనారిటీ నాయకులు, సయ్యద్ షమీ, తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి కొండంత అండ 'సీఎంఆర్ఎఫ్'

- చెక్కుల పంపిణీలో మంత్రి కందుల దుర్గేష్
- నిడదవోలులో రూ.71.81 లక్షల విలువైన 125 సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసీలు పంపిణీ



నిడదవోలు (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేద ప్రజల ఆరోగ్య భద్రతకు ఒక గొప్ప వరమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణంలోని రోటరీ క్లబ్ ఆడిటోరియంలో నియోజకవర్గానికి చెందిన 125 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 71,81,116 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను, ఎల్‌వోసీ పత్రాలను మంత్రి దుర్గేష్ స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. 113 మందికి రూ. 45,38,253 విలువైన చెక్కులు, 12 మందికి రూ. 26,42,863 విలువైన ఎల్వోసీ పత్రాలు అందించామన్నారు. నిడదవోలు నియోజకవర్గంలో ఇప్పటివరకు సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీ, మరియు ప్రత్యేక ఆర్థిక సాయం ద్వారా మొత్తం 998 మంది బాధితులకు రూ. 6,79,62,676 ఆర్థిక లబ్ధి చేకూర్చామని వివరాలు వెల్లడించారు. ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, పేద ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నిరుపేదలకు ప్రతి 15 రోజుకొకసారి సీఎంఆర్ఎఫ్ సాయం అందిస్తుండం గొప్ప విషయమని, ఇది ఒక నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. సకాలంలో నిధులు విడుదల చేసి పేదలను ఆదుకుంటున్నందుకు గాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల కు మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్రంలో నిరుపేదలకు సైతం అత్యాధునిక కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక వసతులు మెరుగుపరచడంతో పాటు, ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందే పేదలపై ఆర్థిక భారం పడకుండా సీఎంఆర్ఎఫ్ ద్వారా పూర్తి సహకారం అందిస్తున్నామని చెప్పారు. బాధితులు శారీరకంగా, ఆర్థికంగా కుంగిపోకుండా కొండంత అండగా నిలవడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు.

### ప్రభుత్వానికి లబ్ధిదారుల కృతజ్ఞతలు

కష్టకాలంలో తమకు అండగా నిలిచినందుకు లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబాలను ఆదుకున్న ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, స్థానిక శాసనసభ్యులు, మంత్రి కందుల దుర్గేష్‌కు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# మనమంతా ఒకే కుటుంబం

- ఉపాధి హామీ శ్రామికులతో మంత్రి నిమ్మల రామానాయుడు
- కుటుంబ సమేతంగా భోజనాలు ఏర్పాటు, మహిళలకు చీరలు అందజేత



పాలకొల్లు (చైతన్యరథం): మనమంతా ఒకే కుటుంబమని ఉపాధి హామీ శ్రామికులతో మమేకమవుతూ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పేదల సేవే లక్ష్యంగా పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలంలోని స్వగ్రామం ఆగర్తిపాలెంలో ఉపాధి హామీ శ్రామికుల శ్రమను గుర్తించి వారిని గౌరవించేలా కుటుంబ సమేతంగా ప్రత్యేక భోజనాలు ఏర్పాటు చేశారు. వేసవిలో మండుటెండలో కష్టపడి పనిచేసిన శ్రామికులకు ప్రతిరోజు చల్లటి మజ్జిగ అందించాలని మంత్రి రామానాయుడు ఇచ్చిన పిలుపును అందుకొని దాతల సహకారంతో దాదాపు రెండు నెలలకు పైగా అందజేశారు. పని ముగింపు సందర్భంగా అన్ని గ్రామాల్లో పిక్నిక్ మాదిరిగా అందరికీ భోజనాలు ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆగర్తిపాలెంలో శుక్రవారం ఏర్పాటు చేసిన భోజనాల కార్యక్రమంలో మంత్రి నిమ్మల, ఆయన సతీమణి సూర్య కుమారి, కుమార్తె శ్రీజాలతో కలిసి పాల్గొని స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా శ్రామికులతో కలసి కొంతసేపు సమయం గడిపిన మంత్రి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. లక్కీ డ్రా ద్వారా మహిళా శ్రామికులకు చీరలు పంపిణీ చేసి ఆనందాన్ని పంచారు.

ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా అమలు చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెడుతోందన్నారు. రెండు సంవత్సరాల పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. విష రాజకీయాలు చేస్తున్న ప్రతిపక్షాల ఫేక్ ప్రచారాన్ని ప్రజలు నమ్మడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను అమలు చేస్తూ మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు రూ.3 వేల నుంచి పెన్షన్లను పెంచి రూ. 4, 6, 10, 15 వేల వరకు అందిస్తున్నామని వివరించారు. మహిళలకు సంవత్సరానికి మూడు వంటగ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. మంచి పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని మంత్రి నిమ్మల రామానాయుడు కోరారు.

ఈ కార్యక్రమం లో పాలకొల్లు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఎంఈఓ జి.వీరాస్వామి, వేంకటేశ్వరరావు, మేడిది జాన్ డేవిడ్ రాజు, గిడుగు కిరణ్, ఉంగరాల నరసింహ రావు, కావాలి నాయుడు, కోర వాసు, సోడ దాసి శేఖర్, రాయి ప్రసాద్, నిమ్మల శ్రీధర్, ఇనుకొండ వెంకటేష్, ఉంగరాల సూర్య నారాయణ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### మేడపాడు వరకు 14 కిలోమీటర్లు సైకిల్ తొక్కిన మంత్రి నిమ్మల

మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో యలమంచిలి మండలం మేడపాడు గ్రామంలో భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నిమ్మల రామానాయుడు శ్రామికులతో కలసి కొంతసేపు సమయం గడిపిన మంత్రి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. లక్కీ డ్రా ద్వారా మహిళా శ్రామికులకు చీరలు పంపిణీ చేసి ఆనందాన్ని పంచారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు పాలకొల్లు లోని నివాసం నుంచి మండుటెండలో సైకిల్‌పై బయల్దేరి మేడపాడు వెళ్లి తిరిగి ఇంటికి 14 కిలోమీటర్లు సైకిల్ తొక్కుతూ చేరుకున్నారు. దారి పొడవునా కలిసిన ప్రజలను పలకరిస్తూ, యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ... ఎవరైనా సమస్యను తెలిపితే సావధానంగా ఆలకిస్తూ అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పరిష్కార దిశగా చర్యలు తీసుకున్నారు. కొందరు వైద్యం నిమిత్తం తెలపగా ఆసుపత్రికి ఫోన్ చేసి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. దారిలో కనిపించిన విద్యార్థులను ఆప్యాయంగా పలకరించారు.


# మద్యం కుంభకోణం కేంద్రస్థానం 'తాడేపల్లి ప్యాలెస్'!

- **ఈడీ విచారణతో కదులుతున్న ప్యాలెస్ పునాదులు**
- **చరిత్రలోనే అతి పెద్ద మద్యం కుంభకోణం నడిపిన జగన్ రెడ్డి**
- **ఐదేళ్ల వైసీపీ పాలనలో నాసిరకం మద్యంతో 30 వేల మంది పేదలు బలి**
- **మామిడిపండ్ల పెట్టెల్లో కోట్ల రూపాయల నోట్ల కట్టలను నియోజకవర్గాలకు తరలించారు**
- **తప్పులు కప్పిపుచ్చుకోవడానికి ఫేక్ సోషల్ మీడియాతో కూటమి ప్రభుత్వంపై బురదజల్లుతున్నారు**
- **మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మండిపాటు**



అమరావతి (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన భారీ మద్యం, హవాలా కుంభకోణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణ ప్రారంభం కావడంతో తాడేపల్లి ప్యాలెస్‌లో వణుకు మొదలైందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాజ్ కసిరెడ్డి, వాసుదేవరెడ్డిలతో పాటు దాదాపు 15 మందిని ఈడీ అధికారులు అరెస్ట్ చేయడంతో ఈ అవినీతి భాగోతం గుట్టు మొత్తం రట్టయ్యే దశకు చేరిందన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2019 నుండి 2024 వరకు ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి, తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా వేలాది కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజల ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టి, నాసిరకం మద్యాన్ని అమ్మడం వల్ల ఈ ఐదేళ్లలో దాదాపు 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని, లక్షలాది మంది కిడ్నీ, లివర్ వ్యాధుల బారిన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. డిస్టిలరీలన్నింటినీ అడ్డగోలుగా నిబంధనలు మార్చి వారి హస్తగతం చేసుకున్నారని మండిపడ్డారు. భవిష్యత్తులో వచ్చే ప్రభుత్వాలు విద్యుత్ వినియోగం ఆధారంగా మద్యం ఉత్పత్తి లెక్కలు తీస్తాయనే భయంతో, లెక్కల్లో దొరక్కుండా ఉండటానికి ఏకంగా జనరేటర్లు పెట్టి మరీ వేల కేసుల దొంగ లిక్కర్ తయారు చేశారని సాంకేతిక దోపిడీని ఎండగట్టారు. ఈ అక్రమాలపై జరిగిన సిట్ విచారణలో ఇప్పటికే 52 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈడీ రంగంలోకి దిగడంతో జగన్మోహన్ రెడ్డి స్నేహితులు, సలహాదారులు, కార్యదర్శులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు కటకటాలు లెక్కబెట్టడానికి సిద్ధంగా ఉన్నారని, కొందరు ఇప్పటికే జైలుకు కూడా వెళ్లొచ్చారన్నారు.

కుంభకోణం తవ్వుతుంటే 'పుష్ప' సినిమాను మించిన స్మగ్లింగ్ కథలు బయటకు వస్తున్నాయని ఉమామహేశ్వరరావు ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో చిలకలపల్లి చెక్‌పోస్ట్ వద్ద లారీ వెనుక సీక్రెట్ బాక్స్ పెట్టి తరలిస్తుండగా దొరికిన రూ. 8 కోట్ల 36 లక్షల నగదు వ్యవహారం వెనుక మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మనుషుల పాత్ర పూర్తిగా బయటపడిందని చెప్పారు. ఆ డబ్బును ట్రాక్ చేస్తే హైదరాబాద్, తాడేపల్లిలోని అపార్ట్‌మెంట్లలో రహస్య గదులు ఏర్పాటు చేసి వేల కోట్లు దాచినట్లు తేలిందన్నారు. ప్రతి నియోజకవర్గానికి మామిడికాయల పెట్టెల్లో నోట్ల కట్టలను ప్యాక్ చేసి జగన్మోహన్ రెడ్డి తరలించారని ఆరోపించారు. ఈ దొంగ డబ్బు, మద్యం బలంతోనే 175 కి 175 సీట్లు గెలుస్తామని 'సిద్ధం' సభలు పెట్టి విర్రవీగారని, కానీ ప్రజలు వారిని బొక్కబోర్లా పడేసి 11 సీట్లకే పరిమితం చేశారని ఎద్దేవా చేశారు. ఈ భారీ మద్యం కుంభకోణంలో కారుమూరి నాగేశ్వరరావు, ఆయన కుమారుడు సునీల్, విజయసాయిరెడ్డి, మిధున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లాంటి ఎందరో కీలక నేతలు కలిసి రూ. 3500 కోట్లకు పైగా దోపిడీ చేశారని, ఈడీ ఇప్పటికే రూ. 441 కోట్ల ఆస్తులను జప్తు చేసిందని వివరించారు. త్వరలోనే ఈ పాపాల పుట్ట పగిలి, ఈ కుంభకోణాలన్నింటికీ ప్రధాన సూత్రధారి అయిన జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ కావడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు.




### ప్రజల దృష్టిని మళ్లించడానికి తప్పుడు రాజకీయాలు

ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన చరిత్రలోనే అతిపెద్ద మద్యం కుంభకోణం నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి వైసీపీ నేతలు తప్పుడు రాజకీయాలు చేస్తున్నారని దేవినేని ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. ఈ భారీ స్కామ్‌లో నిజాలు బయటకు రాకుండా ఉండేందుకే జగన్మోహన్ రెడ్డి అండ్ కో రోజుకో కొత్త నాటకానికి తెరతీస్తోందని ఆయన విమర్శించారు. కారుమూరి నాగేశ్వరరావు, కారుమూరి సునీల్, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, రాజ్ కసిరెడ్డి, విజయసాయిరెడ్డి, మిధున్ రెడ్డి లాంటి ఎందరో నాయకులు జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన అవినీతి లిక్కర్ సామ్రాజ్యంలో భాగస్వాములయ్యారని ఉమా ఆరోపించారు. వీరిలో చాలామంది ఇప్పటికే జైళ్ల పాలయ్యారు. ఎన్నికల సమయంలో నిబంధనలకు విరుద్ధంగా వందల కోట్లు బదిలీ చేయడం, ఎన్నడూ లేని విధంగా రవాణా ఛార్జీల (ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు) పేరిట దోపిడీకి పాల్పడటం చూస్తుంటే.. ఈ కేసుపై దేశ చరిత్రలోనే ఒక పెద్ద డాక్యుమెంటరీ తీయొచ్చని దేవినేని ఉమా అన్నారు. 'టెక్కర్' టి. ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డి లాంటి బినామీల ద్వారా ఈ దోపిడీ నడిపిస్తూ, రోజుకొకరు చొప్పున దేశాలు దాటి పారిపోవడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. లుకౌట్ సర్క్యులర్ ఉన్నప్పటికీ నేపాల్ సరిహద్దు దాటి దుబాయ్ పారిపోవాలని చూసిన ప్రణయ్ ప్రకాష్‌ను ఎల్‌ఓసి ఆధారంగా పట్టుకుని జైలుకు పంపారని గుర్తుచేశారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి.. దుబాయ్‌లో ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డిని కూర్చోబెట్టి అక్కడి నుండి ఈ అవినీతి డ్రామాను నడిపిస్తున్నారని ఉమామహేశ్వరరావు ఆరోపించారు. మద్యం ద్వారా సంపాదించిన వేలాది కోట్ల దోపిడీ సొమ్మును నేపాల్ మీదుగా దుబాయ్ తరలించి, అక్కడ నుండి జింబాబ్వే, టాంజానియా, జాంబియా లాంటి ఆఫ్రికా దేశాల్లో మైనింగ్, ఐరన్ ఓర్, బంగారం వ్యాపారాల్లో పెట్టుబడులుగా మార్చారని మండిపడ్డారు. వందల కోట్ల బంగారాన్ని దాచిన రహస్య స్థావరం (డెన్) ఇంకా బయటపడాల్సి ఉందన్నారు. బెంగళూరు, మద్రాస్, హైదరాబాద్ నగరాల్లో రియల్ ఎస్టేట్, సినిమాల్లో ఈ నల్లధనాన్ని విచ్చలవిడిగా పెట్టారని చెప్పారు. హైదరాబాద్‌తో పాటు తాడేపల్లి ప్యాలెస్ చుట్టుపక్కల ఉన్న అపార్ట్‌మెంట్‌లలో పెద్ద పెద్ద రహస్య అరలను ఏర్పాటు చేసి డబ్బును దాచారని, ప్రజల దగ్గర వీటికి సంబంధించిన సమాచారం ఉంటే సిట్ లేదా ఈడీ అధికారులకు అందించి దేశ సంపదను కాపాడాలని ఉమా కోరారు.

### అడ్డగోలుగా దోచేశారు..

రూ. 3500 కోట్ల ఈ మద్యం, రవాణా కుంభకోణంలో కారుమూరి కుటుంబం దోచుకున్న వందల కోట్లపై వైసీపీ సమాధానం చెప్పాలని, రోజుకు గంటల తరబడి ప్రెస్ మీట్లు పెట్టి సోది కబుర్లు చెప్పే నేతలు ఇప్పుడెందుకు నోరు విప్పడం లేదని దేవినేని ఉమా ప్రశ్నించారు. లిక్కర్ రవాణా కోసం 'సుదర్శన్ కన్‌స్ట్రక్షన్స్' కంపెనీని తెరపైకి తెచ్చి, దాని వెనుక ఉండి మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఆయన కొడుకు సునీల్ అంతా నడిపించారని ఉమా ఆరోపించారు. అందులో నుండి 'సిగ్మా' అనే మరో సంస్థను తెచ్చి దానికి రూ. 68 కోట్లు బదిలీ చేశారని, అక్కడ నుండి రూ. 15 కోట్లు నేరుగా కారుమూరి కుటుంబ సభ్యుల ఖాతాల్లోకి వెళ్లాయని చెప్పారు. 'టెక్కర్' టి. ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డి, 'ఆర్ యు', 'ఈజీ లోడ్' లాంటి డొల్ల కంపెనీలను పెట్టి స్థిరాస్తి వ్యాపారాలు, మనీ ల్యాండరింగ్‌కు పాల్పడ్డారని మండిపడ్డారు. మద్యం డిపోల నుండి ప్రభుత్వ మద్యం షాపులకు మద్యం రవాణా చేసే కాంట్రాక్ట్ ద్వారా దాదాపు రూ. 198 కోట్లు కారుమూరి కుటుంబ ఖాతాల్లోకి వెళ్లినట్లు ఈడీ విచారణలో బట్టబయలైందన్నారు. హైదరాబాద్ కేంద్రంగా వైసీపీ నాయకులకు, వారి అనుచరులకు ఈ లిక్కర్ సబ్ కాంట్రాక్టులు అప్పగించారని దేవినేని ఉమా తెలిపారు. ఇటీవలి ఈడీ విచారణలో ఈ డబ్బంతా దొరికిందని.. కోట్లాది రూపాయల నగదుతో పాటు లగ్జరీ కార్లు, విలువైన రోలెక్స్ వాచీలను ఈడీ అధికారులు సీజ్ చేశారని చెప్పారు. ఈ రవాణా కాంట్రాక్టుల్లో అక్రమాలకు పాల్పడిన వైసీపీ నేతలంతా ఇప్పుడు పరారీలో ఉన్నారని అన్నారు. కిలోమీటర్ రవాణాకు రాయలసీమ, నెల్లూరు జిల్లాల్లో రూ.35.30, కోస్తాంధ్రాలో రూ. 35.90, ఉత్తరాంధ్రాలో రూ. 35.50 చొప్పున ఇష్టారాజ్యంగా రేట్లు పెంచేసి, కేవలం లిక్కర్ ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్ట్ ద్వారానే కారుమూరి కుటుంబం రూ. 400 కోట్లు దోచుకుందని ధ్వజమెత్తారు.

### నేడు పారదర్శకంగా..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ పాపాలన్నింటికీ చెక్ పెట్టిందని ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు. లాటరీ పద్ధతిలో అత్యంత పారదర్శకంగా 3,396 మద్యం షాపులను కేటాయించి, కేవలం రూ. 99 లకే నాణ్యమైన మద్యాన్ని సామాన్యులకు అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఎన్నికల హామీ ప్రకారం కల్లుగీత కార్మికులకు 10 శాతం కోటాతో దాదాపు 340 షాపులను కేటాయించడమే కాకుండా, లైసెన్స్ ఫీజులో సగం మినహాయింపు ఇచ్చామని తెలిపారు. మార్కెట్ డిమాండ్‌ను బట్టి కంప్యూటర్ ఆధారిత కొనుగోళ్లు అమలు చేస్తున్నట్లు చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి కంప్యూటర్ విధానాన్ని పక్కనబెట్టి, కావాలనే మ్యాన్యువల్ పద్ధతిలో తమకు నచ్చిన ఫీల్డ్ సర్వేయర్లను, అసిస్టెంట్లను పెట్టుకున్నారని ఆరోపించారు. మార్కెట్లో ఏ బ్రాండ్‌కు డిమాండ్ ఉందో చూడకుండా.. కేవలం తమ సొంత బ్రాండ్లు, కల్తీ మద్యం అమ్మడం కోసమే ఈ తప్పుడు విధానాలు తెచ్చారన్నారు. మద్యం తయారీ నుండి వినియోగం వరకు పూర్తి నిఘా ఉంచేందుకు కూటమి ప్రభుత్వం 'ట్రాక్ అండ్ ట్రేస్' విధానాన్ని తెచ్చిందని దేవినేని ఉమా వివరించారు. దీనికోసం ప్రత్యేకంగా 'AP Excise Suraksha' అనే మొబైల్ అప్లికేషన్‌ను ప్రవేశపెట్టామని, ఈ యాప్ ద్వారా రాష్ట్రంలో ఎక్కడా నకిలీ, కల్తీ మద్యం అమ్మడానికి వీల్లేకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని ఆయన స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా మన కూటమి ప్రభుత్వం మద్యం తయారీకి వాడే ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కహాల్‌కి 13 రకాల కఠినమైన నాణ్యత పరీక్షలను చేయిస్తోందని ఉమా వెల్లడించారు. డిస్టిలరీలు, డిపోలు, మద్యం షాపులు, బార్లలో ఆకస్మిక తనిఖీలు చేస్తూ శాంపిల్స్ సేకరించి ల్యాబ్ టెస్టులు నిర్వహిస్తున్నామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం నడిపిన హవాలా, కల్తీ మద్యం సామ్రాజ్యం లాంటి దుర్మార్గాలు మళ్లీ ఎక్కడా జరగకుండా పారదర్శకంగా ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు. ఈడీ అధికారులు నిజాలను బయటకు లాగుతున్నారని దేవినేని ఉమా అన్నారు. ఈ విచారణలో దొరుకుతున్న ఆధారాలన్నీ తాడేపల్లి ప్యాలెస్ వైపే చూపిస్తున్నాయని, ఈ లిక్కర్ కుంభకోణంలో ప్రధాన సూత్రధారి అయిన జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ కావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. జగన్మోహన్ రెడ్డి అవినీతి వల్లే ఎంతో మంచి పేరున్న అధికారులు కూడా ఇవాళ జైలు పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కలెక్టర్‌గా పనిచేసిన ఐఏఎస్ అధికారి, సీఎంఓ సెక్రటరీ ధనంజయ్ రెడ్డి, ముఖ్యమంత్రి ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి, భారతి సిమెంట్స్ ఫైనాన్స్ చూసే బాలాజీ గోవిందప్ప లాంటి వారు ఈడీ కేసుల్లో ముద్దాయిలుగా తేలి జైలు ఊచలు లెక్కబెట్టారని గుర్తుచేశారు. తాడేపల్లి ప్యాలెస్‌లో జగన్మోహన్ రెడ్డిని ఎప్పుడు ఎవరు కలవాలో నిర్ణయించే ఆయన పీఏ కేఎన్‌ఆర్ కూడా ఇవాళ లిక్కర్ కేసులో ముద్దాయిగా ఉన్నారని తెలిపారు. కేఎన్‌ఆర్ కనుసన్నల్లోనే ప్యాలెస్ గేట్లు తెరుచుకునేవని, అలాంటి వ్యక్తి ఇవాళ అక్రమాల్లో ఇరుక్కుపోయారని చెప్పారు. మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఆయన కొడుకు సునీల్, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎంపీలు మిధున్ రెడ్డి, అవినాష్ రెడ్డి, అధికారులైన వాసుదేవరెడ్డి, సత్యప్రసాద్‌లతో పాటు బినామీలు బూనేటి చాణక్య, ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డి, సైఫ్ అహ్మద్ లాంటి వారంతా ఈ పాపంలో భాగస్వాములేనని మండిపడ్డారు. ఎమ్మెల్యేలు, మంత్రులుగా చేసిన వారి జీవితాలను జగన్మోహన్ రెడ్డి ఈ దొంగ లిక్కర్ స్కామ్‌లోకి లాగి దౌర్భాగ్యంగా మార్చేశారని ధ్వజమెత్తారు. జగన్మోహన్ రెడ్డి వారానికి రెండు రోజులు తాడేపల్లి ప్యాలెస్‌కు వస్తూ, ఫేక్ న్యూస్ సృష్టించడానికి ఒక ప్రత్యేకమైన ఫేక్ సోషల్ మీడియా విభాగాన్ని నడిపిస్తున్నారని ఉమా ఆరోపించారు. దీని ద్వారా కూటమి ప్రభుత్వంపై బురదజల్లి, రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఈడీ విచారణ వేగవంతం కావడంతో తాడేపల్లి ప్యాలెస్ పునాదులు కదులుతున్నాయని అన్నారు. ఈ మద్యం, హవాలా కుంభకోణాల ఉచ్చు వైసీపీ నాయకుల మెడకు బిగుసుకుందని.. ఈ కేసులో జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ కావడం ఖాయమని దేవినేని ఉమా అన్నారు.

# డ్రగ్స్ రహిత రాష్ట్రం..కూటమి లక్ష్యం

- గంజాయి, డ్రగ్స్ మాఫియాపై నేడు ఉక్కుపాదం
- వైసీపీ హయాంలో గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చారు
- వైసీపీ నేత పులిగం కొండారెడ్డి స్కూళ్లు, కాలేజీలను టార్గెట్ చేసి డ్రగ్స్ అమ్మినా జగన్ కనీసం సస్పెండ్ చేయలేదు
- వైసీపీ తుగ్లక్ పాలనలో దోపిడీకి గురైన ఉత్తరాంధ్రను కూటమి ప్రభుత్వం పెట్టుబడుల రాజధానిగా మారుస్తోంది
- 'డ్రగ్స్ వద్దు బ్రో' అనేది కూటమి నినాదం
- ఏపీ మాదిగ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏపీ మాదిగ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి స్పష్టం చేశారు. నేడు యువతరం దారి తప్పి, చెడు మార్గాల్లో నడుస్తోందంటే దానికి ప్రధాన కారణం ఈ మాదకద్రవ్యాల వినియోగమేనని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా 5.6 శాతం మంది డ్రగ్స్ బారిన పడుతుంటే, మన భారతదేశంలో దాదాపు 19 కోట్ల మంది ప్రజలు ఈ మత్తు కూపంలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తుకు అలవాటు పడిన యువత, ఆ డ్రగ్స్ కొనడం కోసం డబ్బుల కొరతతో చివరకు దొంగతనాలు, దారుణమైన హత్యలు చేయడానికి కూడా వెనుకాడటం లేదు. మొదట యువతకు ఈ డ్రగ్స్ అలవాటు చేసి, ఆ తర్వాత అందుకు బానిసలుగా మార్చి.. చివరకు వాళ్ల చేతే డ్రగ్స్ అమ్మించే ఒక ముఠా లాగా డ్రగ్స్ మాఫియా వాడుకుంటోంది.

ఒకసారి డ్రగ్స్‌కు బానిసగా మారితే దాని నుంచి బయటపడటం అంత సులువు కాదు. మేము 'డ్రగ్స్ వద్దు బ్రో' అని మొత్తుకుంటుంటే, గత వైసీపీ ప్రభుత్వం మాత్రం 'డ్రగ్స్ తీసుకో బ్రో' అన్నట్లు వింత పోకడలకు పోయింది. వైజాగ్ స్టూడెంట్ యూనియన్ ప్రెసిడెంట్, వైసీపీ కీలక నేత పులిగం కొండారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలు, స్కూళ్లు, ఉద్యోగులను టార్గెట్ చేసి డ్రగ్స్ అమ్మాడు. వైసీపీ పెద్దల పార్టీలకు డ్రగ్స్ సరఫరా చేసి పదవులు పొందాడు. అడ్డంగా దొరికినా, ఈగల్ టీమ్ పట్టుకున్నా జగన్మోహన్ రెడ్డి.. ఆ కొండారెడ్డిని నెత్తి మీద పెట్టుకున్నారు తప్ప కనీసం పార్టీ నుంచి సస్పెండ్ కూడా చేయలేదు. యువత సర్వనాశనమైపోయినా పర్లేదు, తమ వాళ్లకు లాభం వస్తే చాలనే నిర్లక్ష్య వైఖరిని జగన్ చూపించారు. 'అన్నపూర్ణ'గా విరాజిల్లిన ఆంధ్రప్రదేశ్‌ను ఐదు సంవత్సరాల తుగ్లక్ పాలనలో గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చేశారు. మన రాష్ట్రాన్ని గంజాయికి రాజధానిగా మార్చి.. స్కూళ్లు, కాలేజీలు, చివరకు బడ్డీ కొట్లను కూడా వదలకుండా ఆన్‌లైన్ ద్వారా విదేశాలకు సైతం డ్రగ్స్ సరఫరా చేసి ఏరులై పారించారని శ్రీదేవి మండిపడ్డారు.

## పవిత్ర యుద్ధం..


ఈ మత్తు మహమ్మారి నుండి మన యువత భవితను, రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి కూటమి ప్రభుత్వం ఇప్పుడు ఒక పవిత్రమైన యుద్ధాన్ని ప్రారంభించింది. గంజాయి సాగు, అక్రమ రవాణాను మూలాల నుండి నిర్మూలించడానికి ప్రత్యేక మంత్రుల ఉపసంఘాన్ని ఏర్పాటు చేశాం. డ్రగ్స్ ముఠాల వేట కోసం ప్రత్యేకంగా 'నార్కోటిక్ పోలీస్ డిపార్ట్‌మెంట్'ను రంగంలోకి దించాం. వైజాగ్, పాడేరు, అమరావతి కేంద్రాలుగా స్టేట్ టాస్క్‌ఫోర్స్ విభాగాలను నియమించారు. రాష్ట్రంలోని 28 జిల్లాల్లో ప్రత్యేక 'ఈగల్ కమిటీలు' నిరంతరం నిఘా పెడుతుండగా, స్మగ్లర్లకు త్వరితగతిన శిక్షలు పడేలా 5 నగరాల్లో స్పెషల్ కోర్టులను ఏర్పాటు చేశాం. గంజాయి సాగుదారులు, స్మగ్లర్లు, వినియోగదారులు అనే తేడా లేకుండా ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 9,500 మందిని జైలుకు పంపాం. అత్యంత కఠినమైన ఎన్‌డీపీఎస్ (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టెన్సెస్ యాక్ట్, 1985), పీడీ చట్టాల కింద 75 మందిని అరెస్ట్ చేశాం. డ్రగ్స్ సరఫరా చేస్తున్న 17 మంది పెద్ద తిమింగలాల ఆర్థిక లావాదేవీలను బట్టబయలు చేసి, వారికి చెందిన రూ.10.5 కోట్ల విలువైన ఆస్తులను ప్రభుత్వం సీజ్ చేసింది. రాష్ట్రంలో గంజాయి నెట్‌వర్క్ ఉన్న 858 హాట్ స్పాట్స్‌ను గుర్తించి, అందులో 850 ప్రాంతాలకు సక్సెస్‌ఫుల్‌గా జియో ట్యాగింగ్ పూర్తి చేశాం. డ్రోన్ల సహాయంతో గంజాయి తోటలను గుర్తించి పెద్ద ఎత్తున ధ్వంసం చేస్తున్నాం. ఒడిస్సా సరిహద్దుల నుండి రాష్ట్రంలోకి ప్రవేశించే రైళ్లను వారానికి కనీసం మూడు సార్లు అడుగడుగునా తనిఖీలు చేస్తున్నాం. అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి గంజాయి తరలిస్తున్న వందలాది వాహనాలను సరిహద్దుల్లోనే సీజ్ చేస్తున్నాం. గంజాయి సాగు చేసే గిరిజనులను కేవలం శిక్షించడమే కాకుండా, 'పరివర్తన' అనే సంస్థ ద్వారా వారికి కౌన్సిలింగ్ ఇచ్చి, ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించేలా ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచించింది. ఆపరేషన్ చైతన్యం' ద్వారా అల్లూరి సీతారామరాజు జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా నిలిపివేసి, ప్రత్యామ్నాయంగా సీతాఫలం, జీడిమామిడి, అవకాడో, డ్రాగన్ ఫ్రూట్స్ వంటి 4 లక్షల మొక్కలను ఉచితంగా పంపిణీ చేశాం. దీని ద్వారా 325 గిరిజన కుటుంబాలు గంజాయి సాగుకు పూర్తిగా స్వస్తి చెప్పి, గౌరవప్రదమైన జీవన విధానంలోకి వచ్చాయి. గిరిజనుల ఆర్థిక ఇబ్బందులను తొలగించడానికి జాతీయ ఉపాధి హామీ పథకం కింద వారికి పుష్కలంగా పనిదినాలు కల్పించి ప్రభుత్వం అండగా నిలబడింది. యువతను, విద్యార్థులను టార్గెట్ చేస్తున్న మత్తు రాక్షసుల నుండి క్యాంపస్‌లను రక్షించడానికి విద్యాశాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా పనిచేస్తున్నాయి. రాష్ట్రంలోని 5,000 స్కూళ్లు, కాలేజీలలో 40,000 కి పైగా 'ఈగల్ క్లబ్స్' ఏర్పాటు చేశాం. విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల జరిగే నష్టాలు, జీవితాలు ఎలా రోడ్డున పడతాయో వివరిస్తూ ఇప్పటివరకు 8,400 అవగాహన సదస్సులు నిర్వహించాం. ప్రతి విద్యాసంస్థను 'సేఫ్ క్యాంపస్ జోన్'గా మార్చి, విద్యార్థులలో చైతన్యం తెస్తూ.. "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని శ్రీదేవి వివరించారు.

## 56 డీ-అడిక్షన్ కేంద్రాలు

ఆపరేషన్ వజ్రప్రహార్ అనే ఈ స్పెషల్ డ్రైవ్ కింద ప్రభుత్వం ఏకంగా 800 సెర్చ్ ఆపరేషన్లు, దాదాపు 2 లక్షల తనిఖీలు నిర్వహించింది. దీని ద్వారా 67 కేజీల గంజాయి, 10 కేజీల గంజాయి విత్తనాలతో పాటు అక్రమ రవాణాకు వాడుతున్న 10,000 వాహనాలను సీజ్ చేసి స్మగ్లర్ల నడుం విరిచింది. ఆపరేషన్ గరుడ (మెడికల్ షాపులపై నిఘా) ద్వారా డబ్బు కక్కుర్తితో, నిబంధనలకు విరుద్ధంగా మత్తు మందులు అమ్మే ఫార్మాసిస్టులు, మెడికల్ షాపుల లైసెన్సులను పూర్తిగా రద్దు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. నార్కోటిక్ పోలీస్ డిపార్ట్‌మెంట్, రైల్వే శాఖ సంయుక్తంగా డ్రోన్ టెక్నాలజీని వాడుతూ గంజాయి రవాణాపై డేగ కన్ను వేసింది. మత్తు నుండి విముక్తి పొందాలనుకునే వారి కోసం రాష్ట్రవ్యాప్తంగా 56 డీ-అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేశాం. బాధితుడు, వారి కుటుంబ సభ్యుల అంగీకారంతో చేర్చుకునేందుకు 3 అంతర్జాతీయ స్థాయి పునరావాస కేంద్రాలను నిర్మించాం. మత్తు మహమ్మారిపై సాగుతున్న ఈ యుద్ధం కేవలం ఒక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదో, మంత్రి లోకేష్‌దో, లేదా ఎవరో ఒక సెలబ్రిటీదో కాదు. ఇది మీ పోరాటం... నా పోరాటం... మనందరి పోరాటం! రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ నడుం బిగిస్తేనే మన ఆంధ్రప్రదేశ్‌ను ఈ గంజాయి మత్తు నుండి పూర్తిగా బయటపడేయగలం. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో 'గంజాయి' అనే మాటే ఎక్కడా వినపడకూడదు. రాజకీయ ముసుగు వేసుకుని, వెనకపెద్దల అండ చూసుకుని ఈ మత్తు దందాలు చేస్తామంటే కూటమి ప్రభుత్వంలో సాగదు. ఎంతటి వారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదు. కుకటివేళ్లతో సహా పెకిలించి జైల్లో పెడతాం. గంజాయి అనే మాటే ఆంధ్రప్రదేశ్‌లో వినపడకూడదు. ఎవరైనా వ్యసనం నుండి బయటపడాలన్నా, లేదా మీ ప్రాంతంలో గంజాయి అమ్మే వారి సమాచారం అందించాలన్నా ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ 1972, 8977781972 వాట్సాప్ నెంబర్లకు సంప్రదించాలని ఆమె పిలుపునిచ్చారు.

## పెట్టుబడుల రాజధానిగా ఉత్తరాంధ్ర

ఐదేళ్ల వైసీపీ తుగ్లక్ పాలనలో గంజాయికి కేరాఫ్ అడ్రస్‌గా మారి, పూర్తిగా దోపిడీకి గురైన ఉత్తరాంధ్రను నేడు కూటమి ప్రభుత్వం దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పెట్టుబడుల రాజధానిగా మారుస్తోందని ఉండవల్లి శ్రీదేవి కొనియాడారు. మూడు రాజధానుల ముసుగులో ఉత్తరాంధ్రలో గత పాలకులు చేసిన రియల్ ఎస్టేట్ దందాలను, దోపిడీని ఆమె తీవ్రంగా ఎండగట్టారు. ప్రకృతి రమణీయతకు నిలయమైన విశాఖ రుషికొండను గత పాలకులు బోడిగుండు కొట్టించి, ఏకంగా రూ.500 కోట్ల ప్రజాధనాన్ని తమ విలాసాల కోసం బూడిదలో పోసిన పన్నీరులా వృథా చేశారు. ఉత్తరాంధ్ర ప్రజల సెంటిమెంట్ అయిన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడటం చేతకాని గత ప్రభుత్వం, దానికి సంబంధించిన వేలాది ఎకరాల విలువైన భూములను ఏ విధంగా కొట్టేయాలో అని ఇష్టమొచ్చినట్లు స్కెచ్‌లు వేసింది. వైజాగ్ ఐటీ సెజ్ నుండి ఏకంగా 14 ప్రముఖ ఐటీ కంపెనీలను భయపెట్టి పంపించేసి, ఉత్తరాంధ్ర యువత ఉద్యోగ అవకాశాలను దెబ్బతీశారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ విస్తీర్ణాన్ని కావాలనే 500 ఎకరాలు తగ్గించి, ఆ భూముల్లో వైసీపీ పెద్దలు ఏ రకంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలనుకున్నారో ఇక్కడి ప్రజలందరికీ బాగా తెలుసు. గత ప్రభుత్వ బాధితులుగా కంపెనీలన్నీ పక్క రాష్ట్రాలకు పారిపోతే, మన గ్రేట్ విజనరీ లీడర్, సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రాత్రింబగళ్లు కష్టపడి రాష్ట్రానికి ఏకంగా రూ.25 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను తీసుకువచ్చారని శ్రీదేవి స్పష్టం చేశారు. లోకేష్ మాటల్లో ఎంత వేగం ఉంటుందో, చేతల్లో అంతకంటే వంద రెట్ల వేగం ఉంటుంది. దానికి నిదర్శనమే ఈరోజు రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడుల్లో సగానికి సగం, అంటే ఏకంగా రూ.10 లక్షల కోట్లు ఒక్క ఉత్తరాంధ్రకే రావడం. విశాఖను గ్లోబల్ ఐటీ హబ్‌గా మార్చేందుకు రూ.1,35,000 కోట్ల నిధులతో గూగుల్ డేటా సెంటర్‌కు చంద్రబాబు నాయుడు స్వయంగా భూమిపూజ చేశారు. రిలయన్స్ గ్రూప్ ఆధ్వర్యంలో రూ. లక్ష కోట్ల భారీ పెట్టుబడి వైజాగ్‌కు వస్తోంది. రూ.1,36,000 కోట్ల మెగా ప్రాజెక్ట్‌తో ఉత్తరాంధ్ర స్టీల్ రంగానికి సరికొత్త జవసత్వాలు రాబోతున్నాయి. విశాఖలో రూ.1,370 కోట్లతో టీసీఎస్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. భవిష్యత్ ఇంధన హబ్‌గా మారబోతున్న వైజాగ్‌లో ఎన్టీపీసీ ద్వారా రూ.2 లక్షల కోట్ల పెట్టుబడి సాధించాం. గత ప్రభుత్వ వేధింపులు తట్టుకోలేక పారిపోయిన ఫ్రాంక్లిన్ టెంపుల్, బ్లాక్ రైన్ టెక్నాలజీ వంటి 26 ప్రముఖ కంపెనీలను మళ్లీ మన కూటమి ప్రభుత్వం వెనక్కి తీసుకువచ్చింది. కేంద్ర ప్రభుత్వం ద్వారా విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ కోసం రూ.11,450 కోట్ల నిధులు సాధించడమే కాకుండా, ఈ ఏడాది మరో రూ.8,000 కోట్లు తీసుకురావడానికి లైన్ క్లియర్ అయింది. గత ప్రభుత్వంలో రాజకీయ అడ్డాగా మారిన ఆంధ్రా యూనివర్సిటీ ప్రతిష్టను పెంచేందుకు చంద్రబాబు నాయుడు రూ.500 కోట్లు మంజూరు చేశారు. ఇదివరకు కాఫీ తోటల చాటున గంజాయి పండిస్తే.. ఇప్పుడు కాఫీ తోటల సాగును 1 లక్ష నుండి 2 లక్షల ఎకరాలకు పెంచి గిరిజనులకు అండగా నిలబడ్డాం. తోటపల్లి రిజర్వాయర్ ద్వారా చెరువులు నింపేందుకు ప్రత్యేక జీవో తెచ్చాం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి రూ.960 కోట్లు కేటాయించాం. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ పనులతో పాటు చీపురుపల్లి పై ఓవర్ పనులను రికార్డు టైమ్‌లో పూర్తి చేశాం. ఒకప్పుడు ఉత్తరాంధ్ర అంటే వలసల ప్రాంతం, కేవలం కూలీ పనులకు వెళ్లేవాళ్లు అని చెప్పుకునే పరిస్థితి ఉండేది. కానీ ఈరోజు సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఇక్కడి యువతకు భారీ స్థాయిలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మారిన ఉత్తరాంధ్రను మళ్లీ 'అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్'గా మారుస్తూ సమాజానికి ఒకే సంకేతం ఇస్తున్నాం.. అదే 'డ్రగ్స్ వద్దు బ్రో'. రాష్ట్రవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారంతా కలిసి మన ఏపీని డ్రగ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్‌గా మార్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని శ్రీదేవి అన్నారు.

# కరవుగడ్డకు కృష్ణమ్మ జలాలు

**తుది దశకు చేరిన వెలిగొండ ఫేజ్ 1 పనులు - నేడు నిర్వాసితులకు పరిహారం అందించనున్న చంద్రన్న - వచ్చే నెలలో సాగునీటి విడుదలకు సన్నాహాలు**

దశాబ్దాల కల సాకారం కాబోతోంది. కరవుతో అల్లాడిపోతున్న రైతాంగానికి కొత్త ఊపిరినిస్తూ, బీడు బారిన భూముల్లో నీళ్ల పారించేలా చంద్రన్న సర్కార్ వెలిగొండ ప్రాజెక్టును శరవేగంగా నిర్మిస్తోంది. కలగా మిగిలిపోయిన ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల కరవు ప్రాంతాలకు కృష్ణా జలాలను అందించి శాశ్వత సాగునీటి భద్రత కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు ప్రస్తుతం కీలక దశకు చేరుకుంది. దశాబ్దాలుగా నిర్మాణంలో ఉన్న ఈ ప్రాజెక్టు గతంలో నిధుల కొరత, పరిపాలనా జాప్యాలు, సాంకేతిక సమస్యలతో నత్తనడకన సాగగా... 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పనులను వేగవంతం చేస్తూ ప్రాజెక్టును పూర్తి దిశగా తీసుకెళ్తోంది. కేవలం 24 నెలల కాలంలోనే నిర్మాణ పనులకు కొత్త ఊపు తీసుకొచ్చి కీలక మైలురాళ్లను అధిగమించింది. మరో నెలలో రైతులకు సాగునీటిని అందించే లక్ష్యంతో పని చేస్తోంది.

పశ్చిమ ప్రకాశం జిల్లా, నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి ప్రాంతం, కడప జిల్లాలోని కొన్ని మండలాలు దశాబ్దాలుగా తీవ్ర కరవు సమస్యను ఎదుర్కొంటున్నాయి. ఈ ప్రాంతాల్లో సరాసరి వర్షపాతం రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకంటే తక్కువగా ఉండటంతో పాటు భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్ మోతాదు అధికంగా ఉండటం ప్రజల జీవనాన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది. తాగునీరు, సాగునీరులేక వేలాది కుటుంబాలు ఉపాధి కోసం వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా శ్రీశైలం జలాశయం నుంచి కృష్ణా వరద జలాలను వెలిగొండ టన్నెల్స్ ద్వారా తరలించి కరవు ప్రాంతాలకు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంది.

**ప్రాజెక్టుపై గొడ్డలి పార్టీ నిర్లక్ష్యం**

అధికారంలోకి వచ్చిన గొడ్డలి పార్టీ సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేసి, రైతుల చేత కన్నీరు పెట్టించింది. జీఓ 356 తెచ్చి అప్పటివరకు నిర్మాణంలో ఉన్న 220 సాగునీటి ప్రాజెక్టుల పనులను రద్దు చేసింది. వెలిగొండ ప్రాజెక్టు పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో నిర్మాణ పనులు నిలిచిపోయాయి. టన్నెల్-2లో టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం) 12వ కిలోమీటరు వద్ద ఇరుక్కుపోయినా దానిని తొలగించేందుకు చర్యలు తీసుకోలేదు. ఫీడర్ కాలువ, హెడ్ రెగ్యులేటర్లు, తూర్పు ప్రధాన కాలువ, తీగలేరు కాలువ, రిటైనింగ్ వాల్స్, వంతెనలు, డైవర్షన్ రోడ్లు వంటి అనేక నిర్మాణాలు అసంపూర్తిగా మిగిలిపోయాయి. వేలాది నిర్వాసిత కుటుంబాలకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అమలు కాకుండా పోయింది. ముంపు గ్రామాల తరలింపు కూడా పూర్తికాలేదు. ఐదేళ్ల పాలనలో రూ.3,520 కోట్లకు పరిపాలన అనుమతులు మంజూరు చేసి కేవలం రూ.648 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. చంద్రబాబు ప్రభుత్వం తెచ్చిన జీఓ 40ను, జీఓ 50 పేరుతో రూ.1,099.40 కోట్లకు సవరించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి టన్నెల్ ఒక కిలోమీటరు పనులు మాత్రమే చేసింది. రెండో సొరంగంలో నిబంధనలకు విరుద్ధంగా పేలుళ్లు చేపట్టి మాన్యువల్‌గా పనులు చేశారు. ఆ మట్టిని బయటకు తెచ్చేందుకు రెండు, మూడుచోట్ల టన్నెల్-2 నుంచి టన్నెల్-1లోకి భారీ రంధ్రాలను పెట్టారు. మరోవైపు ఫీడర్ కాలువలో చాలాచోట్ల స్ట్రక్చర్లు పెండింగ్‌లో ఉండగా, అనేకచోట్ల మట్టికట్టలు కోతకు గురై లైనింగ్ చేయాల్సి ఉంది. వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి ఇంకా ఫీడర్ కాలువ లైనింగ్, కొన్నిచోట్ల వంతెనల నిర్మాణం చేయాల్సి ఉంది. తూర్పు ప్రధాన కాలువ, తీగలేరు కాలువ పనులు, వంతెనలు, హెడ్ రెగ్యులేటర్ అసంపూర్తిగానే ఉన్నాయి. నల్లమల సాగర్ పరిధిలో ముంపు గ్రామాలను ఇంకా ఖాళీ చేయించలేదు. సుమారు 7,555 మంది నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఒక్క రూపాయి కూడా అందజేయలేదు.

**కూటమి ప్రభుత్వంలో వేగంగా పనులు**

కూటమి ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణమే తొలి ప్రాధాన్యతగా తీసుకొని నిలిచిపోయిన కాంట్రాక్టర్ల బకాయిల్లో రూ.140 కోట్లు విడుదల చేసి పనులకు ఊపునిచ్చింది. అనంతరం కేవలం 24 నెలల కాలంలోనే సుమారు రూ.758.65 కోట్ల విలువైన నిర్మాణ పనులు పూర్తిచేసి ప్రాజెక్టు నిర్మాణాన్ని వేగవంతం చేసింది. టన్నెల్-2లో గత ఐదేళ్లలో కేవలం 2.77 కిలోమీటర్ల బెంచింగ్ పని మాత్రమే పూర్తికాగా, కూటమి ప్రభుత్వం మిగిలిన 4.924 కిలోమీటర్ల బెంచింగ్ పనిని పూర్తిచేసింది. లైనింగ్ పనుల్లో గత ప్రభుత్వం 702 మీటర్లకే పరిమితం కాగా, గత 24 నెలల్లోనే 5.654 కిలోమీటర్ల లైనింగ్ పూర్తయింది. మిగిలిన 1.286 కిలోమీటర్ల లైనింగ్ పనులు జూలై 2026 నాటికి పూర్తి కానున్నాయి. టన్నెల్-2లో ఇరుక్కుపోయిన టీబీఎం తొలగింపు వ్యవహారం చాలా కాలంగా కోర్టుల్లో పెండింగ్‌లో ఉండగా, ప్రత్యేక నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి న్యాయపరమైన అడ్డంకులను తొలగించింది. కోర్టు అనుమతులు లభించడంతో ప్రస్తుతం టీబీఎం తొలగింపు పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ సమస్య పరిష్కారంతో టన్నెల్ ద్వారా నీటి ప్రవాహానికి ఉన్న ప్రధాన అడ్డంకి తొలగిపోనుంది.

**రూ.456 కోట్లతో ఫీడర్ కాలువ పనులకు చంద్రబాబు శ్రీకారం**

ఫీడర్ కాలువకు శాశ్వత రక్షణ కల్పించేందుకు ఫిబ్రవరి నెలలో సీఎం చంద్రబాబు గారు రూ.456 కోట్లతో ప్రత్యేక పనులను ప్రారంభించారు. కొండల నుంచి వచ్చే వరద నీటితో కోతకు గురైన ప్రాంతాల్లో కాంక్రీట్ రిటైనింగ్ వాల్స్, లైనింగ్ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి. వీటిలో చాలా పనులు పూర్తికాగా, మిగిలినవి జూలై 2026 నాటికి పూర్తయ్యేలా పనులు జరుగుతున్నాయి. టన్నెల్-1 హెడ్ రెగ్యులేటర్, తీగలేరు హెడ్ రెగ్యులేటర్ కాంక్రీట్ పనులు పూర్తయ్యాయి. తూర్పు ప్రధాన కాలువ హెడ్ రెగ్యులేటర్, డైవర్షన్ రోడ్లు, గేట్ల ఏర్పాటు, వంతెనలు, ఇతర నిర్మాణాలు కూడా తుది దశకు చేరుకున్నాయి. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు ఈ పనులన్నీ పూర్తిచేసి మొదటి దశలోనే 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో అధికారులు పనిచేస్తున్నారు.

**నిర్వాసితులకు పరిహారం పంపిణీ**

నిర్వాసితుల పునరావాసానికి సంబంధించి మొత్తం 11 ముంపు గ్రామాలను ఏడు పునరావాస కేంద్రాలకు తరలించే ప్రణాళిక అమల్లో ఉంది. ఇప్పటికే నాలుగు కేంద్రాల్లో మౌలిక వసతులు పూర్తయ్యాయి. నిర్వాసితుల నష్టపరిహారం, పునరావాసం కోసం రూ.905.56 కోట్ల అదనపు నిధులు విడుదల చేయగా, తొలి విడతగా రూ.300 కోట్లు పంపిణీ చేస్తున్నారు. మిగిలిన కుటుంబాలకు కూడా త్వరితగతిన పరిహారం చెల్లించి పునరావాసం కల్పించే దిశగా పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం వెలిగొండ ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం రూ.9,081 కోట్లకు చేరుకుంది. ఇప్పటివరకు రూ.6,700 కోట్లకు పైగా వ్యయం చేయగా, తొలి దశ పనులు, భూసేకరణ, పునరావాసం పూర్తిచేసేందుకు ఇంకా భారీ నిధులు కానున్నాయి. అయినప్పటికీ ప్రాజెక్టు పూర్తి విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గేది లేదని, అవసరమైన నిధులన్నీ విడుదల చేస్తామని స్పష్టం చేస్తోంది. మొదటి దశ పూర్తయిన వెంటనే ప్రకాశం జిల్లాలోని 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు అందనుంది. రెండో దశ పూర్తయిన తర్వాత ప్రకాశం జిల్లాలో మరో 2.17 లక్షల ఎకరాలు, నెల్లూరు జిల్లాలో 84 వేల ఎకరాలు, కడప జిల్లాలోని నిర్దేశిత ప్రాంతాలకు సాగునీరు చేరుతుంది. లక్షలాది మందికి తాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాల మట్టం కూడా గణనీయంగా పెరిగి కరవు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది.

దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం చివరి దశకు చేరుకుంది. ఒకవైపు పెండింగ్ నిర్మాణాలను వేగంగా పూర్తిచేస్తూనే మరోవైపు నిర్వాసితులకు న్యాయం చేసి, రైతులకు సకాలంలో నీటిని అందించే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. జూలై 2026 నాటికి తొలి దశను పూర్తిచేసి శ్రీశైలంనుంచి కృష్ణా జలాలను నల్లమల సాగర్‌కు తరలించి రైతులకు సాగునీరు అందించనున్నారు.




## కరవుతోపాటు ఫ్లోరైడ్ సమస్యకు చెక్

వెలిగొండ ప్రాజెక్టు ఆలోచనకు 1985లో ఎన్టీఆర్ ప్రభుత్వం శ్రీకారంచుట్టగా, 1989లో ప్రాథమిక ప్రాజెక్టు నివేదిక సిద్ధమైంది. అనంతరం 1996 మార్చి 5న అప్పటి సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. 1998లో పరిపాలనా అనుమతులు జారీ చేసి, 1999లో ప్రధాన నిర్మాణ పనులు ప్రారంభించారు. శ్రీశైలం ఫోర్‌షోర్ (బ్యాక్ వాటర్) నుంచి 43.50 టీఎంసీ కృష్ణా వరద జలాలను గ్రావిటీ ద్వారా తరలించి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లో 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 ఫ్లోరైడ్ ప్రభావిత మండలాల్లో సుమారు 15.25 లక్షలమందికి తాగునీరు అందించడమే ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. ఈ ప్రాజెక్టులో భాగంగా 18.8 కిలోమీటర్ల పొడవైన రెండు భారీ సొరంగాలు నిర్మించారు. ఆసియాలోనే అతిపెద్ద సాగునీటి టన్నెల్స్‌గా గుర్తింపు పొందిన వీటి ద్వారా రోజుకు ఒక టీఎంసీ నీటిని తరలించే సామర్థ్యముంది. ఈ టన్నెల్స్ నుంచి సుమారు 22 కిలోమీటర్ల ఫీడర్ కాలువ ద్వారా నల్లమల సాగర్‌కు నీటిని చేరవేసి, అక్కడి నుంచి ఐదు ప్రధాన కాలువల ద్వారా ఆయకట్టుకు పంపేలా ప్రాజెక్టును రూపొందించారు.

నల్లమల సాగర్‌లో సుమారు 53.5 టీఎంసీ నీటి నిల్వ సామర్థ్యం ఉండగా, ఈ జలాశయం ద్వారా సాగునీరు మాత్రమే కాకుండా భూగర్భ జలాల మట్టం కూడా గణనీయంగా పెరుగుతుంది. 2014నుంచి 2019 వరకు చంద్రబాబు ప్రభుత్వం ఈ ప్రాజెక్టు పనులకు ప్రాధాన్యతనిచ్చింది. దాదాపు రూ.1,414 కోట్ల వ్యయంతో మొదటి టన్నెల్ నిర్మాణాన్ని పూర్తిచేసి, రెండో టన్నెల్ పనులను కూడా చివరి దశకు తీసుకెళ్లింది. హెడ్ రెగ్యులేటర్లు, టన్నెల్ నిర్మాణం, ఇతర కీలక సివిల్ పనుల్లో గణనీయమైన పురోగతి సాధించింది. మొత్తం ప్రాజెక్టు నిర్మాణంలో దాదాపు 80 శాతం పనులు ఈ కాలంలోనే పూర్తయ్యాయి.

**కరెంట్ అనాలిసిస్**
తెలుసుకుందాం | విశ్లేషిద్దాం | సిద్ధమవుదాం

## మొదటి దశలో బ్యాలెన్స్ వర్క్:

### వెలిగొండ ప్రాజెక్టు - పనుల పురోగతి వివరాలు

| క్రమ సంఖ్య | వివరణ | మొత్తం పొడవు పరిమాణం | జూన్-2024 వరకు పూర్తి చేసిన పని | జూన్-2024 నాటికి మిగిలిన పని | జూన్-2024 నుండి ఇప్పటివరకు చేసిన పరిమాణం | ప్రస్తుత మిగిలిన పరిమాణం | పూర్తి చేయవలసిన తేదీ |
|---|---|---|---|---|---|---|---|
| 1 | టన్నెల్ -I హెడ్ రెగ్యులేటర్ కాంక్రీట్ (క్యూ మీ) | 11,644 | 7,794 | 3,850 | 3,850 | - | మే 2026 కి పూర్తయినది |
| 2 | టన్నెల్ -I | పూర్తయినది | | | | | |
| 3 | టన్నెల్ - II | | | | | | |
| | a బెంచింగ్ (కి మీ) | 18.787 | 13.863 | 4.924 | 4.924 | - | జూన్ 2026 కి పూర్తయినది |
| | b లైనింగ్ (కి మీ) | 18.787 | 11.847 | 6.940 | 5.654 | 1.286 | July-2026 |
| 4 | ఫీడర్ కెనాల్ | | | | | | |
| | a మట్టి త్రవ్వకం (కి మీ) | 21.80 | 21.05 | 0.75 | 0.75 | - | డిసెంబర్ 2025 కి పూర్తయినది |
| | b లైనింగ్ (క్యూ మీ) | 1,19,132 | - | 1,19,132 | 23,156 | 95,976 | July-2026 |
| | c రిటైనింగ్ వాల్ (కి మీ) | 5.30 | - | 5.30 | 5.05 | 0.25 | June-2026 |
| 5 | తీగలేరు హెడ్ రెగ్యులేటర్ కాంక్రీట్ (క్యూ మీ) | 3,147 | 2,091 | 1,056 | 1,056 | - | సివిల్ పనులు పూర్తయ్యాయి, గేట్ల ఏర్పాటు పని మిగిలి ఉన్నది July-2026 |
| 6 | తూర్పు ప్రధాన కాలువ హెడ్ రెగ్యులేటర్ (క్యూ మీ) | 9,290 | 4,886 | 4,404 | 385 | 4,019 | July -2026 |
| 7 | డైవర్షన్ రోడ్లు | | | | | | |
| | a రోడ్డు మట్టి పని (క్యూ మీ) | 2,72,172 | 2,00,646 | 71,526 | 71,526 | - | పూర్తయినది |
| | b GSB & WMM (క్యూ మీ) | 14,084 | - | 14,084 | 4,680 | 9,404 | July-2026 |
| | c కాంక్రీట్ (క్యూ మీ) | 14,100 | - | 14,100 | 3,500 | 10,600 | July-2026 |

# పొగాకు గిట్టుబాటు ధరకు ప్రభుత్వం గట్టి భరోసా

- మార్కెట్ పరిస్థితులపై నిరంతర నిఘా పెట్టాలి
- పొగాకు రైతుల సమస్యలు, ఎరువుల పంపిణీపై జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు టెలీ కాన్ఫరెన్స్



అమరావతి (చైతన్యరథం): వర్జీనియా (ఎఫ్‌సీవీ) పొగాకు రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా కొనుగోలు ప్రక్రియను జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షించాలని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సరాసరి ధర కిలోకు రూ.200 కంటే తక్కువ ధరకు కొనుగోళ్లు జరిగేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వొద్దని జిల్లా కలెక్టర్లను వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. వ్యవసాయ శాఖ డైరెక్టర్ జిలాని, వర్జీనియా పొగాకు సాగు జరిగే జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం మంత్రి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి పొగాకు కొనుగోళ్లు, రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులు, ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన ఎరువుల లభ్యత, పంపిణీ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. పొగాకు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, కంపెనీలు నిర్ణయించిన నిబంధనలకు లోబడి పారదర్శకంగా కొనుగోళ్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. ఖరీఫ్ సీజన్ దృష్ట్యా రాష్ట్రంలో యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ సహా అన్ని రకాల ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు అందేలా నిల్వలు, రవాణా, పంపిణీపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, కృత్రిమ కొరత, నిల్వ, దాచివేత, అధిక ధరలకు విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఇటీవల జరిగిన పొగాకు బోర్డు 168వ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కూడా మంత్రి ప్రస్తావించారు. 2026--27 పంట సంవత్సరానికి మార్కెట్ పరిస్థితులు, దేశీయ, అంతర్జాతీయ డిమాండ్, రైతుల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని ఆంధ్రప్రదేశ్‌లో ఎఫ్‌సీవీ పొగాకు ఉత్పత్తి పరిమాణాన్ని సుమారు 81 మిలియన్ కిలోలకు నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే, ఎఫ్‌సీవీ పొగాకు మార్కెటింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, కొనుగోలు విధానంలో పారదర్శకత పెంచడం, పంట నియంత్రణ వ్యవస్థలో అవసరమైన సంస్కరణలు తీసుకురావడం, రైతులకు మెరుగైన ప్రయోజనాలు కల్పించడం కోసం అన్ని భాగస్వాములతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. రైతుల ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర, ఖరీఫ్ రైతులకు సకాలంలో ఎరువుల సరఫరా జరిగేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.

# బీసీ బిడ్డల కలలకు రెక్కలు!

## *గురుకులాల విస్తరణతో సామాజిక సాధికారతకు కొత్త దిశ*

విద్య అనేది కేవలం వ్యక్తిగత అభివృద్ధికి మాత్రమే కాదు, సామాజిక మార్పుకు కూడా అత్యంత శక్తివంతమైన సాధనం. ఒక కుటుంబాన్ని పేదరికం నుంచి బయటకు తీసుకురావాలన్నా, ఒక వర్గాన్ని సామాజికంగా బలోపేతం చేయాలన్నా, ఒక రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నా విద్యే ప్రధాన ఆయుధం. ముఖ్యంగా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన బీసీ వర్గాలకు చెందిన పిల్లలకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడం అంటే వారి జీవితాల్లో కొత్త ఆశలు చిగురించడం.

ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్తగా పది మహాత్మా జ్యోతిరావు పూలే (ఎంజేపీ) బీసీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం విద్యా రంగంలో ఒక కీలకమైన అడుగుగా చెప్పవచ్చు. ఇప్పటికే ఆరు గురుకులాలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసిన ప్రభుత్వం, ఇప్పుడు మరో పది కొత్త గురుకులాలను ప్రారంభించేందుకు సిద్ధమవడం బీసీ విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం.

### బీసీ బిడ్డ బడి బయట ఉండకూడదు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తరచూ చెప్పే అంశాల్లో విద్య ఒకటి. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి విద్యే ప్రధాన మార్గమని ఆయన విశ్వసిస్తుంటారు. బడి బయట ఏ ఒక్క బీసీ బిడ్డా ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తాజా నిర్ణయాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. విద్య అనేది కేవలం అక్షరాస్యత కోసం కాదు. అది ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. కుటుంబ స్థితిగతులను మార్చుతుంది. తరతరాల పేదరికాన్ని అంతం చేస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లోని సాధారణ కుటుంబాల పిల్లలు కూడా వైద్యులు, ఇంజనీర్లు, అధికారులు, పారిశ్రామికవేత్తలుగా ఎదిగే అవకాశం విద్య ద్వారానే లభిస్తుంది.అందుకే బీసీల విద్య కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సాధారణ పరిపాలనా కార్యక్రమాలుగా కాకుండా సామాజిక న్యాయానికి సంబంధించిన కార్యక్రమాలుగా చూడాల్సిన అవసరం ఉంది.

### గురుకులం.. ఒక విద్యాసంస్థ మాత్రమే కాదు

గురుకులాల్లో చదివిన అనేక మంది విద్యార్థుల జీవితాలను పరిశీలిస్తే ఒక విషయం స్పష్టంగా అర్థమవుతుంది. గురుకులం అనేది కేవలం ఒక పాఠశాల కాదు. అది ఒక జీవితాన్ని మలిచే వేదిక. సాధారణ కుటుంబాల్లో పుట్టిన పిల్లలకు మంచి వసతులు, క్రమశిక్షణతో కూడిన విద్య, పోటీ ప్రపంచానికి అవసరమైన మార్గదర్శకత్వం, ఆత్మవిశ్వాసాన్ని పెంచే వాతావరణం గురుకులాల్లో లభిస్తాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు కూడా జాతీయ స్థాయిలో పోటీ పడే స్థాయికి ఎదగడానికి ఈ వ్యవస్థ దోహదపడుతోంది.

ఒకప్పుడు "మన వల్ల అవుతుందా?" అని సందేహించిన విద్యార్థులు గురుకులాల్లో చదివి ఉన్నత స్థానాలకు చేరుకున్న ఉదాహరణలు అనేకం ఉన్నాయి. అందుకే ఒక కొత్త గురుకులం ఏర్పడటం అంటే ఒక ప్రాంతంలోని వందలాది మంది విద్యార్థులకు కొత్త భవిష్యత్తు ద్వారాలు తెరుచుకోవడమే.

### ఇప్పటికే ఆరు గురుకులాలకు ఉన్నత హోదా

గత కొన్నేళ్లుగా మహాత్మా జ్యోతిరావు పూలే గురుకులాలపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో విశేష ఆదరణ పెరిగింది. ప్రతి సంవత్సరం సీట్ల కోసం పోటీ పెరుగుతుండటం కూడా ఈ విద్యాసంస్థల నాణ్యతకు నిదర్శనం. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఇటీవల ఆరు ఎంజేపీ గురుకుల పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసింది. విజయనగరం జిల్లాలోని కొత్తవలస, నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు, గోలగమూడి, అన్నమయ్య జిల్లాలోని కలికిరి, కడప జిల్లాలోని ఓనిపెంట, శ్రీసత్యసాయి జిల్లాలోని నాసనకోట గురుకులాలను జూనియర్ కళాశాలలుగా మార్చింది. ఇప్పటికే అక్కడ తరగతులు కూడా ప్రారంభమయ్యాయి. దీంతో పదో తరగతి పూర్తిచేసిన బీసీ విద్యార్థులు తమ విద్యను అదే వాతావరణంలో కొనసాగించే అవకాశం పొందుతున్నారు.

### మరో పది గురుకులాలతో విద్య విస్తరణ

తాజాగా రాష్ట్ర కేబినెట్ ఆమోదించిన నిర్ణయం ప్రకారం మరో పది మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలు ఏర్పాటు కానున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో ఎచ్చెర్ల, అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి, పల్నాడు జిల్లాలో మాచర్ల, మార్కాపురం జిల్లాలో గిద్దలూరు, అనంతపురం జిల్లాలో గుంతకల్లు, అన్నమయ్య జిల్లాలో రాయచోటి, కర్నూలు జిల్లాలో పత్తికొండ మరియు మంత్రాలయం, శ్రీ సత్యసాయి జిల్లాలో పెనుకొండ, కదిరి ప్రాంతాల్లో ఈ గురుకులాలు ప్రారంభం కానున్నాయి. ఇందులో ఐదు బాలుర గురుకులాలు, ఐదు బాలికల గురుకులాలు ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలోనే తరగతులు ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టడం విశేషం. ఇది కేవలం కొత్త విద్యాసంస్థల ఏర్పాటు మాత్రమే కాదు. విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానికంగా నాణ్యమైన విద్య అందుబాటులోకి తీసుకురావడం కూడా.

### విద్యతో పాటు ఉపాధికి అవకాశం

ప్రతి కొత్త గురుకులంలో 37 బోధన, బోధనేతర పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంటే మొత్తం 370 ఉద్యోగాలు సృష్టించబడనున్నాయి. విద్యా రంగంలో పెట్టుబడి పెట్టడం వల్ల ద్వంద్వ ప్రయోజనం ఉంటుంది. ఒకవైపు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది. మరోవైపు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. ఉపాధ్యాయులు, పరిపాలనా సిబ్బంది, ఇతర ఉద్యోగుల నియామకాల ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతం లభిస్తుంది.

### బీసీ విద్యకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. హాస్టళ్లలో మౌలిక సదుపాయాల మెరుగుదల, సకాలంలో డైట్ బిల్లుల చెల్లింపు, కాస్మోటిక్ ఛార్జీల విడుదల, సాంకేతిక విద్యకు ప్రాధాన్యం వంటి చర్యలు విద్యార్థులకు మెరుగైన వాతావరణాన్ని కల్పిస్తున్నాయి. ఈ కారణంగానే గతంతో పోలిస్తే బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో తమ పిల్లలను చేర్పించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు. విద్యా ప్రమాణాలు పెరగడం, పరీక్షా ఫలితాల్లో మెరుగైన ప్రతిభ కనబరచడం కూడా ఈ వ్యవస్థపై నమ్మకాన్ని పెంచుతున్నాయి. గత విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో గురుకుల విద్యార్థులు సాధించిన అత్యుత్తమ ఫలితాలు ఈ విషయాన్ని మరింత బలపరుస్తున్నాయి.

### బాలికల సాధికారతకు మరో అడుగు

కొత్తగా ఏర్పడుతున్న పది గురుకులాల్లో ఐదు బాలికల కోసం ప్రత్యేకంగా కేటాయించడం కూడా అభినందించదగ్గ నిర్ణయం. బాలికలకు సురక్షితమైన వసతి, నాణ్యమైన విద్య, పోటీ ప్రపంచానికి అవసరమైన శిక్షణ అందించడంలో ఈ విద్యాసంస్థలు కీలక పాత్ర పోషించనున్నాయి. ఒక బాలిక చదువుకుంటే ఒక కుటుంబం మాత్రమే కాదు, ఒక తరం అభివృద్ధి చెందుతుందనే విషయాన్ని అనేక అధ్యయనాలు నిరూపించాయి. అందుకే బాలికల విద్యలో పెట్టుబడి అంటే సమాజ భవిష్యత్తులో పెట్టుబడి పెట్టడమే.

### భవిష్యత్తు తరాలకు బలమైన పునాది

సమాజంలో అసమానతలను తగ్గించాలంటే అవకాశాల్లో సమానత్వం రావాలి. ఆ అవకాశాలకు మూలం విద్య. పేదరికం, వెనుకబాటుతనం, సామాజిక పరిమితులను అధిగమించే శక్తి విద్యకు మాత్రమే ఉంది. గురుకులాల్లో చదివిన ప్రతి విద్యార్థికి ఒక అనుభవం ఉంటుంది. మంచి విద్యా వాతావరణం ఒక జీవితాన్ని ఎలా మార్చగలదో వారికి తెలుసు. అందుకే కొత్త గురుకులాల ఏర్పాటు నిర్ణయం కేవలం పరిపాలనా ఉత్తర్వు కాదు. అది వేలాది మంది బీసీ విద్యార్థుల కలలకు కొత్త దారిని చూపించే నిర్ణయం.

### గురుకులాల విస్తరణ... భవిష్యత్తుకు బలమైన పునాది

ఒక మంచి విద్యావకాశం లభిస్తే పేదరికం ఓడిపోతుంది. ఒక బిడ్డ చదివితే ఒక కుటుంబం ఎదుగుతుంది. ఒక కుటుంబం ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుంది. ఈ సూత్రాన్ని విశ్వసిస్తూ బీసీల విద్యకు ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం చేపడుతున్న గురుకులాల విస్తరణ కార్యక్రమం భవిష్యత్తు తరాలకు బలమైన పునాదిని వేస్తోంది. ఆరు గురుకులాలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయడం, మరో పది కొత్త గురుకులాలను ఏర్పాటు చేయడం వంటి నిర్ణయాలు బీసీ విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభుత్వ దృష్టిని ప్రతిబింబిస్తున్నాయి. నాణ్యమైన విద్య అందరికీ చేరువ కావాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న ఈ ప్రయత్నాలు రాబోయే రోజుల్లో మరింత ఫలితాలను ఇవ్వాలని ఆశిద్దాం. ఎందుకంటే విద్యలో పెట్టిన ప్రతి రూపాయి ఖర్చు కాదు... అది సమాజ భవిష్యత్తుపై చేసే అత్యంత విలువైన పెట్టుబడి.

కరెంట్ అనాలిసిస్
తెలుసుకుందాం | విశ్లేషిద్దాం | సిద్ధమవుదాం

జమ్ము సాయికల్యాణ్, అనలిస్టు, తెలుగుదేశం పార్టీ నాలెడ్జ్ సెంటర్

# దేశానికే రోల్ మోడల్‌గా 'సంజీవని'



- ఆగస్టు 15 నాటికి రాష్ట్రవ్యాప్తంగా అమలు
- ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రతే సీఎం చంద్రబాబు ధ్యేయం
- ప్రతి ఇంటికీ 104 మొబైల్ మెడికల్ ల్యాబ్ సేవలు.. 42 నుంచి 75 రకాల ఉచిత వైద్య పరీక్షలు
- సంజీవినితో లారీ డ్రైవర్ ప్రాణాలు కాపాడిన ప్రభుత్వం
- గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి

అమరావతి (చైతన్యరథం): ఏపీని ఆనందమయమైన, ఆరోగ్యకరమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. 'స్వర్ణాంధ్ర -2047 లక్ష్యసాధనలో భాగంగా తీసుకొచ్చిన 'సంజీవిని ప్రాజెక్ట్'గురించి వెల్లడించారు. రాష్ట్ర ప్రజలందరికీ ఆరోగ్య భద్రత కల్పించే ధ్యేయంతో విజనరీ పరిపాలనను అందిస్తున్న ఏకైక నాయకుడు మన సీఎం చంద్రబాబు. రాబోయే తరాలకు ఒక అద్భుతమైన ఆంధ్రప్రదేశ్‌ను అందించాలనే గట్టి సంకల్పంతో మన ప్రభుత్వం అడుగులు వేస్తోంది. 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యంగా ముందుకు సాగుతున్న తరుణంలో.. రాష్ట్రంలోని ప్రతి ఇల్లూ 'హ్యాపీ, హెల్దీ, వెల్దీ ఫ్యామిలీ'గా మారాలి. ఆనందకరమైన సమాజం కావాలంటే ముందు అందరూ ఆరోగ్యంగా ఉండాలి. అందుకే ప్రజలెవ్వరూ అనారోగ్యంతో ఆర్థికంగా కుంగిపోకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ హెల్త్ పాలసీలను రూపొందించింది. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను సృష్టించడం కోసం దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఒక అద్భుతమైన సాధనంగా ఈ 'సంజీవిని ప్రాజెక్ట్'ను ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారు.

ఇది ప్రతి కుటుంబానికి ఒక నిజమైన సంజీవినిలా రక్షణగా నిలవబోతోంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఒక్క పౌరుడికి పూర్తి స్థాయి ఆరోగ్య భద్రత లభిస్తుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రతి ఒక్కరి ఇంటి వద్దకే 104 మొబైల్ మెడికల్ ల్యాబ్ వాహనాలు వస్తాయి. వీటి ద్వారా ప్రతి ఒక్కరికీ ఏకంగా 42 నుండి 75 రకాల ఉచిత బ్లడ్ టెస్టులు, ఇతర పరీక్షలు నిర్వహిస్తారు. ముఖ్యంగా ప్రాణాంతకమైన క్యాన్సర్, గుండె, రక్తనాళాల సమస్యలు, బీపీ, షుగర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులను ముందే గుర్తించడం ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశం. రోగాలను మొదటి దశలోనే గుర్తించడం వల్ల కుటుంబాలపై పడే భారీ ఆర్థిక భారాన్ని నివారించవచ్చు. ఒకవేళ ఎవరికైనా సర్జరీలు లేదా ఇతర పెద్ద వైద్య సాయం అవసరమైతే, అక్కడికక్కడే గుర్తించి వారికి తగిన పరిష్కారాలు, ఉచిత వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే మాధవి తెలిపారు.

### అందరికీ నాణ్యమైన వైద్యం

చిత్తూరు, కుప్పం ప్రాంతాల్లో జూలై 2025లో ప్రారంభమైన ఈ 'సంజీవిని' పైలట్ ప్రాజెక్ట్ ద్వారా ఇప్పటికే దాదాపు 19 లక్షల మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎందరినో రోగాల బారిన పడకుండా ముందే కాపాడి, వారి కుటుంబాలపై పడే పెద్ద ఆర్థిక భారాన్ని తప్పించారు. దీర్ఘకాలికంగా తీవ్రమైన షుగర్ వ్యాధితో బాధపడుతూ కనీసం ఆ విషయం కూడా తెలియని ఒక లారీ డ్రైవర్‌ను 'సంజీవిని' ప్రాజెక్ట్ కాపాడింది. ఆయనకు నిర్వహించిన పరీక్షల్లో హెచ్బీఏ1సీ స్థాయి అత్యంత ప్రమాదకరంగా 11.6 (షుగర్ లెవెల్స్ 400 దాటి) ఉన్నట్లు తేలింది. 104 వాహనం ద్వారా ఆయనకు ఉచిత పరీక్షలు చేసి, ఈ పరిస్థితిని గుర్తించి తక్షణమే తగిన వైద్యం అందించారు. దీంతో నేడు ఆయన కోలుకుని, ఆరోగ్యంగా ఉంటూ తన కుటుంబానికి ఆసరాగా నిలిచారు. అలాగే కొందరికి రక్త పరీక్షలు చేసినప్పుడు గుండెకు రక్త సరఫరా చేసే నాళాల్లో పూర్తిగా బ్లాకేజెస్ (అడ్డంకులు) ఉన్నట్లు తేలింది. వీరికి గుండెపోటు వచ్చే ప్రమాదం చాలా ఎక్కువగా ఉందని గుర్తించిన వెంటనే, క్షేత్ర స్థాయి సిబ్బంది అలర్ట్ అయ్యారు. ఈ ప్రాజెక్ట్ కేవలం పరీక్షలకే పరిమితం కాకుండా.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డేటా సెంటర్స్, డిజిటల్ మానిటరింగ్ వంటి అధునాతన సాంకేతికతను వాడుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాల్లోనే ఉన్న రోగులకు నేరుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిపుణులైన డాక్టర్లతో కనెక్ట్ చేసి, అక్కడికక్కడే రోగ నిర్ధారణ చేసి, వాడాల్సిన మందులను సూచించేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఒకవేళ రోగికి సర్జరీ వంటి పెద్ద చికిత్సలు అవసరమైతే, నేరుగా ప్రభుత్వ బీమా సదుపాయాన్ని (ఆయుష్మాన్ భారత్) వర్తింపజేస్తూ ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందేలా 'సంజీవిని' ప్రాజెక్ట్ అండగా నిలుస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యాన్ని అందిస్తూ, ఆరోగ్యకరమైన సమాజాన్ని స్థాపించడమే ధ్యేయంగా మన ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం బాధ్యతాయుతంగా ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు.

### పేదల ఆరోగ్యానికి రక్షణ

పేద, మధ్యతరగతి కుటుంబాలపై వైద్య ఖర్చుల భారం పడకూడదనేదే మన ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం. అందుకే ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా ఏకంగా రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్య సహాయాన్ని అందిస్తున్నాం. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరినీ లింక్ అప్ చేస్తూ ప్రభుత్వమే డిజిటల్ హెల్త్ కార్డ్‌లను అందజేస్తుంది. ఏదైనా ఆరోగ్య సమస్య వచ్చినప్పుడు ఆర్థిక ఇబ్బందుల వల్ల ఎవరూ వెనకడుగు వేయకూడదనే ఈ రక్షణ కవచాన్ని ఏర్పాటు చేశాం. ప్రజల ఆరోగ్యాన్ని డిజిటలైజ్ చేసే లక్ష్యంతో తీసుకొచ్చిన 'సంజీవిని ప్రాజెక్ట్' ఇప్పటికే రెండు ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభమై అద్భుతమైన విజయాన్ని సాధించింది. అక్కడ ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి, ఈ ఆగస్టు 15 నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల్లో దీనిని పూర్తిగా అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం సంకల్పించింది. మీ మీ ప్రాంతాలకు 104 మొబైల్ మెడికల్ వాహనాలు వచ్చినప్పుడు ప్రజలందరూ బాధ్యతగా ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. కేవలం పరీక్షలు చేసి, ఏదో సమస్య ఉందని వదిలేసే పద్ధతి ఇకపై ఉండదు. పరీక్షలు చేసినప్పటి నుంచి... ఆ జబ్బు పూర్తిగా నయమయ్యేంత వరకు ప్రభుత్వం మీ వెన్నంటే ఉంటుంది. నిష్ణాతులైన డాక్టర్లతో కౌన్సిలింగ్ ఇప్పించడమే కాకుండా, మీకు కావలసిన మందులన్నింటినీ పూర్తిగా ఉచితంగా అందిస్తాం. సంజీవిని ప్రాజెక్ట్ ద్వారా ప్రతి ఒక్కరి ఆరోగ్య సమాచారాన్ని (హెల్త్ ఫైల్) ప్రభుత్వం డిజిటలైజ్ చేస్తుంది. ఏబీహెచ్ఏ (ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్) రూపంలో మీ ఆరోగ్య వివరాలన్నీ ఆన్‌లైన్‌లో రికార్డ్ అయి ఉంటాయి. దీనివల్ల భవిష్యత్తులో మీరు ఏ ఆసుపత్రికి వెళ్లినా మీ పాత రిపోర్టులు వెతుక్కోవాల్సిన పని లేకుండా, ఈ డిజిటల్ రికార్డ్స్ ద్వారా డాక్టర్లు మీకు త్వరగా, మెరుగైన వైద్యం అందించడానికి అద్భుతంగా ఉపయోగపడతాయని ఎమ్మెల్యే మాధవి తెలిపారు.

ఈరోజు సమాజంలో ఎంతోమందిని శారీరకంగా, ఆర్థికంగా కుంగిపోయేలా చేస్తున్న ప్రధాన సమస్య క్యాన్సర్. ఇలాంటి ప్రమాదకరమైన జబ్బుల బారిన పడిన వారికి 'సంజీవిని ప్రాజెక్ట్' ఒక అద్భుతమైన అవకాశం. కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఎంతో ఖరీదైన స్క్రీనింగ్ టెస్టులను, సాధారణ ప్రజలపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా ఉచితంగా అందిస్తున్నాం. దీనివల్ల క్యాన్సర్ లాంటి వ్యాధులను ముందే గుర్తించి (స్క్రీనింగ్ టెస్టుల ద్వారా) ప్రాణాలను కాపాడుకునే వీలుంటుంది. ప్రజలంతా ఈ సదుపాయాన్ని వాడుకోవాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 108 అత్యవసర వైద్యసేవలను పూర్తిగా మెరుగుపరిచాం. గత ప్రభుత్వంలో ప్రమాదం జరిగితే అంబులెన్స్ రావడానికి గంటల సమయం పట్టేది, ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. దాదాపు 300కు పైగా అత్యాధునిక 108 వాహనాలను కొత్తగా అందుబాటులోకి తెచ్చాం. ఇప్పుడు ఎక్కడైనా ప్రమాదం జరిగితే.. సమాచారం అందిన క్షణాల్లోనే 108 వాహనం స్పాట్‌కు చేరుకుని ప్రాణాలు కాపాడుతోంది. సాధారణ రాజకీయ నాయకులు కేవలం వచ్చే ఎన్నికల గురించే ఆలోచిస్తారు. కానీ నిజమైన విజనరీ లీడర్ మాత్రమే రాబోయే తరం గురించి ఆలోచిస్తారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేవలం ఆరోగ్య సమస్య వచ్చినప్పుడు సహాయం చేయడం లేదా సీఎంఆర్ఎఫ్ నిధులు ఇవ్వడమే కాకుండా... భావితరాలకు ఒక సురక్షితమైన, ఆరోగ్యకరమైన భవిష్యత్తును ఇవ్వాలని ఆలోచించారు. అందుకే దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఈ విప్లవాత్మక ప్రాజెక్టును తెచ్చారు. ఇలాంటి నాయకుడి పాలనలో ఉండటం రాష్ట్ర ప్రజల అదృష్టం. ఎంతో ఖర్చుతో కూడుకున్న ఈ 'సంజీవిని ప్రాజెక్ట్'ను ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'గేట్స్ ఫౌండేషన్' ఆర్థిక, సాంకేతిక సహాయ సహకారాలతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోంది. ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని తెచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, అలాగే ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కి రాష్ట్ర ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. రాబోయే ఆగస్టు 15 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ డిజిటలైజ్ అవ్వాలి. ప్రతి ఒక్క పౌరుడికి సొంతంగా 'డిజిటల్ హెల్త్ అకౌంట్' ఉండి తీరాలి. మన కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి, ఆరోగ్యం, ఆనందం కోసమే పని చేస్తుందని చెప్పడానికి నేను ఎంతో గర్విస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# మనుగడ కోసం జగన్ కుల రాజకీయాలు!

రాజకీయ అస్తిత్వం కోసం కుల రాజకీయాన్ని ఆశ్రయించడం నిజంగా ప్రజా ప్రయోజనాల కోసమా? లేక రాజకీయ పునరాగమనానికి ఎంచుకున్న వ్యూహమా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారం కోల్పోయిన తర్వాత ఏ రాజకీయ పార్టీ అయినా ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రజలు ఎందుకు తిరస్కరించారో విశ్లేషించుకోవడం, విధానాలను సరిదిద్దుకోవడం సహజమైన ప్రక్రియ.కానీ ఆ మార్గాన్ని ఎంచుకోవడానికి బదులు రాజకీయ చర్చలను కులాల చుట్టూ తిప్పే ప్రయత్నం చెయ్యడం సిగ్గుచేటు. ప్రజలు అభివృద్ధి, పారదర్శక పాలన, ఉపాధి, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలపై దృష్టి పెట్టిన సమయంలో, రాజకీయ వేదికపై మళ్లీ కుల రాజకీయాలు చెయ్యడం ఎంతవరకు సమంజసం?అంటున్నారు ప్రజలు. ఒక నాయకుడి రాజకీయ భవిష్యత్తు కుల సమీకరణాలపై కాకుండా, ప్రజల విశ్వాసం, పాలనా సామర్థ్యం, అభివృద్ధి, సంక్షేమం, విశ్వసనీయతలపై ఆధారపడి ఉంటుంది. కానీ కులం పేరుతో మనుషులను విడదీసే అనాగరిక సిద్ధాంతంతో మనుగడ కోసం కుల రాజకీయాల ఎక్కువగా ఆధారపడుతున్నారు జగన్ రెడ్డి. మానవ నాగరికత పరిపరి విధాలా వికాసం చెందుతున్నప్పటికీ, రాజకీయ లబ్ది కోసం ఆయన ఆటవిక ఆలోచనలతో కులాల మధ్య చిచ్చు పెట్టి రాజ్యం ఏలాలి అనుకోవడం జగన్‌రెడ్డి జాడ్యం అని చెప్పాలి.కుల పరమైన విషపూరిత భావాలు కలిగిన వైసిపి వంటి పార్టీలను చట్ట పరిధిలోకి తెచ్చి, జవాబుదారీతనం ఏర్పరచకుంటే ఎప్పటికైనా దేశానికి ప్రమాదకరంగా మారే అవకాశం వుంది. జగన్ అత్యంత ప్రమాదకరమైన వైఖరి అవలంభిస్తున్నారు. ఈ విష సంస్కృతి వల్ల, అభివృద్ధి, ప్రజా సమస్యలు, ఉపాధి, విద్య వంటి అంశాలు పక్కకు పోయి, కుల గర్వం, అశాంతి రాజ్యమేలుతాయి. ఒక మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి, తిరిగి తన అధికారం కోసం రాష్ట్ర సామాజిక వాతావరణాన్ని బలిపెట్టడం ఎంతవరకు సమంజసం?రాజకీయాలు ప్రజలకు మేలు చెయ్యాలి.సమస్యలకు పరిష్కారం చూపాలి. కానీ,కులాల మధ్య కుల ద్వేషాన్ని పెంచి రాజకీయ మనుగడ సాగించుకోవాలని చూడటం అనాగరికం.బ్రిటిష్ వారి 'విభజించి పాలించు' సూత్రాన్ని జగన్ తన రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారు. ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక, ప్రజలు ఏకతాటిపైకి రాకుండా కులాల వారీగా చీల్చడమే తన ఉనికికి మార్గమని ఆయన నమ్ముతున్నట్లు కనిపిస్తోంది. ఒకప్పుడు పాలకులు సమాజాన్ని కలపడానికి ప్రయత్నిస్తే, నేడు జగన్ నాయకత్వంలోని ప్రతిపక్షం కులాల కుంపటిని రాజేసి, అందులో చలి కాచుకోవాలని చూడటం దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట.

### ప్రతిపక్షంలో ప్రజా సమస్యలపై పోరాడటం ప్రజాస్వామ్య లక్షణం!

రాజకీయాల్లో గెలుపోటములు సహజం.అధికారం కోల్పోయినప్పుడు ప్రతిపక్షం తన వైఫల్యాలను సమీక్షించుకుని, ప్రజా సమస్యలపై పోరాడాలి. మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అనుసరిస్తున్న ప్రస్తుత మార్గం మాత్రం సామాజిక విధ్వంసక కుట్ర అని చెప్పక తప్పదు. ప్రతి అంశాన్ని కులాల వారీగా విడగొట్టి, సమాజంలో అగాధాలు సృష్టించడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని ఆయన చేస్తున్న ప్రయత్నా లు రాష్ట్ర ప్రశాంతతకే ప్రమాదం.ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని, అది ఎంతటి ప్రజాహితమైనదైనా సరే, జగన్ తన వికృత, వికార మీడియా ద్వారా కుల కోణంలోకి మళ్లించడం పరిపాటిగా మారింది. సమా జంలోని బలహీన వర్గాల అభివృద్ధిని కోరుకోవాల్సింది పోయి, అమలు చేస్తున్న వారు ఏ కులం? లబ్ధి పొందుతున్నది ఏ కులం? అనేవిషపూరిత ప్రచారంతో ప్రజలను రెచ్చగొడుతున్నారు. ఇది రాష్ట్రంలో ఒక విధమైన అభద్రతా భావాన్ని, కుల వైషమ్యాలను నిత్యం రగిలించడమే అవుతుంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజాసమస్యలపై పోరాడటం ప్రజాస్వామ్య లక్షణం. కానీ జగన్‌రెడ్డి అనుసరిస్తున్న వ్యూహం కేవలం పాలనా వైఫల్యాలను ఎత్తిచూపడానికే కాకుండా, నిర్దిష్ట కులాలను లక్ష్యంగా చేసుకుని సమాజంలో కులాలమధ్య వైషమ్యాలను ప్రేరేపించడం ద్వారా ఓటు బ్యాంకును ఏకీకృతం చేసుకోవడం ఒక వ్యూహంగా కనిపిస్తోంది.

### ప్రజల్లో కోల్పోయిన విశ్వాసాన్ని పొందడానికి ఆత్మపరిశీలన అవసరం!

రాష్ట్ర రాజకీయాలను శాసించిన నాయకుడు, నేడు తన మనుగడను కాపాడుకోవాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. వైసీపీ ఎదుర్కొంటున్న సవాలు కేవలం ఓటమి కాదు.పార్టీ శ్రేణుల్లో నమ్మకాన్ని నిలబెట్టడం, నాయకత్వంపై విశ్వాసాన్ని కొనసాగించడం అనే ప్రశ్న కూడా తలెత్తుతోంది. ప్రజలు ప్రతిపక్షానికి కూడా ఒక బాధ్యతను అప్పగిస్తారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, ప్రత్యామ్నాయ విధానాలను ప్రతిపాదించడం, ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక సలహా ఇవ్వడం ప్రతిపక్ష ధర్మం. కానీ కేవలం కుల రాజకీయాలతో, విమర్శలతో, అసత్యాలతో రాజకీయ పునరాగమనం సాధ్యం కాదు. ప్రజల్లో కోల్పోయిన విశ్వాసాన్ని తిరిగి గెలుచుకోవడానికి ఆత్మపరిశీలన అవసరం. జగన్ మోహన్ రెడ్డి అనుసరిస్తున్న తీరు చూస్తే ఆయన అస్తిత్వ పోరాటం దాటి, ఒక విధమైన అనిశ్చిత ధోరణిలోకి వెళుతున్నారు. రాష్ట్రంలో ఏ చిన్న ఘటన జరిగినా కులం కార్డుతో రచ్చ చేసి తద్వారా కూటమి ప్రభుత్వం కాపుల్లో వ్యతిరేకత పెంచాలని చూస్తున్నారు జగన్‌రెడ్డి.

### విషపూరిత రాజకీయ పంథాను మార్చుకోవాలి!

ఎన్నికల్లో ఎదురైన ఓటమి నుంచి బయటపడేందుకు ప్రజల తీర్పును వినయంగా అంగీకరించి, లోపాలను సరిదిద్దుకోవలసింది పోయి. కులాలను, భావోద్వేగాలను రెచ్చగొట్టే రాజకీయాలు చేస్తే అది తాత్కాలిక రాజకీయ ప్రయోజనం ఇవ్వొచ్చేమో గానీ, దీర్ఘకాలంలో ప్రజాస్వామ్యానికీ, సామాజిక సామరస్యానికీ మేలు చేయదు.. జగన్‌రెడ్డి తన విషపూరిత రాజకీయ పంథాను ఇప్పటికైనా మార్చుకోకపోతే, చరిత్ర ఆయనను ఒక రాజకీయ నేతగా కాకుండా, సమాజంలో చిచ్చు పెట్టే నాయకుడుగా గుర్తు పెట్టుకొంటుంది. చివరికి ప్రజల తీర్పు కులాల ఆధారంగా కాకుండా, పనితీరు మరియు ప్రజాహితం ఆధారంగానే ఉంటుందనే విషయాన్ని జగన్‌రెడ్డి గుర్తుంచుకోవాలి.

- నీరుకొండ ప్రసాద్

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఆమదాలవలసలో ప్రజాదర్బార్



ఆమదాలవలస (చైతన్యరథం): ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని ఆమదాలవలస మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ తమ్మినేని గీత విద్యాసాగర్ అన్నారు. శుక్రవారం ఆమదాలవలసలో స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే రవికుమార్ ఆదేశాల మేరకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు తమ వినతులను దరఖాస్తు రూపంలో అందజేశారు. వారి సమస్యలు ఎమ్మెల్యే కూన రవికుమార్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పి.వి. కె రాజు, తమ్మినేని శ్రీను, మగాళ్ల మురళి పలువురు నాయకులున్నారు.

## విశాఖలో పీజీఆర్ఎస్ చేపట్టిన ఎమ్మెల్యే గంటా... వినతులు స్వీకరణ



విశాఖపట్నం: ప్రతి శుక్రవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించి వారి సమస్యలకు పరిష్కారానికి కృషి చేస్తానని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఎమ్మెల్యే స్వయంగా పలువురి నుంచి వినతులు స్వీకరించి వాటి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

**జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే గంటా**

జాబ్ మేళాలతో యువతకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే గంటా పేర్కొన్నారు. ఈనెల 30న పీఎం పాలెం సాంకేతిక ఇంజనీరింగ్ కాలేజీలో జరిగే భీమిలి మెగా జాబ్ మేళా 2026లో వివిధ రంగాలకు చెందిన 70కి పైగా పేరొందిన కంపెనీలు హాజరవుతాయని తెలిపారు. ఉద్యోగ అవకాశం కల్పిస్తున్న విషయం గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని పార్టీ శ్రేణుల్ని కోరారు. ఎంవీపీ కాలనీ క్యాంప్ ఆఫీస్లో శుక్రవారం పార్టీ నాయకులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. నియోజకవర్గంలోని 361 బూత్ కమిటీలు క్రియాశీలంగా పనిచేయాలని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక, ముఖ్య నాయకులతో పార్టీ సమావేశం విధిగా నిర్వహిస్తామని వెల్లడించారు.

## పెడితల్లి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



విజయనగరం (చైతన్యరథం): విజయనగరం పైడితల్లి అమ్మవారిని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజును ఆయన నివాసంలో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. సీఎం చంద్రబాబు పాలనలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని, ఉత్తరాంధ్ర జిల్లాల్లో పారిశ్రామిక అభివృద్ధి వేగంగా జరుగుతుందని ఆయనకు వివరించారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున, అభిమానులు అశోక్ గజపతిరాజుకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## భారతీయ సంస్కృతికి వేదాలు పునాది వంటివి : ఎమ్మెల్యే మండలి



ఘంటసాల (చైతన్యరథం): భారతీయ సంస్కృతికి వేదాలు పునాది వంటివని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం తాడేపల్లిలో మలయాళస్వామి ఆశ్రమంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రుతి భారతి వేద పాఠశాలను ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్, భారతీయ సంస్కృత యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య గుళ్లపల్లి శ్రీరామకృష్ణ, ఏర్పేడు వ్యాసాశ్రమ పీఠాధిపతి పరిపూర్ణానందగిరి స్వామీజీ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా.. ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ.. దివి ప్రాంతంలో తాడేపల్లిలో వేద పాఠశాలను ఏర్పాటు చేయటంలో కీలకపాత్ర వహించిన ఎన్ఆర్ఐ మూల్పూరి వెంకటరావు- సావిత్రి దంపతులను అభినందించారు. అతిథులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ తెలుగు కవి, సినీగేయ రచయిత జొన్నవిత్తుల రామలింగశాస్త్రి, అసంగానందగిరి స్వామీజీ, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, ఏపీ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలరావు, తెలుగు సహస్రావధాని పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మేడపాడులో ఉపాధి హామీ శ్రామికుల శ్రమకు గౌరవం

**●14 కిలోమీటర్లు సైకిల్ తొక్కిన మంత్రి నిమ్మల... మహిళలకు చీరలు అందజేత**



పాలకొల్లు (చైతన్యరథం): పేదల సేవే లక్ష్యంగా ఉపాధి హామీ శ్రామికుల శ్రమను గుర్తించి వారికి గౌరవం కలిగేలా మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో యలమంచిలి మండలం మేడపాడు గ్రామంలో భోజనాలను ఏర్పాటు చేశారు. వేసవిలో మండుటెండలో కష్టపడి పనిచేసిన శ్రామికులకు ప్రతిరోజు చల్లటి మజ్జిగ అందించాలని మంత్రి రామానాయుడు ఇచ్చిన పిలుపును అందుకొని దాతల సహకారంతో దాదాపు రెండు నెలలకు పైగా అందజేశారు. పని ముగింపు సందర్భంగా అన్ని గ్రామాల్లో పిక్నిక్ మాదిరిగా అందరికీ భోజనాలు ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఏర్పాటు చేసిన భోజనాలు కార్యక్రమంలో మంత్రి నిమ్మల పాల్గొని స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా శ్రామికులతో కలసి కొంతసేపు సమయం గడిపిన మంత్రి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. లక్కీ డ్రా ద్వారా మహిళా శ్రామికులకు చీరలు పంపిణీ చేసి ఆనందాన్ని పంచారు. ఆయన పాలకొల్లులోని ఇంటి నుంచి సైకిల్పై బయల్దేరి మేడపాడు వెళ్లి తిరిగి ఇంటికి 14 కిలోమీటర్లు మండుటెండలో సైకిల్ తొక్కుతూ చేరుకున్నారు. దారి పొడవునా కలిసిన ప్రజలను పలకరిస్తూ, యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ... ఎవరైనా సమస్యను తెలిపితే సావధానంగా ఆలకిస్తూ అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పరిష్కార దిశగా చర్యలు తీసుకున్నారు. కొందరు వైద్యం నిమిత్తం తెలపగా ఆసుపత్రికి ఫోన్ చేసి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. దారిలో కనిపించిన విద్యార్థులను ఆప్యాయంగా పలకరించారు.

## పిచ్చికుక్క కరిచిన బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలి

**●వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఆదేశించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



టెక్కలి (చైతన్యరథం): టెక్కలి పట్టణంలో వీధికుక్క దాడి చేసి పాతిక మందిని గాయపరిచిన ఘటనపై రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అత్యంత వేగంగా స్పందించారు. విషయం తెలిసిన వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా నేరుగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఆర్డీఓ కృష్ణమూర్తిలతో ఫోన్లో ప్రత్యేకంగా మాట్లాడి యంత్రాంగాన్ని పరుగులు పెట్టించారు. బాధితులందరికీ ప్రభుత్వం తరపున పూర్తి ఉచితంగా, అత్యంత మెరుగైన వైద్య సహాయం అందేలా చూడాలని, ఆసుపత్రిలో యాంటీ-రేబీస్ వ్యాక్సిన్లు, అవసరమైన మందులను తక్షణమే అందుబాటులో ఉంచాలని అధికారులను స్వయంగా పురమాయించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేలా ప్రత్యేక వైద్య బృందాలను రంగంలోకి దించి, తానే స్వయంగా పరిస్థితిని పర్యవేక్షిస్తానని మంత్రి స్పష్టం చేశారు. అదే సమయంలో నియోజకవర్గంలో వీధి కుక్కల బెడదపై మంత్రి అచ్చెన్నాయుడు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్, పంచాయతీ, పశు సంవర్ధక శాఖ అధికారులు సమన్వయంతో తక్షణమే రంగంలోకి దిగి కుక్కల నియంత్రణకు, వ్యాక్సినేషన్కు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల ప్రాణాల రక్షణే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతని, బాధితుల కుటుంబాలకు తాను అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ విషయంలో అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని, తక్షణమే క్షేత్రస్థాయిలో చర్యలు ప్రారంభం కావాలని మంత్రి గట్టి హెచ్చరికలు జారీ చేశారు.

## మాదకద్రవ్యాలను విడిచిపెట్టాలి... అనకాపల్లిలో ర్యాలీ

అనకాపల్లి (చైతన్యరథం): మాదక ద్రవ్యాలకు విడిచిపెట్టి ఆరోగ్యంగా జీవించాలని అనకాపల్లి డీఎస్పీ శ్రావణి అన్నారు. శుక్రవారం మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీస్ సిబ్బంది విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ చేపట్టారు. డీఎస్పీ శ్రావణి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రజలు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కశింకోట సీఐ స్వామి నాయుడు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంపీ కలిశెట్టి కృషి



విజయనగరం (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు శుక్రవారం జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం శాసనసభ్యురాలు అదితి విజయలక్ష్మి గజపతిరాజుతో కలిసి విజయనగరం టీడీపీ కార్యాలయం అశోక్ బంగ్లాలో జరిగిన పబ్లిక్ గ్రీవెన్స్లో పాల్గొన్నారు. ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి తక్షణ పరిష్కారం కొరకై సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. అనంతరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ... ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ఈరోజు వచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులు వాటిని ఒకటి రెండు వారాలు గడువులో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

## ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే కోళ్ల లలిత



ఎస్కోట (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యతగా శుక్రవారం ఎల్.కోట క్యాంప్ కార్యాలయంలో 'ప్రజా దర్బార్' నిర్వహించి, ప్రజల నుండి స్వయంగా 122 వినతులను ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి స్వీకరించారు. పెన్షన్లకు సంబంధించి 110, రెవెన్యూ శాఖకు 4, విద్యుత్ శాఖకు 2, అలాగే ఇతర శాఖలకు చెందిన 6 అర్జీలు రాగా, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తూ, నియోజకవర్గ ప్రజలందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమం కోసం మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

## కులాల మధ్య చిచ్చు పెట్టడమే జగన్మోహన్‌రెడ్డి ప్రధాన లక్ష్యం : మాజీ ఎమ్మెల్యే వర్మ

**●కాపులు ఏమైనా లబ్ధి పొందారంటే అది చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో మాత్రమే**



కాకినాడ (చైతన్యరథం): ప్రశాంతంగా ఉన్న రాష్ట్రాన్ని ఏ విధంగా ఇబ్బంది పెట్టి నేను ఇంకా ఉన్నాను అని చెప్పుకోవడమే జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం అని మాజీ ఎమ్మెల్యే ఎస్వీ.ఎస్.ఎన్. వర్మ అన్నారు. కూటమి 15 సంవత్సరాలు పాటు కలిసుంటుందని అక్కసుతో మాత్రమే జగన్మోహన్ రెడ్డి ఎలాగైనా రాష్ట్రాన్ని ఏదో విధంగా ప్రజలను ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా ఉన్నారని దానికి ఎంతకైనా తెగిస్తారని దానికి నిదర్శనమే ప్రస్తుతం రాష్ట్రంలో కాపుల మధ్య విభేదాలు సృష్టించడమే దీనికి ఉదాహరణ అని పేర్కొన్నారు. దళిత యువకుడు సుబ్రహ్మణ్యాన్ని చంపినప్పుడు కనీసం పలకరించని జగన్మోహన్‌రెడ్డి కూడా చంద్రబాబునాయుడుని విమర్శించడం విడ్డూరంగా ఉందని వర్మ ఎద్దేవా చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండడం జగన్‌కు గాని వైసీపీ నాయకులు కానీ అసలు ఇష్టం లేదని ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులు బట్టి ప్రజలందరూ తెలుసుకుంటున్నారని అన్నారు. ఓ పక్క రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఈ అభివృద్ధి అంతా ఇలా చేసుకుంటూ పోతే తమకు ఎక్కడ మనుగడ లేకుండా పోతుందో అని ఒకపక్క భయం మరోపక్క కూటమి నాయకులు అందరూ ఏకతాటిపై ఉండి కనీసం ఇంకొక రెండు పర్యాయాలు ప్రభుత్వం ఏర్పాటు చేసే విధంగా ఉన్నారని ఆయనకు బలమైన నమ్మకం ఆ నమ్మకంతోనే ఎలాగైనా రాష్ట్రంలో అల జడులు సృష్టించి తాను ఏదో విధంగా వార్తల్లో ఉండాలని ప్రధాన లక్ష్యంతో జగన్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని చెప్పారు. మొన్న కృష్ణలంకలో జరిగిన సాయికృష్ణ ఉదంతంలో కూడా జగన్మోహన్ రెడ్డి ఎప్పుడు స్పందించిన విధంగా స్పందించి ప్రభుత్వంపై బురద జల్లాలని ఉద్దేశంతో హుటాహుటిని బెంగళూరు నుంచి బయలుదేరి రావడం కూడా తమకు అనుమానంగా ఉందని దీనిపై ప్రభుత్వం సిట్టు ఏర్పాటు చేసిందని త్వరలోనే సిట్ నిజాలు బయటకు వస్తాయని వర్మ అన్నారు.

**కాపులు ఏమైనా లబ్ధి పొందారంటే అది చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో మాత్రమే**

ఈ రాష్ట్రంలో ప్రజలకు ఎక్కడ ఏ ఆపద వచ్చినా నేనున్నాను అంటూ ముందుకు వస్తున్న చంద్రబాబునాయుడును చూసి వైసీపీ నాయకులు కూడా కంటిమీద కునుకు లేకుండా పోయిందని కాపులకు తాను ఏమీ చేయలేనని చెప్పిన జగన్మోహన్‌రెడ్డికి ఆ పార్టీలో ఉన్న కాపులంతా కొమ్ము కాయడం విడ్డూరంగా ఉందని, కాపులకు ఏదైనా మంచి జరిగిందన్న ఎంతోకొంత అభివృద్ధి చెందారని, గతంలో ప్రస్తుతం ఒక్క చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో తప్ప మరెవరూ చేయలేదన్నారు. మాట్లాడితే కులాల రాజకీయం తప్ప వేరేది ఏమి లేకుండా చేయడం చాలా బాధాకరమని రాష్ట్రమంటే ఒక కులం కాదని అన్ని కులాల వారు ఉంటారని వర్మ జగన్మోహన్‌రెడ్డికి హితవు పలికారు. అలాగే మాజీ ఎమ్మెల్యే వంగ గీత తనపై విమర్శలు చేస్తుందని ఆవిడ పిఠాపురంలోనే పుట్టానని పిఠాపురంలోనే మరణిస్తానని అనడం తానేదో స్థానికుడు కాదనే రీతిలో ఉందని తాను మెట్ట ప్రాంతంలోనే పుట్టానని ఈ మట్టిలోనే కలుస్తానని గీత పిఠాపురంలో పుట్టలేదని కోనసీమ ప్రాంతంలో పుట్టిందని వర్మ ఎద్దేవా చేశారు.

## తూరంగి పంచాయతీలో ఎన్నికల ప్రత్యేక కార్యక్రమం



కాకినాడ (చైతన్యరథం): కాకినాడ రూరల్ నియోజకవర్గ పరిధిలోని వలసపాకల పంచాయతీలో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ కో ఆర్డినేటర్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వలసపాకల పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిలు, సూపర్వైజర్లు, బిఎల్‌ఓలు, టీడీపీ పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి త్వరితగతిన పురోగతి సాధించాలని అన్నారు. అనంతరం గ్రామంలోని దీూలు, పార్టీ కార్యకర్తలు, క్లస్టర్ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లుతో మాజీ ఎమ్మెల్యే టీడీపీ కో ఆర్డినేటర్ పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు పాల్గొని ఇంటింటికి వెళ్లి Enumeration Formsను ప్రజలకు అందజేశారు. అలాగే ఇప్పటికే పూర్తి చేసిన ఫారాలను సేకరించి, ఓటరు నమోదు మరియు ఓటరు జాబితా సవరణ కార్యక్రమాలను వేగవంతం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కో ఆర్డినేటర్ పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తిలు మాట్లాడుతూ... ప్రతి అర్హత కలిగిన వ్యక్తి ఓటరుగా నమోదు కావడానికి క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి, ఫారాల పంపిణీ మరియు సేకరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ప్రజాదర్బార్ : ఎమ్మెల్యే బండారు



కొత్తపేట (చైతన్యరథం): ప్రజల సమస్యలపై స్పందిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులకు చేరేలా కృషి చేయడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం కొత్తపేట ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఎమ్మెల్యే బండారు స్వయంగా ప్రజలతో మమేకమై వారి వద్ద నుంచి వినతులు, అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం 16 వినతులు వచ్చాయి. గ్రామ స్థాయిలో సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ ఉపయోగపడుతుందన్నారు.

## ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



ప్రత్తిపాడు (చైతన్యరథం): ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్‌కు నియోజకవర్గంలోని నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై, తమ సమస్యలు, ఇబ్బందులను శాసనసభ్యుల వారి దృష్టికి తీసుకువచ్చారు. బాధితులు తమ సమస్యలను వినతి పత్రాల రూపంలో అందజేయగా, ఆమె ప్రతి ఒక్కరి సమస్యను ఓర్పుతో శ్రద్ధగా విని, సంబంధిత అధికారులతో వెంటనే ఫోన్ ద్వారా మాట్లాడి అధిక శాతం సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. తక్షణ పరిష్కారం సాధ్యం కాని కొన్ని సమస్యల విషయంలో కూడా ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## రైతుల దశాబ్దాల కాలం నాటి సమస్యకు ఎంపీ సానా సతీష్ పరిష్కారం



కాకినాడ (చైతన్యరథం): రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌బాబు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కరప మండలం, కరప గ్రామానికి చెందిన రైతులు తమ దశాబ్దాల సమస్య పరిష్కారం కోసం వినతి పత్రం అందజేశారు. గ్రామ పరిధిలో దాదాపు 300 ఎకరాలకు పైగా ఉన్న ఆయకట్టు భూములకు వెళ్లేందుకు సరైన వంతెన లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పంటల సాగుతో పాటు కోత అనంతరం పంటను, గడ్డిని గ్రామానికి తరలించేందుకు నేరుగా అర కిలోమీటరు దూరంలో పూర్తయ్యే ప్రయాణం కోసం ప్రస్తుతం చుట్టుపక్కల గ్రామాల మీదుగా 5 నుంచి 6 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల రవాణా వ్యయాలు విపరీతంగా పెరిగి తమపై ఆర్థిక భారం పడుతోందన్నారు. ఈ సమస్యను ఇప్పటికే స్థానిక శాసనసభ్యులు పంతం నానాజీ దృష్టికి తీసుకెళ్లగా, ఇరిగేషన్ శాఖ ద్వారా అంచనాలు సిద్ధమైనప్పటికీ నిధుల కొరత కారణంగా పనులు ముందుకు సాగలేదని రైతులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందనే ఆశతో ఎంపీ సానా సతీష్‌బాబు కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో స్థానిక రైతులు లక్ష్మణ్ మూర్తిని కలిసి సమస్యను వివరించి వినతి పత్రం అందజేశారు. ఈ అంశాన్ని త్వరలోనే ఎంపీ సానా సతీష్‌బాబు దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని గ్రీవెన్స్ సెల్‌లోని కూటమి నాయకులు రైతులకు హామీ ఇచ్చారు.

## ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణకు కూటమి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోంది

**●నగరంలోని 42 వార్డులలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ**

**●ఓటర్లకు అవగాహన కల్పించేందుకు వార్డులో ఇంటింటికీ కుడుపూడి సత్తిబాబు**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తోందని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు తెలిపారు. శుక్రవారం ఉదయం రాజమహేంద్రవరం నగరంలోని స్థానిక 3వ వార్డు పరిధిలోని 127, 128, 129, 130, 131 బూత్‌లలో విస్తృతంగా పర్యటించారు. ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను కోరారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని, వివరాల్లో మార్పులు లేదా సవరణలు ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. సంబంధిత అప్లికేషన్ ఫారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ఎన్నికల సంబంధిత అధికారులు, బూత్ లెవల్ అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నారు. నగరంలోని అన్ని 42 వార్డుల్లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. అర్హత ఉన్న ఒక్క ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ క్యాడర్‌కు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో ప్రతి అర్హుడూ భాగస్వామి కావాలన్నారు. ప్రజలకు పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటర్ల జాబితాను అందించడం కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత అని, ఎన్నికల సంఘం చేపడుతున్న ఈ కార్యక్రమానికి ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని ఆయన కోరారు.

## ద్రాక్షారామం అగ్నిప్రమాద బాధితులకు అండగా ఎంపీ సానా సతీష్‌బాబు

కాకినాడ (చైతన్యరథం): డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గంలోని ద్రాక్షారామంలో జూన్ 25 అర్ధరాత్రి చోటుచేసుకున్న భారీ అగ్నిప్రమాద ఘటనపై రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ అగ్నిప్రమాదంలో సుమారు 48 దుకాణాలు అగ్నికి ఆహుతి కావడంతో పలువురు వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారని తెలిసి దిగ్భ్రాంతి చెందారు. అగ్నిప్రమాద బాధిత వ్యాపారులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఎంపీ సానా సతీష్ బాబు తమ స్వచ్ఛంద సంస్థ సానా సతీష్ బాబు ఫౌండేషన్ తరపున రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ద్రాక్షారామం మార్కెట్ పునర్నిర్మాణం, బాధిత వ్యాపారుల పునరావాసం కోసం అవసరమైన సహకారం అందించేందుకు కట్టుబడి ఉంటామని తెలిపారు. ప్రజలు కష్టాల్లో ఉన్న సమయంలో వారికి అండగా నిలబడటమే ప్రజాప్రతినిధుల బాధ్యతని, బాధిత వ్యాపారులు ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం తరపున కూడా అవసరమైన సహాయ సహకారాలు అందేలా చర్యలు చేపడతామని తెలిపారు.

# కొండవీడుకు నూతన రహదారి మార్గం ఏర్పాటు చేయండి



చిలకలూరిపేట (చైతన్యరథం): జాతీయ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి పుష్కలమైన అవకాశాలున్న, అత్యంత అనువైన చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రదేశమైన కొండవీడు కోట అభివృద్ధికి ఉపయోగపడే కీలకమైన రహదారి నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, కేంద్ర ఉపరితల, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. ఎన్.హెచ్.ఏ.ఐ ద్వారా వీలైనంత త్వరగా రహదారి నిర్మాణానికి సంబంధించిన పరిపాలనా అనుమతులు, నిధులు మంజూరు చేయాలని ప్రత్తిపాటి, కేంద్రమంత్రిని కోరారు. చిలకలూరిపేట-కొండవీడు-ఫిరంగిపురం మార్గంలో రూ.500 కోట్లతో నిర్మించ తలపెట్టిన 12 కి.మీ జాతీయ రహదారి పూర్తైతే పర్యాటకంతో పాటు.. వివిధ రంగాల అభివృద్ధి మెరుగుపడుతుందని ప్రత్తిపాటి, కేంద్ర రవాణా మంత్రికి విన్నవించారు. శుక్రవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి, టీడీపీ నాయకులు బొల్లినేని రామారావుతో కలిసి నాగపూర్‌లోని ఆయన నివాసంలో కేంద్రమంత్రి గడ్కరీని కలిసి కొండవీడు కోట అభివృద్ధికి అత్యంత కీలకమైన రహదారి నిర్మాణ ప్రతిపాదనలను అందచేశారు. గతంలో నరసరావుపేట లోక్ సభ సభ్యులు (స్థానిక ఎంపీ) లావు శ్రీ కృష్ణ దేవరాయలు కూడా ఇదే ప్రతిపాదనను తమ దృష్టికి తీసుకొచ్చారని, ప్రజల ఆకాంక్షలు, సమస్య తీవ్రత దృష్ట్యా, మరోసారి పున:పరిశీలించాల్సిందిగా తాను కేంద్రమంత్రిని కోరినట్టు ఈ సందర్భంగా ప్రత్తిపాటి చెప్పారు.

## ఆపన్నులకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తోంది : ఎమ్మెల్యే గళ్లా మాధవి



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి శనివారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 47మందికి రూ.54,50,694 చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సహాయనిధి అభాగ్యులు, ఆపన్నులకు అద్భుతమైన చేయూతగా నిలుస్తోందన్నారు. వైద్య చికిత్సల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ పథకం ఎంతో ఉపశమనం కలిగిస్తోందని తెలిపారు. సహాయనిధి చెక్కులు అందుకున్న ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.

## మద్యం కుంభకోణంలో జగన్ అరెస్ట్ తప్పదు : మాజీ మంత్రి దేవినేని ఉమా

●ఈడీ దర్యాప్తు వేగం పెరగడంతో తాడేపల్లి ప్యాలెస్‌లో ఆందోళన నెలకొందని వ్యాఖ్య

మైలవరం (చైతన్యరథం): రాష్ట్రాన్ని కుదిపేస్తున్న మద్యం కుంభకోణంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అరెస్ట్ తప్పదని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మద్యం కుంభకోణం దేశ చరిత్రలోనే అతిపెద్ద ఆర్థిక నేరాల్లో ఒకటిగా నిలిచిందని ఆరోపించిన ఆయన మద్యం కుంభకోణంపై ఈడీ దర్యాప్తు వేగవంతం కావడంతో తాడేపల్లి ప్యాలెస్‌లో ప్రకంపనలు మొదలయ్యాయని వ్యాఖ్యానించారు. దర్యాప్తు మరింత లోతుగా సాగుతోందన్న ఆయన హవాలా లావాదేవీలపై కూడా ఈడీ దృష్టి సారించిందని, దర్యాప్తు తాడేపల్లి గేట్ వరకు చేరుకుందని పేర్కొన్నారు. రూ.3,500 కోట్లకు పైగా ప్రజాధనాన్ని దోచుకున్నారని విమర్శించారు. ఆ అక్రమ సొమ్మును డెన్‌లో దాచడమే కాకుండా, విదేశాల్లో వ్యాపారాల కోసం వినియోగించారని ఆరోపించారు. ఈ కుంభకోణం 'పుష్ప' సినిమాను తలపిస్తోందని, అక్కడ ఎర్రచందనం స్మగ్లింగ్ జరిగితే ఇక్కడ మద్యం సీసాల ద్వారా భారీ అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఈ కేసులో ఈడీ ఇప్పటికే 52 మందిని నిందితులుగా చేర్చి, 18 మందిని అరెస్టు చేసిందని పేర్కొన్నారు. ఈ వ్యవహారం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు వైసీపీ నేతలు డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. వైసీపీ హయాంలో



నాసిరకం మద్యం విక్రయాల వల్ల సుమారు 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని ఆరోపించిన ఆయన, మద్యం రవాణాలోనే మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, సునీల్ కలిసి రూ.198 కోట్ల మేర అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాసిరకం మద్యాన్ని పూర్తిగా నిరోధించామని దేవినేని ఉమా తెలిపారు.

# ప్రజాసేవకు అంచెలంచెల వ్యవస్థ : ఎమ్మెల్యే నసీర్

●ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం

●ప్రతి సమస్యకూ పరిష్కారమే లక్ష్యం

●ప్రజాదర్బార్‌లో అర్జీలు స్వీకరించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): ప్రజలకు ప్రభుత్వ సేవలను చేరువ చేసేందుకు అంచలంచల వ్యవస్థ పని చేస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శుక్రవారం స్థానిక తూర్పు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఎమ్మెల్యే స్వయంగా అర్జీలు స్వీకరించారు. ప్రతి సమస్యను క్షుణ్ణంగా ప్రజల నుంచి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. కొందరు నూతన పింఛన్లు రాలేదని, మరి కొందరు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, శానిటేషన్ సరిగా లేదని చెప్పారు. ఆయా సమస్యలపై సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే వెంటనే ఫోన్లో సంప్రదించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. మిగిలిన అర్జీలను సంబంధిత శాఖలకు పంపిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కేవలం రెండేళ్ల పాలనలో ప్రజల సమస్యలకు జవాబుదారీగా ఉంటున్నామని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు 365 కోట్ల రూపాయలతో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఇది నియోజకవర్గంలోనే ఘన చరిత్రని తెలిపారు. శారదా కాలనీ, ప్రగతి నగర్ వంటి మారుమూల ప్రాంతాలతోపాటు గుంటూరు కార్పొరేషన్ పరిధిలో ఇప్పటి వరకు 88 కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రైన్లు నిర్మాణం పూర్తి చేశామని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నామని నియోజకవర్గాన్ని నంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు పక్కా ప్రణాళికతో ముందడుగు వేస్తున్నామని తెలిపారు. ప్రజాదర్బార్లో మొత్తం 67 అర్జీలు ప్రజల నుంచి దాఖలైనట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

## మైలవరం నియోజకవర్గానికి సీఎంఆర్ఎఫ్ నుంచి 141 మందికి రూ.1.47 కోట్ల ఆర్థిక సాయం

●95 మందికి సీఎంఆర్ఎఫ్ రీ ఎంబర్స్ మెంట్ రూ.61.20 లక్షలు మంజూరు

●46 ఎల్.ఓ.సీల ద్వారా రూ.86.39 లక్షలు మంజూరు

●మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు వెల్లడి



మైలవరం (చైతన్యరథం): నియోజకవర్గానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 141 మంది లబ్ధిదారులకు రూ.1,47,59,839లు ఆర్థిక సాయం మంజూరైనట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు. 95 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.61,20,765 విలువైన రీ ఎంబర్స్‌మెంట్ చెక్కులు మంజూరయ్యాయి. మరో 46 మందికి ఎల్.ఓ.సీల ద్వారా రూ.86,39,074లు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు తెలిపారు. మైలవరంలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ రీ ఎంబర్స్‌మెంట్ చెక్కులను, ఎల్.ఓ.సీలను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. రెడ్డిగూడెం, మైలవరం, జి.కొండూరు మండలాలకు చెందిన లబ్ధిదారులు ఇక్కడ చెక్కులు, ఎల్.ఓ.సిలు తీసుకున్నారు. వారి ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. సీఎం సందేశ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ... రెడ్డిగూడెం మండలానికి 20 చెక్కులు, మైలవరం మండలానికి 25 చెక్కులు, జి.కొండూరు మండలానికి 24 చెక్కులు, కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో 8 చెక్కులు, ఇబ్రహీంపట్నం మండలానికి 7 చెక్కులు, విజయవాడ రూరల్ మండలానికి 11 చెక్కులు మంజూరయ్యాయని వివరించారు. పేద ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అనేక కుటుంబాలు వైద్య ఖర్చుల భారం నుంచి బయటపడుతున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భారీగా సీఎంఆర్ఎఫ్ మంజూరు చేస్తున్న సీఎం చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా ప్రజాదర్బార్ చేపట్టిన బొండా ఉమా

●ప్రజా సమస్యల పరిష్కారమే మా ధ్యేయం

●ప్రతి అర్జీకి సత్వర న్యాయం



విజయవాడ (చైతన్యరథం): సింగ్‌నగర్‌లోని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రభుత్వవిప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రతి వారం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్‌కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. నియోజకవర్గంలోని వివిధ డివిజన్ల నుంచి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక, వైద్య, పెన్షన్, ఉపాధి, గృహ నిర్మాణం, సంక్షేమ పథకాలు తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి వినతిని ఎమ్మెల్యే బొండా ఉమా శ్రద్ధగా పరిశీలించి, సమస్య తీవ్రతను తెలుసుకుని సంబంధిత శాఖల అధికారులతో వెంటనే మాట్లాడి, అర్జీల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ... ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజా ప్రతినిధుల అసలైన బాధ్యత అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన, వేగవంతమైన సేవలందింపునకు కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలకు పదేపదే వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. అందిన ప్రతిఅర్జీపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగిస్తూ, పరిష్కారం అయ్యే వరకు ఫాలోఅప్ చేస్తున్నామని వెల్లడించారు. పేదలు, వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, నిరుపేద కుటుంబాలు, నిరుద్యోగ యువతకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందన్నారు. కొత్త పెన్షన్లు, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య సహాయం, సంక్షేమ పథకాల అమలు, గృహ నిర్మాణం, ఉపాధి కల్పన వంటి అంశాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం నా బాధ్యత. ప్రతి కుటుంబ సమస్యను నా సమస్యగా భావించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు నిరంతరం కృషి చేస్తాను అని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ఘంటా కృష్ణమోహన్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా నర్రవాడ

# శ్రీ వెంగమాంబ ఆలయ అభివృద్ధికి సహకరించాలి

### ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పిలుపు



నర్రవాడ (చైతన్యరథం): దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో నిర్వహించనున్న శ్రీ వెంగమాంబ పేరంటాల అమ్మవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జరిగిన అధికారుల సమీక్ష సమావేశంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, నర్రవాడ శ్రీ వెంగమాంబ అమ్మవారి దేవస్థానం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పరంగా విశిష్టమైన చరిత్ర కలిగిన పవిత్ర క్షేత్రమని పేర్కొన్నారు. ఈ దేవాలయ అభివృద్ధిని రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సహకారంతో సుమారు రూ.12 కోట్ల వ్యయంతో శ్రీ వెంగమాంబ దేవాలయ సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగా తొలి విడతగా రూ.6 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని, ఈ నిధులతో ఆలయ ప్రాంగణ విస్తరణ, మౌలిక సదుపాయాల కల్పన, భక్తుల వసతి ఏర్పాట్లు, సుందరీకరణ పనులు చేపట్టనున్నట్లు వివరించారు. అదేవిధంగా భక్తులకు రాకపోకలు మరింత సులభతరం చేయడానికి రూ.50 లక్షల వ్యయంతో దొడకొండకు రహదారి నిర్మాణ పనులు కూడా ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తయిన అనంతరం నర్రవాడ క్షేత్రం రాష్ట్ర స్థాయిలో ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్‌డీఓ) ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డీఓ మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, వైద్య సేవలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్ సదుపాయాలు, అగ్నిమాపక చర్యలు వంటి అన్ని అంశాల్లో సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులను సమకూర్చి, బ్రహ్మోత్సవాలను ఘనంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, సేవా సంస్థలు భక్తులు సమష్టిగా కృషి చేసి శ్రీ వెంగమాంబ పేరంటాల బ్రహ్మోత్సవాలను దిగ్విజయంగా నిర్వహించి, అమ్మవారి మహిమను మరింతగా చాటాలని సమావేశంలో కోరారు.

# ఆపద్బాంధవుడు సీఎం చంద్రబాబు : ఎమ్మెల్యే కావ్య



కావలి (చైతన్యరథం): ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలుస్తూ మానవతా దృక్పథాన్ని చాటుతున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మరోసారి తన సేవాభావాన్ని నిరూపించారు.

కావలి పట్టణంలోని 9వ వార్డుకు చెందిన రేఖ రమేష్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ప్రస్తుతం చెన్నైలోని ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్యుల సూచన మేరకు అత్యవసర చికిత్స అవసరమని తెలియడంతో, చికిత్స ఖర్చులను భరించే ఆర్థిక స్థోమత లేక బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డిని ఆశ్రయించారు. వారి పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆశీస్సులతో ఎల్‌ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) ద్వారా రూ. 1,52,810 ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు. ఈ సందర్భంగా శుక్రవారం కావలిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి చేతుల మీదుగా ఎల్‌ఓసీ పత్రాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. తమ క్లిష్ట సమయంలో వెంటనే స్పందించి ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యేకు బాధిత కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సకాలంలో చేరేలా నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# సహాయనిధి పేదలకు కొండంత అండ



నెల్లూరు రూరల్ (చైతన్యరథం): ఎమ్మెల్యే కార్యాలయంలో 26 మందికి 15 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి లబ్దిదారులకు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 32 విడతలుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశామన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో దాదాపు 609 మందికి దాదాపు 5కోట్ల 30లక్షల రూపాయలు మేర ముఖ్యమంత్రి సహాయనిధి అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ పొలిటికల్ మేనేజర్ జలదంకి సుధాకర్, రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ గ్రీవెన్స్ సెల్ ఇన్చార్జి భాస్కర్ రెడ్డి, టిడిపి కో క్లస్టర్ తిప్పిరెడ్డి మమతారెడ్డి, మాతంగి కృష్ణ, విష్ణు ప్రియ, పూలే విజయ్ భాస్కర్ రెడ్డి, జీవీఎన్, మన్నేపల్లి రఘు, మధు, పున్నపు విష్ణు ప్రియ తదితరులు పాల్గొన్నారు



కుప్పం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన పి యస్ మునిరత్నం, పి యం కే ఉడా చైర్మన్ సురేష్ బాబు



పలమనేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి



పుత్తూరు పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్



నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన ఎమ్మెల్యే కలికిరి మురళి మోహన్



గిద్దలూరు నియోజకవర్గం కృష్ణంశెట్టి పల్లె గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొనే సభా ప్రాంగణాన్ని పరిశీలించిన కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహా రెడ్డి గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



# రెండేళ్లలో రూ. 2వేల కోట్లతో అభివృద్ధి, సంక్షేమం

## 2028లో రేమాండ్స్ కంపెనీ ప్రారంభం.. ఎమ్మెల్యే పరిటాల సునీత వెల్లడి

రాప్తాడు (చైతన్యరథం): నియోజకవర్గంలో రెండేళ్లలో 2వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామని.. ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 44మంది లబ్ధిదారులకు 26 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు, 2లక్షల 50 వేల విలువైన ఎల్ఓసి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలు, మండలాల ముఖ్య నాయకులు, సంబంధిత లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఆమె ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై అర్జీలు ఇచ్చారు. ఇందులో ప్రధానంగా భూసమస్యలు, విద్యుత్, తాగునీరు, విద్య, వైద్యం, గ్రామాల్లో నెలకొన్న సమస్యల మీద అర్జీలు వచ్చాయి. ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చూపుతామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇప్పటికే గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి



కార్యక్రమాలు చేసినట్టు చెప్పారు. రెండేళ్లలో ఒక్క సీఎం సహాయ నిధి ద్వారా 11కోట్ల రూపాయలు కష్టాల్లో ఉన్న వారికి అందజేశామన్నారు. గతంలో ఎప్పుడూ ఇంత పెద్ద ఎత్తున వైద్యానికి సాయం అందలేదన్నారు. ప్రజలకు ఆరోగ్య సమస్య అంటే ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందిస్తున్నారని.. అందుకే ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు. ఈ రెండేళ్లలో సుమారు 8వందల కోట్లతో జీడిపల్లి – పేరూరు రిజర్వాయర్ కాలువ పనులు ప్రారంభించడంతోపాటు, సోమరవాండ్లపల్లి ప్రాజెక్టు పనులు త్వరలో ప్రారంభిస్తామని, పింఛన్లకు రూ. 447కోట్లు, అన్నదాత సుఖీభవకు రూ. 220కోట్లు, తల్లికి వందనం రూ. 33కోట్లు, రోడ్లు, ఆసుపత్రులు, పాఠశాల భవనాలకు, రైతులకు అందిస్తున్న సబ్సిడీ ఇలా అన్ని కలిపి 2వేల కోట్ల రూపాయల మేర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించామన్నారు. గతంలో రాప్తాడు ప్రాంతానికి జాకీ పరిశ్రమ వస్తే.. దానిని కమీషన్ల కోసం వైసీపీ నాయకులు వెళ్లగొట్టారన్నారు. ఇప్పుడు అదే స్థానంలో 4వందల కోట్లతో రేమాండ్స్ పరిశ్రమను తీసుకొచ్చామన్నారు. 2027లో ఈ సంస్థకు భూమి పూజ జరుగుతుందని.. 2028లో ఉత్పత్తులు కూడా ప్రారంభమవుతాయన్నారు. దీని వలన పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలు కూడా అమలు చేస్తున్నామని.. అయితే ఇంకా చేయాల్సినవి చాలా ఉన్నాయన్నారు. అనంతపురం రూరల్, ఆత్మకూరు మండలాల్లో ఇంటింటికీ మంచి నీటి కొళాయి వచ్చేలా చేస్తున్నామన్నారు. ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నాం కాబట్టే రెండేళ్ల పాలన విజయోత్సవ సభలను ఘనంగా జరిగాయన్నారు. చేసిన అభివృద్ధిని పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని.. ప్రజలు కూడా వీటిని గమనించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.



# సమస్యలకు సత్వర పరిష్కారం

## ప్రజాదర్బార్‌లో అనంతపురం శాసనసభ్యుడు దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం (చైతన్యరథం): ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ప్రాధాన్యతల వారీగా పరిష్కారమయ్యేల చర్యలు తీసుకుంటామని అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో 48వ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలనుంచి అర్జీలను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పంపి పరిష్కరించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు.

# మాచర్ల ప్రమాదంపై మంత్రి గొట్టిపాటి దిగ్భ్రాంతి



మాచర్ల (చైతన్యరథం): పల్నాడు జిల్లాలో వరుస రోడ్డు ప్రమాదాలపై ఉన్నతాధికారులతో ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమీక్ష నిర్వహించారు. శుక్రవారం కలెక్టర్, ఎస్పీలతో మంత్రి మాట్లాడారు. యాక్సిడెంట్ స్పాట్స్ గుర్తించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాద సూచికలు ఏర్పాటు చేస్తూ నష్ట నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వాహనం పాడైనా, ఏదైనా కారణం చేత రోడ్డు మీద ఆగిపోతే వెనక వచ్చే వాహనాలకు ఆ విషయం తెలిసేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్పీకి దిశానిర్దేశం చేశారు. పల్నాడు జిల్లా మాచర్ల నగరవనం వద్ద రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందటం పట్ల మంత్రి గొట్టిపాటి రవికుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులకు అందుతున్న వైద్య వివరాలు తెలుసుకుని మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని అధికారులను గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. పల్నాడు జిల్లా మాచర్ల సమీపంలోని నగరవనం వద్ద లారీ, తుఫాను వాహనం ఢీకొనడంతో నలుగురు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. వేగంగా వెళ్తున్న కారు ఆగి ఉన్న లారీని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. నలుగురు అక్కడికక్కడే మృతిచెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదానికి గురైన బాధితులు హైదరాబాద్‌కు చెందిన వారుగా పోలీసులు తెలిపారు. హైదరాబాద్ నుంచి పామూరు వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం మాచర్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.







వెలుగొండ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శనివారం వెలుగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల బాధితులకు ఆర్‌ఆర్ ప్యాకేజీ నిధులను ఇవ్వడానికి విచ్చేయుచున్న శుభ సందర్భంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, స్థానిక ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జ్ శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు , జిల్లా కలెక్టర్ ఎమ్ విజయ సునీత, జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు తదితరులు హెలిపాడ్ స్థలాన్ని రచ్చబండ జరిగే స్థలాన్ని పరిశీలించారు.

## ఘనంగా నిర్మల ఏకాదశి పూజలు

కర్నూలు (చైతన్యరథం): జమ్మిచెట్టు సమీపంలోని శ్రీలలితా పీఠంలో నిర్జల ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. వన్‌టౌన్‌లోని గోదా విష్ణుచిత్త భక్తబృందం ఆధ్వర్యంలోవేంకటేశ్వర స్వామి, గోదాదేవి అమ్మవార్లకు పంచామృతాభిషేకం, సుగంధ ద్రవ్యాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులు సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం చేపట్టారు. వెయ్యి లడ్డూలు, వెయ్యి వడలతో విశేష అర్చన నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. పూజల అనంతరం భక్తులకు ప్రసాదాలు, అల్పాహారం పంపిణీ చేశారు. పీఠాధిపతి గురు మేడా సుబ్రహ్మణ్యం స్వామి తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ ఐటీ సామ్రాజ్యం నివ్వెరపోయేలా టెక్ ఇండస్ట్రీ చరిత్రలోనే అత్యంత భారీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డీల్ అధికారికంగా ముగిసింది. అంతరిక్ష పరిశోధనల్లో రారాజైన ఎలోన్ మస్క్‌కు చెందిన 'స్పేస్‌ఎక్స్', ప్రపంచవ్యాప్తంగా సాఫ్ట్‌వేర్ కోడింగ్ రంగాన్ని శాసిస్తున్న ఐటీ స్టార్టప్ 'కర్సర్'ను కైవసం చేసుకుంది. కర్సర్ మాతృ సంస్థ 'అనిస్ఫియర్'ను ఏకంగా 60 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో అక్షరాలా ఐదు లక్షల కోట్లు)కు ఆల్-స్టాక్ ట్రాన్సాక్షన్ ద్వారా స్పేస్‌ఎక్స్ సొంతం చేసుకుంది.

ఈ సరికొత్త చరిత్రకు కేంద్ర బిందువుగా నిలిచారు భారతీయ సంతతికి చెందిన 25 ఏళ్ల యువ మేధావి అమన్ సంగర్. నాలుగేళ్ల క్రితం ఎంఐటీలో చదువుకుంటూ ఒక చిన్న రూమ్‌లో స్నేహితులతో కలిసి ప్రారంభించిన Cursor AI టూల్ నేడు ప్రపంచ టెక్నాలజీ భవిష్యత్తును మార్చే స్థాయికి చేరింది. ఈ చారిత్రాత్మక ఒప్పందంతో అమన్ వ్యక్తిగత నికర ఆస్తి విలువ రాత్రికి రాత్రే 2.7 బిలియన్ డాలర్లకు (సుమారు రూ.22,500 కోట్లు) దూసుకెళ్లింది. తద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో ప్రపంచంలోనే అత్యంత పిన్న వయస్కుడైన AI బిలియనీర్‌గా అమన్ సంగర్ సరికొత్త రికార్డు నెలకొల్పారు.




# ఏఐ మాస్టర్‌మైండ్ అమన్ సంగర్

## గ్లోబల్ ఐటీ రంగంలో భారతీయ సంతతి యువకుడి సంచలనం... స్పేస్‌ఎక్స్ డీల్‌తో రూ.22,500 కోట్ల ఆస్తికి అధిపతి

**న్యూయార్క్/సిలికాన్ వ్యాలీ:** భారత సంతతికి చెందిన 25 ఏళ్ల యువ వ్యాపారవేత్త అమన్ సంగర్ (Aman Sanger) గ్లోబల్ ఐటీ రంగంలో సంచలనం సృష్టిస్తున్నారు. డెవలపర్లు కోడింగ్ రాయడానికి, ఎడిట్ చేయడానికి, బగ్‌లను (coding errors) సరిచేయడానికి సహాయపడే 'కర్సర్' (Cursor) అనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) కోడింగ్ ప్లాట్‌ఫారమ్ కో-ఫౌండర్లలో ఆయన ఒకరు.

ఇటీవల ఎలోన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ (SpaceX) సంస్థ అమన్ సంగర్ స్టార్టప్ 'కర్సర్' పేరెంట్ కంపెనీ అయిన 'అనిస్ఫియర్' (Anysphere)ను ఏకంగా 60 బిలియన్ డాలర్లకు (సుమారు రూ.5 లక్షల కోట్లు) కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకోవడంతో అమన్ సంగర్ పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగిపోతోంది. ఈ డీల్‌తో ఆయన ప్రపంచంలోనే అత్యంత పిన్న వయస్కుడైన AI బిలియనీర్లలో ఒకరిగా నిలిచారు.

60 బిలియన్ డాలర్ల స్పేస్‌ఎక్స్ డీల్ విశేషాలు

**ఆల్-స్టాక్ ట్రాన్సాక్షన్:** ఇటీవల జరిగిన ఈ భారీ ఒప్పందం పూర్తిగా స్టాక్ బదిలీ (All-Stock Transaction) రూపంలో జరిగింది. స్పేస్‌ఎక్స్ తన వ్యాపారంలో సరికొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతలను ఉపయోగించుకునే వ్యూహంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది.

**స్పేస్‌ఎక్స్‌కు లాభం:** ఏరోస్పేస్, ఇంజనీరింగ్ రంగాల్లో అత్యంత సంక్లిష్టమైన సాఫ్ట్‌వేర్, ఆటోమేషన్ టూల్స్‌ను మరింత వేగంగా అభివృద్ధి చేయడానికి కర్సర్ AI సాంకేతికత స్పేస్‌ఎక్స్‌కు ఎంతగానో ఉపయోగపడనుంది.

**కోడింగ్ వైపు ప్రయాణం:** అమన్ తన 14వ ఏటనే కోడింగ్ నేర్చుకోవడం ప్రారంభించారు. మ్యాథ్స్ SAT పరీక్షలో 800కి 800 పర్ఫెక్ట్ స్కోర్ సాధించాడు.

MIT విద్యాభ్యాసం: 2018లో ప్రతిష్టాత్మక MIT (Massachusetts Institute of Technology)లో కంప్యూటర్ సైన్స్ చదవడానికి చేరాడు. అక్కడ చదువుకుంటున్న రోజుల్లోనే తన క్లాస్‌మేట్స్ అయిన మైఖేల్ ట్రూయెల్, సులేహ్ ఆసిఫ్, అర్విద్ లున్నెమార్క్‌లతో కలిసి కోడింగ్ రంగాన్ని సులభతరం చేసే AI టూల్‌ను రూపొందించాలని నిశ్చయించుకున్నాడు.

'కర్సర్' (Cursor AI) మొదలైందిలా...

**కంపెనీ స్థాపన:** MITలో ఉండగానే సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ప్రక్రియను సులభతరం చేయడానికి ఈ నలుగురు మిత్రులు కలిసి 2022 ప్రారంభంలో 'అనిస్ఫియర్' (Anysphere) అనే కంపెనీని, దానికి అనుబంధంగా Cursor ప్లాట్‌ఫారమ్‌ను ప్రారంభించారు.

**ప్రత్యేకత:** సాధారణ ఆటో-కంప్లీట్ టూల్స్ లా కాకుండా, కర్సర్ AI మొత్తం కోడ్‌ను విశ్లేషించి సంక్లిష్టమైన సమస్యలకు పరిష్కారాలను సూచిస్తుంది.




**విపరీతమైన ఆదరణ:** ప్రారంభించిన అతి తక్కువ కాలంలోనే ఈ టూల్ గ్లోబల్ ఐటీ మార్కెట్లో అత్యంత వేగంగా వృద్ధి చెందింది. ఎన్విడియా, అడోబ్, ఉబెర్, పేపాల్ వంటి దిగ్గజ కంపెనీలతో పాటు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది డెవలపర్లు దీనిని ఉపయోగించడం ప్రారంభించారు. ఇటీవల ఈ సంస్థ వార్షిక రాబడి ఏకంగా 2.6 బిలియన్ డాలర్లను దాటింది.

గతంలో గూగుల్ (Google), బ్రిడ్జ్‌వాటర్ అసోసియేట్స్‌లో ఇంటర్న్‌షిప్ చేసిన అమన్ సంగర్ ఈ రోజు కేవలం 25 ఏళ్ల వయసులోనే తన అద్భుతమైన ఐడియాతో ప్రపంచ టెక్ రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించారు.

### కుటుంబ నేపథ్యం

అమన్ సంగర్ అమెరికాలో స్థిరపడిన భారతీయ వలసదారుల కుటుంబంలో జన్మించారు. ఆయన ఇంట్లో మొదటి నుంచీ చదువు, వ్యాపార నైపుణ్యాలకు పెద్దపీట వేసేవారు.

**తండ్రి (అరవింద్ సంగర్):** ఐఐటీ బాంబే (IIT Bombay) పూర్వ విద్యార్థి. ఆ తర్వాత అమెరికాలో MBA పూర్తి చేసి వాల్‌స్ట్రీట్‌లో ఇన్వెస్ట్‌మెంట్ రంగంలో విజయవంతమైన కెరీర్ సాధించారు. 'జియోస్ఫియర్ క్యాపిటల్' అనే ఇన్వెస్ట్‌మెంట్ సంస్థను స్థాపించారు.

**తల్లి (శిల్పా సంగర్):** ముంబైకి చెందిన మార్వాడీ కుటుంబంలో జన్మించారు. ఆమె వృత్తిరీత్యా డెంటిస్ట్, ఆర్థోడాంటిస్ట్ (Orthodontist). 12ఏళ్ల పాటు ముంబైలో క్లినిక్ నడిపారు. పెళ్లయ్యాక 1999లో న్యూయార్క్ వెళ్లి ఆ తర్వాత స్టార్టప్ రంగంలో 'ఏంజెల్ ఇన్వెస్టర్'గా మారారు.

# 'బాటా'తో అనుబంధం మరువలేను

## ప్రముఖ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్

**శాన్‌హోసే:** బే ఏరియా తెలుగు అసోసియేషన్ (బాటా) శాన్‌హోసే సివిక్ సెంటర్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన లైవ్ షో కోసం సంగీత దర్శకుడు, గాయకుడు దేవిశ్రీ ప్రసాద్ విచ్చేశారు.



హోటల్ షెరాటన్‌లో ప్రవాసంధ్ర ప్రముఖుడు వేంకట సుబ్బారావు చెన్నూరి మర్యాదపూర్వకంగా కలిసినపుడు ఆయన ఆప్యాయంగా మాట్లాడారు.

'నేను ఇప్పటివరకు అమెరికాకు ఐదారుసార్లు వచ్చాను. న్యూజెర్సీ, ఫిలడెల్ఫియా, డల్లాస్ లాంటి అనేక పట్టణాల్లో సంగీత విభావరులు చేశాను. కొన్నిచోట్ల మిస్సయినా శాన్‌హోసేలో తప్పనిసరిగా ఉంటుంది. దానికి కారణం ఇక్కడి నిర్వాహకులు బే ఏరియా తెలుగు అసోసియేషనే అని చెప్పవచ్చు. అందుకనే ఇక్కడి కమ్యూనిటీకి నాకు ఎంతో అనుబంధం ఏర్పడిందని చెప్తూ 'బాటా' కమ్యూనిటీ సేవలను ప్రశంసించారు. అప్పుడే 'బాటా' పాస్ట్ ప్రెసిడెంట్ శ్రీలు వెలిగేటి 2008లో దేవిశ్రీ ప్రసాద్ మొదటిసారి చేసిన మ్యూజికల్ షో ఫొటో చూపించారు. దాన్ని చూడగానే దేవిశ్రీ... చాలా హ్యాపీగా ఉంది. అన్నీ గుర్తుకొస్తున్నాయన్నారు. పక్కనే ఉన్న మరో పాస్ట్ ప్రెసిడెంట్ వీరు ఉప్పాల మాట్లాడుతూ... ఇప్పటివరకు దేవిశ్రీ ప్రసాద్ అమెరికాకి వచ్చిన ప్రతిసారీ బే ఏరియా తెలుగు అసోసియేషన్‌కి షో నిర్వహించే అవకాశం ఇవ్వడం తమ అదృష్టమన్నారు. మొదటిసారి 2008లో ఆ తర్వాత 2014, 2018, 2023ల్లో వచ్చారని, అన్ని షోలు విజయవంతంగా జరిగాయన్నారు.




# సెయింట్ లూయిస్‌లో నాట్స్ ఉచిత వైద్య శిబిరం

**సెయింట్ లూయిస్:** భాషే రమ్యం.. సేవే గమ్యం నినాదంతో ముందుకు సాగుతున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్ ) తాజాగా సెయింట్ లూయిస్‌లోని మహాత్మా గాంధీ సెంటర్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించింది. సమాజ సేవలో భాగంగా మిస్సోరీ నాట్స్ విభాగం చేపట్టిన ఈ కార్యక్రమానికి స్థానిక తెలుగు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. నాట్స్ మెడికల్ డైరెక్టర్, అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ డాక్టర్ సుధీర్ అట్లూరి తన విలువైన సేవలు అందించారు. శిబిరానికి హాజరైన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. నిపుణులైన వైద్యుని నుంచి ఉచితంగా వైద్య సేవలు అందడంపై రోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమ నిర్వహణలో నాట్స్ ప్రస్తుత బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రమేష్ బెల్లం, నాట్స్ నేషనల్ జోనల్ వైస్ ప్రెసిడెంట్ సందీప్ కొల్లిపర కీలక పాత్ర పోషించారు. మిస్సోరీ చాప్టర్ బృందంతో పాటు వలంటీర్లు ఎంతో క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేసి శిబిరం విజయవంతం కావడంలో తమ వంతు కృషి చేశారు. శిబిరంలో సేవలు అందించిన ప్రతి ఒక్కరికీ నాట్స్ చైర్మన్ కిషోర్ కంచర్ల, నాట్స్ అధ్యక్షుడు రాజ్ అల్లాడ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఇక నేడో రేపో కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ


## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కేంద్ర హోం మంత్రి అమిత్ షా భేటీ



కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై ఉత్కంఠ కొనసాగుతోంది. తేదీన కేంద్ర మంత్రి వర్గ పునర్వ్యవస్థీకరణ జరిగే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. గురువారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ద్రౌపది ముర్ముతో మంత్రివర్గ విస్తరణకు అనుకూలమైన తేదీలపై ఆయన చర్చించినట్లు తెలుస్తుంది. కొత్త మంత్రివర్గంలోకి ఆర్బీఐ మాజీ గవర్నర్, ప్రధాని ముఖ్య కార్యదర్శి శక్తి కాంత దాస్‌కు మంత్రివర్గంలో స్థానం దక్కే అవకాశం ఉందని సమాచారం.

అలాగే ప్రస్తుత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శాఖ మారుస్తారనే ప్రచారం సాగుతోంది. ఆమెకు విద్యాశాఖ కేటాయిస్తారనే చర్చ నడుస్తోంది. కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్‌ను మళ్లీ మంత్రివర్గంలోకి తీసుకుంటారు. ఎన్డీఏకు మద్దతు ఇచ్చిన శివసేనకు ఈ మంత్రివర్గంలో చోటు లభించే అవకాశం ఉంది. ఆ పార్టీ ఎంపీ శ్రీకాంత్ షిండేకు మంత్రి పదవి లభించనుంది. కొత్త మంత్రుల జాబితాలో ఎంపీలు అరుణ్ గోవిల్, విష్ణుదత్ శర్మ, జనార్దన్ సింగ్ సిగ్రీవాల్ పేర్లు వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అందుకోసం ప్రస్తుత ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరిని కేబినెట్ నుంచి తప్పించే అవకాశం ఉంది. పంజాబ్‌లో పార్టీ బలోపేతం కోసం రవ్‌నీత్ బిట్టు స్థానంలో తరుణ్ చుగ్‌కు స్థానం కల్పించనున్నారు. కేంద్ర మంత్రి ప్రతాప్ రావు జాదవ్‌తోపాటు మనోహర్ లాల్ ఖట్టర్ శాఖలు మార్చే అవకాశం ఉంది. కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రదాన్, హర్దీప్ సింగ్ పూరీతోపాటు అరడజను మంది సహాయ మంత్రులను మంత్రివర్గం నుంచి తప్పించే అవకాశం ఉందనే ప్రచారం కొనసాగుతోంది.

# సనాతన ధర్మానికి విఘాతం కలిగిస్తే వినాశనమే!



అయోధ్య రామమందిర విరాళాల అపహరణ కుంభకోణంపై ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఘాటుగా స్పందించారు. 'సనాతన ధర్మం, కోట్ల మంది ప్రజల నమ్మకానికి అయోధ్య ఒక పవిత్రమైన చిహ్నం. అటువంటి పవిత్రమైన నమ్మకంతో ఆడుకోవాలని చూసే లేదా దానికి విఘాతం కలిగించే ఎంతటి వారినైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదు' అని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. యూపీలోని దేవరియాలో జరిగిన ఓ బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి, మందిర విరాళాల వివాదంలో జరిగిన తాజా అరెస్టులను ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజల మతపరమైన సెంటిమెంట్లతో, నమ్మకాలతో చెలగాటమాడితే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

### సిట్ నివేదికతో చర్యలు ప్రారంభం

ఈ విరాళాల దుర్వినియోగం వ్యవహారంపై వెల్లువెత్తిన ఆరోపణలను తేల్చేందుకు సీఎం యోగి ఆదిత్యనాథ్ గతంలోనే ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఇన్వెస్టిగేషన్ ద్వారా నిజా నిజాలు పూర్తిగా వెలుగులోకి వస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తాజాగా సిట్ బృందం క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నివేదిక ఇవ్వడంతో, పోలీసులు పక్కా ఆధారాలతో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. విరాళాల లెక్కింపు ప్రక్రియలో అక్రమాలకు పాల్పడినట్లు తేలిన ఎనిమిది మంది నిందితులను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. అరెస్టయిన నిందితులను పోలీసులు ప్రస్తుతం తమ ఆధీనంలోకి తీసుకుని, ఈ భారీ నిధుల మళ్లింపు వెనుక ఉన్న పూర్తి నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు లోతుగా విచారిస్తున్నారు.

### ప్రతిపక్షాల విమర్శలకు కౌంటర్

ఇంతకుముందు అయోధ్య పర్యటనలో భాగంగా సీఎం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ.. ఈ వ్యవహారాన్ని రాజకీయ రంగు పూసి, తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ప్రతిపక్షాలైన కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో రామాలయ ఉద్యమాన్ని వ్యతిరేకించిన వారే ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. ఒకవేళ ఎవరి వద్దనైనా ఈ అక్రమాలకు సంబంధించిన ఆధారాలు ఉంటే నేరుగా సిట్ కి సమర్పించవచ్చని, తప్పు చేసిన వారు ఎంతటి వారైనా సరే చరిత్రలో నిలిచిపోయేలా కఠిన శిక్షలు పడేలా చేస్తామని సీఎం పునరుద్ఘాటించారు. ఆలయ పవిత్రతను, భక్తుల నమ్మకాన్ని కాపాడేందుకు ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని యోగి ఆదిత్యనాథ్ తేల్చి చెప్పారు.



# ఆటో లారీ ఢీకొని ఏడుగురు మృతి

## జార్ఖండ్‌లోని రామ్‌ఘడ్ జిల్లాలో దుర్ఘటన

ఆటోను ఎదురుగా వస్తున్న లారీ ఢీకొని ఏడుగురు మృతిచెందిన ఘటన జార్ఖండ్‌లోని రామ్‌గఢ్ జిల్లాలో చోటుచేసుకుంది. రాజరప్ప పోలీస్ స్టేషన్ పరిధిలోని లారీ-బార్లాంగ్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. జాతీయ రహదారిపై వెళ్తున్న ఆటో ఓ లారీని ఓవర్‌టేక్ చేసేందుకు ప్రయత్నించింది. దీంతో ఎదురుగా వస్తున్న బొగ్గు లోడుతో వెళ్తున్న లారీ బాధితుల వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో నుజ్జునుజ్జు కాగా, ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. మరోవైపు పోలీసులకు సమాచారం అందించారు. కొద్దిసేపటికి అక్కడికి చేరుకున్న పోలీసులు.. బాధితులను రామ్‌గఢ్ సదర్ ఆస్పత్రికి తరలించారు. అయితే వారు ఆస్పత్రికి చేరుకునే లోపే ఏడుగురు మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మరో వ్యక్తికి తలకు తీవ్ర గాయం కావడంతో అతని పరిస్థితి విషమంగా ఉంది. దీంతో క్షతగాత్రుడిని రాంచీ ఆస్పత్రికి తరలించారు. మృతులంతా పెళ్లి కార్యక్రమాల్లో బ్యాండ్ వాయించే వారని, హజారీబాగ్ జిల్లా బల్సాగ్రాలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు రామ్‌గఢ్ సబ్-డివిజనల్ పోలీస్ ఆఫీసర్ అలోక్ రంజన్ తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## మాతృవాత్సల్యం మంటగలిసిన వేళ...

# చిన్నారి చాతీపై తన్ని పడేసిన కర్నాటక అంగన్‌వాడీ టీచర్

మహారాష్ట్రలో తాజాగా షాకింగ్ ఘటన వెలుగు చూసింది. అభంశుభం తెలియని ఒక బాలిక ఛాతిపై అంగన్‌వాడీ వర్కర్ తన్నడంతో చిన్నారి మెట్లపై నుంచి దొర్లి పడిపోయింది. రాయ్‌గఢ్ జిల్లా పన్వేల్‌లోగల నంద్‌గావ్ అంగన్‌వాడీ కేంద్రంలో తాజాగా ఈ దారుణం వెలుగు చూసింది. ఘటన గురించి సమాచారం అందగానే నవీ ముంబై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. అంగన్‌వాడీ కేంద్రం వద్ద భద్రతా సిబ్బందిని కూడా మోహరించారు. ఈ ఘటన తాలూకు వీడియో నెట్టింట వైరల్‌గా మారడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చిన్నారుల సంరక్షణ బాధ్యతలు తీసుకున్న వ్యక్తే ఇలా క్రూరంగా ప్రవర్తించడంపై జనాలు మండిపడుతున్నారు. నిందితురాలిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



# కారులో హత్యకు గురైన యువతీయువకుల శవాల కలకలం!



మధ్యప్రదేశ్‌లోని అశోక్‌నగర్‌లో యువతి, యువకుడి మృతదేహాలు లభ్యం కావడం తీవ్ర కలకలం రేపుతోంది. ఓ నిర్మానుష్య ప్రదేశంలో పార్క్ చేసిన కారులో ఇద్దరి మృతదేహాలను పోలీసులు గుర్తించారు. యువకుడి తలకు బుల్లెట్, ముఖంపై కాలిన గాయాలు కనిపించాయి. మరోవైపు యువతి గొంతు కోసి అత్యంత దారుణంగా హత్య చేసినట్లు కనిపిస్తోంది. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వారిని రితిక్ సోని, ముస్కాన్‌గా పోలీసులు గుర్తించారు. ఈ సందర్భంగా కారులో మారణాయుధాలు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం పోలీసులు మాట్లాడుతూ.. బుధవారం మధ్యాహ్నం జిమ్ చేసేందుకు ముస్కాన్ ఇంటి నుంచి వెళ్లిపోయిందని తెలిపారు. రాత్రి అయినా ఆమె ఇంటికి రాలేదని.. ఎంత వెతికినా ప్రయోజనం లేకపోవడంతో బాధిత కుటుంబ సభ్యులు కోత్వాలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. మరోవైపు రితిక్ సుమారు 15 రోజుల కిందటే ఇండోర్ నుంచి అశోక్‌నగర్‌కు వచ్చారని పేర్కొన్నారు. యువతి కోసం గాలిస్తుండగా.. అశోక్‌నగర్ ప్రాంతంలో అనుమానాస్పదంగా పార్క్ చేసి ఉంచిన కారు కనిపించిందని తెలిపారు. దాన్ని పరిశీలించగా రెండు మృతదేహాలు కనిపించాయన్నారు. మృతులను రితిక్, ముస్కాన్‌గా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. వెంటనే ఘటనాస్థలికి ఫోరెన్సిక్ నిపుణులను పిలిపించి ఆధారాలు సేకరించినట్లు వివరించారు. వాహనం నుంచి ఓ తుపాకీ, రక్తపు మరకలతో ఉన్న గొడ్డలి, కట్టర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కారుకు దాదాపు 50 అడుగుల దూరంలో మూడు మొబైల్ ఫోన్లనూ గుర్తించామని పోలీసులు చెప్పారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించామన్నారు. గతంలో వారిద్దరూ ఇండోర్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో కలిసి పనిచేసినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించామన్నారు. కుటుంబ సభ్యులు, బంధువులను ప్రశ్నిస్తున్నామని.. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఫోరెన్సిక్, పోస్టుమార్టం నివేదికల ఆధారంగా నిజానిజాలు తేలుస్తామని పేర్కొన్నారు. మరోవైపు యువతి, యువకులది ఆత్మహత్యా? లేక హత్యా? అనే కోణాల్లో ముమ్మర దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తీవ్రం

## ఒక్క రాత్రే 660 డ్రోన్లతో కీవ్ దాడి



ఉక్రెయిన్-రష్యా మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రరూపం దాల్చాయి. రష్యా ఆధీనంలో ఉన్న క్రిమియాతో పాటు ఆ దేశవ్యాప్తంగా 12 ప్రాంతాలపై ఉక్రెయిన్ రాజధాని కీవ్ వందలాది డ్రోన్లతో విరుచుకుపడింది. కేవలం ఒకే రాత్రిలో ఉక్రెయిన్ ఏకంగా 660డ్రోన్లను ప్రయోగించగా... వాటిన్నింటినీ తాము దీటుగా అడ్డుకున్నామని రష్యా రక్షణ మంత్రిత్వశాఖ శుక్ర వారం ప్రకటించింది. రాజధాని మాస్కోతో పాటు అజోవ్, నల్ల సముద్ర తీరంలోని నగరాలు, క్రిమియాను లక్ష్యంగా చేసుకుని ఉక్రెయిన్ ఈ దాడులు చేసింది. తమ నగరంవైపు దూసుకొచ్చిన 47 డ్రోన్లను కూల్చేశామని మాస్కో మేయర్ వెల్ల డించారు. అయితే ఆస్తి, ప్రాణ నష్టాలకు సంబం ధించిన వివరాలను ఆయన బయటపెట్టలేదు.

నోవోమోస్కోవ్స్క్ ప్రాంతంలోని ఒక కెమికల్ ప్లాంట్, హైడ్రోఎలక్ట్రిక్ ప్లాంట్‌పై ఉక్రెయిన్ డ్రోన్లు దాడి చేయడంతో అక్కడ భారీగా మంటలు చెలరేగినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. దీనిపై రష్యా అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. ఈ యుద్ధాన్ని ముగించేందుకు ఏడాది కాలంగా అమెరికా చేపట్టిన శాంతి ప్రయత్నాలు ఎలాంటి పురోగతి సాధించలేదు. ఈ నేపథ్యంలో రష్యా సైనిక స్థావరాలు, విద్యుత్ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా ఉక్రెయిన్ ఇటీవల దాడులను ఉధృతం చేసింది.

"యుద్ధం ముగిసేలా రష్యాపై ఒత్తిడి తెచ్చే లక్ష్యంతో 40 రోజుల పాటు కీలక ఆపరేషన్ చేపట్టనున్నాం. ఈ సమయంలో మా చర్యలు అత్యంత ఉధృతంగా ఉంటాయి." ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ

ఈ ప్రకటన వెలువడిన కొద్ది గంటల్లోనే రష్యాపై కీవ్ వందలాది డ్రోన్లతో దాడికి తెగబడటం గమనార్హం.

**రష్యా క్షిపణి దాడులు - ఐరోపా సమాఖ్య ఆంక్షల పొడిగింపు:**

మరోవైపు రష్యాకూడా ఉక్రెయిన్‌పై క్షిపణులతో దాడులను ముమ్మరం చేసింది.గత 24గంటల్లో ఖార్కివ్‌లో మాస్కో జరిపినదాడిలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయినట్లు ఉక్రెయిన్ వెల్లడించింది.అలాగే గత రాత్రి తాము 189 రష్యన్ డ్రోన్లను అడ్డుకున్నట్లు పేర్కొంది. ఇదిలా ఉండగా ఉక్రెయిన్‌పై సైనిక చర్యకు రష్యాపై విధించిన ఆర్థిక ఆంక్షలను మరో ఏడాది పాటు పొడిగిస్తున్నట్లు ఐరోపా సమాఖ్య (EU) ప్రకటించింది. ఈ ఆర్థిక ఆంక్షలు 2027 జూలై 31 వరకు అమలులో ఉంటాయని ఈయూ స్పష్టం చేసింది.

# ఆపరేషన్ అమిస్టాడ్

## వెనిజులా భూకంప బాధితులకు భారత్ అండ



భారీ భూకంపంతో అతలాకుతలమైన లాటిన్ అమెరికా దేశం వెనిజులాను ఆదుకునేందుకు భారత్ మానవతా దృక్పథంతో ముందడుగు వేసింది. వెనిజులాకు అపన్నహస్తం అందించేందుకు 'ఆపరేషన్ అమిస్టాడ్'ను ప్రారంభించినట్లు భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ వెల్లడించారు. 'అమిస్టాడ్' అంటే స్పానిష్ భాషలో 'స్నేహం' అని అర్థం. బాధితుల సహాయ చర్యల కోసం భారత సైన్యానికి చెందిన రెండు సీ17 ప్రత్యేక విమానాలు ఇప్పటికే వెనిజులాకు బయల్దేరాయి. వీటిల్లో సామగ్రిని పంపినట్టు కేంద్ర మంత్రి తెలిపారు. 35 టన్నులకు పైగా సహాయక సామగ్రి, అత్యవసర ఔషధాలు, అధునాతన వైద్య పరికరాలు. భారత సైన్యానికి చెందిన ప్రత్యేక ఫీల్డ్ హాస్పిటల్ యూనిట్. అత్యవసర సమయాల్లో క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అందించే సామర్థ్యమున్న రెండు మొబైల్ ఆసుపత్రి టెంట్లు. కష్టసమయంలో వెనిజులా ప్రభుత్వానికి, అక్కడ నివసిస్తున్న పౌరులకు అవసరమైన అన్ని విధాలా సహాయం చేయడానికి భారత్ కట్టుబడి ఉందని జైశంకర్ స్పష్టం చేశారు.

వరుస భూకంపాల ధాటికి వెనిజులాలో భారీ భవనాలు నేలమట్టమయ్యాయి. శిథిలాల కింద వేలాది మంది చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. శిథిలాల్లో చిక్కుకున్న వారిని సాధ్యమైనంత త్వరగా బయటకు తీసేందుకు భారీ నిర్మాణ రంగ పరికరాలు అవసరమని, వీటిని అందుబాటులో ఉంచాలని వెనిజులా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్ అక్కడి వ్యాపార సంస్థలకు విజ్ఞప్తి చేశారు.

కదిలివచ్చిన అంతర్జాతీయ సమాజం: ఇప్పటికే అమెరికా, చిలీ, స్విట్జర్లాండ్, తుర్కియే దేశాల నుంచి సహాయక బృందాలు వెనిజులా చేరుకుని రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొంటున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. వీటితో పాటు ఖతార్, బ్రెజిల్, స్పెయిన్, పోర్చుగల్, కెనడా దేశాల అధినేతలు కూడా తమ సహాయక బృందాలను పంపిస్తామని ప్రకటించారు.

## చరిత్రలోనే మొదటిసారిగా...


# వ్యక్తిగత పన్ను వివరాలను బయటపెట్టనున్న కింగ్ చార్లెస్

లండన్: బ్రిటీష్ రాజకుటుంబ ఆర్థిక వ్యవహా రాల్లో పారదర్శకత పెంచేదిశగా రాజుకింగ్ చార్లెస్ సరికొత్త సంచలన నిర్ణయం తీసుకున్నారు. చరిత్ర లో ఎన్నడూ లేని విధంగా తన వ్యక్తిగత ఆదాయ పన్ను చెల్లింపుల వివరాలను బహిర్గతం చేయను న్నట్టు ఒక అధికారిక ప్రకటనవెలువడింది. బ్రిటీష్ చరిత్రలోనే ఒక రాజు తన పన్ను వివరాలను వెల్లడించడం ఇదే నేపథ్యం మరియు కారణాలు:



లైంగిక నేరస్థుడైన జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో సంబంధాల కారణంగా బ్రిటీష్ రాజు తమ్ముడు ప్రిన్స్ ఆండ్రూ తీవ్ర అపఖ్యాతిపాలయ్యారు. ఈ వివాదం కారణం గా 2025లో ఆండ్రూ తన యువరాజు హోదా కూడా కోల్పోయి, 'మౌంట్‌బాటన్-విండ్సర్' పేరు తో సాధారణ వ్యక్తిగా వ్యవహరించాల్సి వస్తోంది. అంతే కాకుండా ఆయన తన పెద్ద రాజ భవనాన్ని సైతం ఖాళీ చేయాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో రాజకుటుంబ ఆర్థిక వనరులపై ప్రజల్లో వస్తున్న విమర్శలను దృష్టిలో ఉంచుకుని పారదర్శకత కోసం కింగ్ చార్లెస్ ఈ నిర్ణయానికి వచ్చారు.

ప్రజల పన్నుల ద్వారా రాజకుటుంబానికి నిధులు సమకూర్చే విధానమైన 'సావరిన్ గ్రాంట్'పై బకింగ్‌హామ్ ప్యాలెస్ నిర్వహించబోయే వార్షిక సమావేశంలో రాజు తన పన్నుల సమాచారాన్ని అధికారికంగా విడుదల చేయనున్నారు. చార్లెస్ గతంలో ప్రిన్స్ ఆఫ్ వేల్స్‌గా ఉన్నప్పుడు తన వ్యక్తిగత పన్ను వివరాలను వెల్లడించినప్పటికీ... 2022లో ఆయన తల్లి రాణి ఎలిజబెత్-×× మరణం తర్వాత సింహాసనాన్ని అధిష్ఠించాక ఇలా చేయడం ఇదే మొదటిసారి. ప్రస్తుత ప్రిన్స్ ఆఫ్ వేల్స్ అయిన ప్రిన్స్ విలియం సైతం తన తండ్రి కింగ్ చార్లెస్ బాటలోనే పయనిస్తూ భవిష్యత్తులో తన పన్ను వివరాలను వెల్లడిస్తారని భావిస్తున్నారు. బ్రిటీష్ చట్టాల ప్రకారం రాజుకు పన్ను మినహాయింపులు ఉన్నప్పటికీ కింగ్ చార్లెస్ తన ప్రైవేటు ఆదాయంపై స్వచ్ఛందంగా పన్ను చెల్లిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.



## దక్షిణ ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం

### రిక్టర్ స్కేలుపై 6.5 తీవ్రత

దక్షిణ ఫిలిప్పీన్స్‌ను భారీ భూకంపం వణికించింది. మిందనావో ప్రాంతంలో శుక్రవారం సంభవించిన ఈ భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.5గా నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ నివేదిక ప్రకారం ఈ భూకంప లోతు భూగర్భంలో 29 కిలోమీటర్లుగా ఉందని గుర్తించారు. భూ ప్రకంపనలు రావడంతో తీర ప్రాంతాల ప్రజలను అధికారులు వెంటనే అప్రమత్తం చేశారు. సునామీ ముప్పు లేదా సముద్ర అలల ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున, తీర ప్రాంతాల వారు తక్షణం సురక్షితమైన ఎత్తైన ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించారు. ఈ భూకంపం కారణంగా జరిగిన ప్రాణ నష్టం, ఆస్తి నష్టానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా వెలువడాల్సి ఉంది.

**కొన్ని వారాల క్రితమే మరో ఘోరం:**

ఇదే మిందనావో ప్రాంతంలో కేవలం కొన్ని వారాల క్రితమే సంభవించిన మరో భారీ భూకంపం కారణంగా 80 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఆ విషాదం నుంచి కోలుకోకముందే తాజాగా మరోసారి భారీ భూకంపం సంభవించడంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.



## హార్మూజ్ జలసంధి రక్షణపై అమెరికా, ఇరాన్ కీలక అంగీకారం

ఇరాన్, అమెరికా మధ్య శాంతి ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. తుది ఒప్పందానికి సంబంధించిన చర్చలు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా పలు అంశాలపై వరుసగా ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాయి. తాజాగా హార్మూజ్ జలసంధి విషయంలో ఇరు దేశాలు కీలక అంగీకారానికి వచ్చాయి. జలసంధి వద్ద ఎలాంటి సైనికపరమైన ఉద్రిక్తతలు తలెత్తకుండా ప్రత్యేక కమ్యూనికేషన్ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించాయి. ఇటీవల స్విట్జర్లాండ్‌లో జరిగిన సాంకేతిక స్థాయి ఒప్పందంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం జలసంధి వద్ద ఇరాన్‌తో పాటు అమెరికా బలగాలు కూడా మోహరించి ఉన్నాయి. దీంతో రెండు దేశాల భద్రతా బలగాల మధ్య ఎలాంటి అనూహ్య, అవాంఛిత పరిణామాలు, అపార్థాలు తలెత్తకుండా, ఉద్రిక్తతలు చెలరేగకుండా ఉండేందుకు ఈ కమ్యూనికేషన్ వ్యవస్థ ఉపయోగపడుతుందని అమెరికా, ఇరాన్ భావిస్తున్నాయి. ముఖ్యంగా సైనికపరమైన చర్యలకు తావులేకుండా ఉండాలని ఇరు దేశాలు అనుకుంటున్నాయి. ఇదే సమయంలో హార్మూజ్ వద్ద గతంలో మాదిరిగా పూర్తిస్థాయి పట్టుకోసం ఇరాన్ ప్రయత్నిస్తోంది. ఈ మార్గంలో వెళ్లే వాణిజ్య నౌకలు తమ నియమాల్ని పాటించాల్సిందే అని చెప్తోంది. ఇరాన్ సూచించిన మార్గాల్లోనే నౌకలు వెళ్లాలని... ఈ విషయంలో నౌకలు తమ ఆదేశాల్ని అనుసరించాలని సూచించింది. హార్మూజ్ మార్గంలో తమ సైనిక చర్యల్ని తగ్గిస్తామని అమెరికా కూడా ఇటీవలే ప్రకటించింది. ఇరాన్, అమెరికా మధ్య ఇటీవల స్విట్జర్లాండ్ వేదికగా 14 అంశాల ప్రాతిపదికగా శాంతి ఒప్పందం కుదిరింది. 60 రోజులపాటు శాంతి ఒప్పంద ప్రణాళిక అమలు చేస్తారు. అనంతరం ఈ అంశంలో మార్పులు, చేర్పుల ఆధారంగా ఇరు దేశాలు తుది ఒప్పందానికి వస్తాయి.

# ఒకప్పుడు జాతి వివక్ష బాధితుడు

- **ఇప్పుడు గోల్స్‌తో చెలరేగుతున్నాడు!**
- **ఫిఫా వరల్డ్ కప్‌లో మెరుస్తున్న వినిసియస్ జూనియర్**



అవమానాలు, ఛీత్కారాలు మనిషిని రాటుదేల్చుతాయి. ఛీకొట్టిన జనం చేతనే శభాష్ అనిపించుకోవాలనే కసిని పెంచుతాయి. అవరోధాలను దాటిన ప్రతి విజేత కథలో ఇవి మామూలే. ప్రస్తుతం ఫిఫా వరల్డ్ కప్‌లో మెరుస్తున్న వినిసియస్ జూనియర్ ఇందుకు తాజా ఉదాహరణ అని చెప్పచ్చు. మూడేళ్ల క్రితం నల్లజాతీయుడిగా వివక్ష ఎదుర్కొన్న ఈ కుర్రాడు.. ఇప్పుడు సాకర్ ప్రపంచాన్ని తన ఆటతో మంత్రముగ్ధం చేస్తున్నాడు. బ్రెజిల్ తరపున ప్రతి మ్యాచ్‌లో గోల్ కొట్టిన ఆటగాడిగా రికార్డు సొంతం చేసుకున్నాడీ ఫార్వర్డ్.

తిట్టిననోళ్లతోనే పొగిడించుకోవాలంటే మాటలు కాదు చేతలు కావాలి. ఫుట్‌బాలే ప్రపంచంగా భావించే వినిసియస్ జూనియర్ అదే చేశాడు. మూడేళ్ల క్రితం తనపై జాతి వివక్ష చూపిన వారికి రంగు కాదు.. ప్రతిభ ఉండాలి అని చెప్తూ ప్రపంచకప్ లో గోల్స్‌తో చెలరేగిపోతున్నాడు. స్టార్ ప్లేయర్ నెమ్మర్ గైర్హాజరీలో బ్రెజిల్ జట్టులో కీలక ఆటగాడిగా ఎదిగిన వినిసియస్.. ప్రతి మ్యాచ్‌లో గోల్ కొట్టాడు. తద్వారా గత 24 ఏళ్లలో ప్రపంచకప్ ప్రతి మ్యాచ్‌లో గోల్ చేసిన ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడీ ఫార్వర్డ్ ప్లేయర్. 2002లో రొనాల్డో నజారియో, రివాల్డో గ్రూప్ మ్యాచ్‌లో గోల్స్ చేశారు. టర్కీ, చైనా, కోస్టారికాను ఓడించిన బ్రెజిల్.. నాకౌట్‌లోనూ పంజా విసిరి ఐదోసారి ఛాంపియన్‌గా నిలిచింది.

**ఐదో ఆటగాడిగా**

ఫిఫా వరల్డ్ కప్ మొదటి మూడు మ్యాచుల్లో గోల్స్ చేసిన ఐదో ఆటగాడిగా వినిసియస్ జూనియర్ మరో రికార్డు సాధించాడు. 1970లో జైర్జిన్హో, 1994లో రొమారియో, 2002లో రొనాల్డో, రివాల్డోలు.. తొలి మూడు మ్యాచుల్లో గోల్స్‌తో బ్రెజిల్ విజయాల్లో కీలకమయ్యారు. 2026 ఎడిషన్‌లో గొప్పగా ఆడుతున్న వినిసియస్... మొరాకోపై గోల్‌తో బ్రెజిల్ మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. అనంతరం.. హైతీపై 3–0, స్కాట్లాండ్‌పై 3–0 విజయంలోనూ ఈ ఫార్వర్డ్ గోల్ ఉంది.

**మంకీ అంటూ..**

ఫుట్‌బాల్ మైదానంలో ఆటే కాదు చర్మం రంగూ ముఖ్యమే. ఈ జాతి వివక్ష కారణంగా వినిసియస్ జూనియర్ అవమానాలు పడ్డాడు. మూడేళ్ల క్రితం మే 22న రియల్ మాడ్రిడ్‌కు ఆడిన అతడిని కొందరు అభిమానులు హేళన చేశారు. నల్లజాతీయుడైన అతడిపై కొందరు జాతి వివక్షపూరిత వ్యాఖ్యలు చేశారు. వలెన్సియాతో మ్యాచ్ జరుగుతుండగా అతడిని టార్గెట్ చేసిన ల లిగా క్లబ్ ఫ్యాన్స్ కొందరు మొలినో.. మొలినో అంటూ అరిచారు. స్పానిష్ భాషలో మొలినో అంటే 'మంకీ' అని అర్థం. వినిసియస్‌ను వాళ్లు 'మంకీ.. మంకీ' అని మనసు నొచ్చుకునేలా ప్రవర్తించారు.

రేసిజానికి గురైన వినిసియస్ జూనియర్‌కు ఫుట్‌బాల్ ఆటగాళ్లు మద్దతు తెలుపుతున్నారు. 'నువ్వు ఒంటరివి కాదు. మేమంతా నీతో ఉన్నాం' అంటూ స్టార్ ప్లేయర్ కైలీ ఎంబాపే సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడు. తనపై జాత్యహంకార వ్యాఖ్యలు చేసిన లలిగా క్లబ్ ఫ్యాన్స్‌పై వినిసియస్ పోస్ట్ పెట్టాడు. అందులో.. 'లా లిగా ఒకప్పుడు రొనాల్డో, మెస్సీ వంటి ఆటగాళ్లకు ప్రసిద్ధి. కానీ, ఇప్పుడు రేసిజానికి కేంద్రంగా ఉంది' కౌంటర్ ఇచ్చాడు.



## వైభవ్ సూర్యవంశీ క్రేజ్

**ఐర్లాండ్‌లో నిమిషాల్లో**
**హాట్ కేకుల్లా అమ్ముడైన టీ20 టికెట్లు**

*టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ క్రేజ్ ఇప్పుడు దేశాన్ని దాటి.. అంతర్జాతీయ సరిహద్దులను తాకింది. మైదానంలో అతడి మెరుపులు చూసేందుకు స్వదేశీ అభిమానులే కాక.. విదేశీ ప్రేక్షకులు సైతం వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. తాజాగా ఐర్లాండ్‌తో జరగనున్న తొలి టీ20 మ్యాచ్ ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచింది. వైభవ్ ఆటను మైదానంలో ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఐర్లాండ్ అభిమానులు ఆసక్తి కనబరిచారు. దీంతో విక్రయానికి ఉంచిన తొలి టీ20 మ్యాచ్ టికెట్లన్నీ క్షణాల వ్యవధిలోనే హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి.*

*ఈ విషయాన్ని ఐర్లాండ్ క్రికెట్ చైర్మన్ బ్రియాన్ మాక్‌నీస్ స్వయంగా వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో వైభవ్‌కు పెరుగుతున్న ఆదరణకు ఈ టికెట్ల విక్రయాలే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. కేవలం అతడి బ్యాటింగ్ విధ్వంసాన్ని చూసేందుకే అభిమానులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారని, దీంతో ఈ మ్యాచ్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయని తెలిపారు.*

*ప్రపంచ క్రికెట్‌లో తనదైన ముద్ర వేస్తున్న ఈ యువ ఆటగాడి ప్రభావం గ్రౌండ్‌లోనే కాదు.. టికెట్ విండోల వద్ద కూడా స్పష్టంగా కనిపిస్తోందంటూ బ్రియాన్ మాక్‌నీస్ ప్రశంసల వర్షం కురిపించారు. మొత్తానికి ఐర్లాండ్ వేదికగా వైభవ్ సూర్యవంశీ సృష్టించబోయే అద్భుతాన్ని చూసేందుకు క్రికెట్ ప్రపంచం ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తోంది.*

## నాకౌట్‌లో ఈక్వెడార్.. దేశమంతా సెలవు ప్రకటించిన అధ్యక్షుడు



ఫిఫా వరల్డ్ కప్‌లో లీగ్ దశ దాటడమే గగనం. అలాంటిది నాలుగుసార్లు చాంపియన్‌ను ఓడించి నాకౌట్‌కు దూసుకెళ్తే ఆ కిక్కే వేరబ్బా. ఇప్పుడు ఈక్వెడార్ జట్టు, ఆ దేశ ప్రజలు అదే కిక్కులో మునిగితేలుతున్నారు. జర్మనీకి షాకిచ్చిన ఈక్వెడార్ నాకౌట్ బెర్తు పట్టేయడం ఆ దేశాన్ని సంబరాల్లో ముంచెత్తింది. తమ జట్టు అద్భుతం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన అధ్యక్షుడు డానియెల్ నొబోవా అజిన్ శుక్రవారం దేశమంతా సెలవు దినం ప్రకటించారు. ఆటగాళ్లు, కోచ్‌ను అభినందించిన ఆయన.. తమ జట్టు విజయాన్ని అభిమానులు సెలబ్రేట్ చేసుకోవడానికి వీలుగా హాలిడే డిక్లేర్ చేశారు.

సాకర్ వరల్డ్ కప్‌లో నాకౌట్‌లో అడుగుపెట్టడం చిన్న విషయమేమీ కాదు. మేటి జట్లను ఓడిస్తేగానీ లీగ్ దశ దాటటడం సాధ్యమవ్వదు. ఫిఫా వరల్డ్ కప్‌లో మెరుగైన ప్రదర్శన చేసి ఈక్వెడార్ ఈసారి అతిపెద్ద సంచలనం నమోదు చేసింది. గతంలో నాలుగుసార్లు చాంపియన్ అయిన జర్మనీపై 2–1తో జయభేరి మోగించి నాకౌట్ బెర్తు సాధించింది. దాంతో ఈక్వెడార్ అధ్యక్షుడు డానియెల్ నొబోవా అజిన్ ఆనందం పట్టలేకపోయారు. తమ జట్టు విజయాన్ని కీర్తించిన ఆయన.. దేశమంతా సెలవు ప్రకటించారు.

## ర్యాంకింగ్స్ ముఖ్యం కాదు.. వరల్డ్ కప్ గెలవడమే నా లక్ష్యం: శ్రీచరణి



ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్ 2026లో భారత్ స్టార్ స్పిన్నర్ శ్రీచరణి సరికొత్త రికార్డులతో దూసుకుపోతోంది. ఇటీవల అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ప్రకటించిన టీ20 ర్యాంకింగ్స్‌లో ప్రపంచ నెం.1 బౌలర్‌గా అవతరించిన విషయం తెలిసిందే. దీనిపై శ్రీచరణి స్పందిస్తూ... ప్రస్తుతానికి తన దృష్టంతా ప్రపంచకప్ గెలవడంపైనే ఉందని స్పష్టం చేసింది. ఒకే ప్రపంచకప్ ఎడిషన్‌లో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఆమె (12) సరికొత్త చరిత్ర సృష్టించింది.

ఓల్డ్ ట్రాఫోర్డ్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో షోర్ణా అక్తర్ వికెట్ తీయడం ద్వారా శ్రీచరణి ఈ టోర్నీలో తన 11వ వికెట్‌ను ఖాతాలో వేసుకుంది. తద్వారా 2020 ప్రపంచ కప్‌లో పూనమ్ యాదవ్ (10 వికెట్లు) పేరిట ఉన్న భారత రికార్డును ఈ 21 ఏళ్ల యువ స్పిన్నర్ బద్దలుకొట్టింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 'ప్రస్తుతం నా దృష్టి పూర్తిగా ప్రపంచకప్‌పైనే ఉంది. వ్యక్తిగత ర్యాంకింగ్స్ సంతోషాన్ని ఇస్తాయి, కానీ అవి నా ప్రాధాన్యత కాదు. సరైన లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేస్తూ జట్టుకు విజయాన్ని అందించడమే నా కర్తవ్యం' అని పేర్కొంది. బంగ్లాదేశ్ మ్యాచ్‌లో తన బౌలింగ్‌లో మూడు క్యాచ్‌లు చేజారినప్పటికీ ఒత్తిడికి లోనవ్వలేదని, క్యాచ్‌లు జారడం ఆటలో భాగమేనని పరిణతితో కూడిన సమాధానమిచ్చింది.

షఫాలీ వర్మ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో బంగ్లాదేశ్‌పై గెలిచిన భారత్, గ్రూప్–ఎలో రెండో స్థానంలో నిలిచి సెమీస్ అవకాశాలను మెరుగుపరుచుకుంది. తదుపరి జరగబోయే ఆస్ట్రేలియా మ్యాచ్ అత్యంత కీలకమైనదని, అయితే తాము ఎలాంటి అదనపు ఒత్తిడి లేకుండా ఎప్పటిలాగే ప్రణాళికలను పక్కాగా అమలు చేస్తామని చరణి ధీమా వ్యక్తం చేసింది.

## అమెరికాకు తుర్కియే షాక్

**3-2 తేడాతో అగ్రరాజ్యంపై విజయం**



ఫిఫా ప్రపంచ కప్ ఆసక్తికరంగా సాగుతోంది. చిన్న జట్లు సైతం పెద్ద జట్లకు గట్టి పోటీ ఇస్తున్నాయి. అంతేకాక కొన్ని మ్యాచుల్లో విజయం సాధించి, ఇంకొన్ని మ్యాచుల్లో డ్రా చేసుకుంటూ పెద్ద జట్లకు గట్టి షాక్ ఇస్తున్నాయి. ఇదే కోవాలో తాజాగా తుర్కియే సంచలన విజయం నమోదు చేసింది. గ్రూప్–డిలో ఇప్పటికే అగ్రస్థానంతో నాకౌట్‌కు అర్హత సాధించిన అమెరికాను 3–2 తేడాతో తుర్కియే ఓడించింది. ఈ లీగ్ నుంచి ఇప్పటికే నిష్క్రమించిన తుర్కియే.. పరువు కాపాడుకునేందుకు ఆడిన ఈ మ్యాచ్‌లో అద్భుత పోరాట పటిమ కనబరిచింది. సోఫియా స్టేడియంలో ప్రేక్షకుల కేరింతల మధ్య పోరు ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. ఈ మ్యాచ్‌లో అమెరికా తొమ్మిది మార్పులతో బరిలోకి దిగింది. మ్యాచ్ ప్రారంభమైన 3వ నిమిషంలోనే సెల్టిక్ డిఫెండర్ ఆస్టన్ ట్రస్టీ లభించిన కార్నర్ అవకాశాన్ని గోల్‌గా మలిచి అమెరికాకు 1–0 ఆధిక్యాన్ని అందించాడు. వెంటనే తుర్కియే స్టార్ ప్లేయర్ అర్దా గులెర్ కూడా 10వ నిమిషంలోనే మెరుపు గోల్‌తో స్కోరును సమం చేశాడు. ఆ తర్వాత 31వ నిమిషంలో ఎల్మాలి పాస్‌ను బారిస్ యిల్మాజ్ గోల్‌గా మలిచాడు. దీంతో ప్రథమార్ధంలో తుర్కియే 2–1 ఆధిక్యంలో నిలిచింది.

రెండవ అర్ధ భాగంలో పుంజుకున్న అమెరికా తరపున 49వ నిమిషంలో సెబాస్టియన్ బెర్‌హాల్టర్ చక్కని లో–షాట్‌తో స్కోరును 2–2తో సమం చేశాడు. అనంతరం స్టార్ ఆటగాడు క్రిస్టియన్ పులిసిక్ మైదానంలోకి రావడంతో స్టేడియం మార్మోగిపోయింది. పులిసిక్ గోల్ కొట్టేందు కొన్ని అద్భుత ప్రయత్నాలు చేసినప్పటికీ తుర్కియే డిఫెండర్ల శ్రేణిని ఛేదించలేకపోయాడు. ఈ క్రమంలో అందరూ మ్యాచ్ డ్రాగా ముగుస్తుందని భావించారు. అయితే చివరి నిమిషంలో తుర్కియే ఆటగాడు కాన్ అయ్హాన్ సాధించిన గోల్ అమెరికాను కోలుకోలేని దెబ్బతీసింది. ఈ ఓటమి నాకౌట్ పోరుకు ముందు అమెరికాకు హెచ్చరికలాంటిదని విశ్లేషకులు భావిస్తున్నారు. అలానే జపాన్–స్వీడన్ మ్యాచ్ 1–1తో డ్రా ముగిసింది.

చైతన్య రథం
సినిమా
శనివారం 27 జూన్ 2026 X

# స్పీడ్.. స్పీడ్‌గా 'వారణాసి'!



సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమానులకు కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులకు దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి శుభవార్త చెప్పారు. భారీ గ్లోబల్ ప్రాజెక్ట్ 'వారణాసి'పై ఎప్పుడెప్పుడు అప్‌డేట్ వస్తుందా అని వేయికళ్లతో ఎదురుచూస్తున్న అభిమానులకు రాజమౌళి టీమ్ అదిరిపోయే తీపికబురు అందించింది. సాధారణంగా జక్కన్న సినిమా అంటే ఏళ్లకు ఏళ్లు సమయం పడుతుందన్న భావన ప్రేక్షకుల్లో ఉంటుంది. అయితే అందుకు భిన్నంగా 'వారణాసి' షూటింగ్ మరో నాలుగు నెలల్లో పూర్తవుతుందని రాజమౌళి వెల్లడించారు. ఫ్రాన్స్‌లో జరిగిన ఆన్సీ ఇంటర్నేషనల్ యానిమేషన్ ఫెస్టివల్లో పాల్గొన్న రాజమౌళి అక్కడి మీడియాతో మాట్లాడుతూ.. వారణాసిలో ముఖ్యమైన భాగాలను పూర్తిచేశాం. యాక్షన్ సీక్వెన్స్‌ల చిత్రీకరణ మొత్తం పూర్తయింది. ప్రస్తుతం కథను అనుసంధానం చేసే చిన్న చిన్న సన్నివేశాలను షూట్ చేస్తున్నాం. ఈ ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్ మొదటి వారానికల్లా షూటింగ్ మొత్తం పూర్తవుతుందని తెలిపారు.

సినిమాను ఐమాక్స్ ఫార్మాట్లో రూపొందించడంపై మాట్లాడుతూ.. ఈ కథ ఐమాక్స్ అయితే అద్భుతంగా ఉంటుందని మొదటే అనుకున్నట్లు చెప్పారు. అయితే, ఈ ఫార్మాట్ కోసం మాత్రం 'వారణాసి' కథలో మార్పులు చేయలేదని, చిన్న చిన్న సర్దుబాట్లు చేసినట్లు వెల్లడించారు. మన కళ్లు సినిమా స్కోప్ ఫార్మాట్లో షూట్ చేయడానికి అలవాటు పడ్డాయి. నాకు కూడా అది ఇష్టమే. అయితే, మొదటి నుంచి మేము అనుకున్నది ఏంటంటే, అటు ఐమ్యాక్స్, ఇటు సినిమా స్కోప్ రెండింటికీ సరిపోయేలా సన్నివేశాలను ఫ్రేమ్ చేయాలనుకున్నాం. అదే అనామార్ఫిక్ ఫ్రేమింగ్ (సినిమా ప్రదర్శితమయ్యే స్క్రీన్‌కు అనుగుణంగా ఇమేజ్/వీడియో క్వాలిటీ దెబ్బతినకుండా పెద్దదిగా చేయడం). దీంతో తొలిరోజుల్లో కొన్ని సర్దుబాట్లు చేసుకోవాల్సి వచ్చింది. ఆ తర్వాత ఏది ఎలా చేయాలో మాకు అర్థమైంది. దీంతో పని సులభంగా అయిపోయిందిదని రాజమౌళి చెప్పారు.

మహేశ్కు జోడీగా ప్రియాంక చోప్రా నటిస్తోన్న ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇందులో కుంభ పాత్రలో నటించిన పృథ్వీరాజ్ సుకుమారన్ ఇటీవల ఈ సినిమా గురించి మాట్లాడుతూ అంచనాలు పెంచేశారు. రాజమౌళి కొన్ని సన్నివేశాల కోసం ఏకంగా 90 టేక్స్ తీసుకున్నారని తెలిపారు.

ఇక 'వారణాసి' విషయానికి వస్తే.. గత ఏడాదిన్నర కాలంగా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోన్న ఈ చిత్రం మేజర్ పార్ట్, అలాగే హై-వోల్టేజ్ యాక్షన్ సీన్స్ కూడా పూర్తయ్యాయని చిత్రబృందం ఎక్స్ వేదికగా అధికారికంగా ప్రకటించింది. దీంతో సూపర్ స్టార్ అభిమానులు హాయిగా ఊపిరి పీల్చుకుంటున్నారు. ఇదిలా ఉంటే, నెట్టింట ఇప్పుడు మరో ఆసక్తికరమైన వార్త తెగ వైరల్ అవుతోంది. ఈ సినిమా కథా విస్తృతి చాలా పెద్దది కావడంతో, వారణాసి కేవలం ఒక భాగంతో ఆగిపోదని, రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రాబోతుందని ఇండస్ట్రీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. మేకర్స్ సైతం ఈ భారీ కథను ఒకే సినిమాలో కుదించడం కన్నా, రెండు పార్టులుగా రిలీజ్ చేస్తేనే పూర్తి న్యాయం జరుగుతుందని భావిస్తున్నారట. అయితే ఈ వార్తల్లో ఎంతవరకు నిజముందనేది తెలియాలంటే మేకర్స్ నుండి అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

## ప్రపంచంలోని ఐ మ్యాక్స్ స్క్రీన్లన్నీ ఆ సినిమాకే!



ప్రపంచంలోని ఐ మ్యాక్స్ స్క్రీన్లన్నీ ఒక్క సినిమా కోసమే బుక్ అయ్యాయంటే ఆ సినిమా క్రేజ్ ఏ స్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు. హాలీవుడ్ దర్శకుడు క్రిస్టఫర్ నోలన్ సినిమా వస్తోందంటే ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో క్రేజ్ ఉంటుంది. ఆయన తెరపై కథను ఆవిష్కరించే తీరు ఒక ఎత్తయితే, అత్యున్నత సాంకేతిక విలువలతో సన్నివేశాలను తెరకెక్కించి అబ్బురపరచడం మరో ఎత్తు. అందుకే నోలన్ సినిమాలను ఐమ్యాక్స్ తెరపైనే చూసితీరాలని ప్రేక్షకులు కోరుకుంటారు. తాజాగా ఆయన తెరకెక్కించిన 'ది ఒడిస్సీ' పైనా భారీ అంచనాలున్నాయి. సినీ చరిత్రలోనే తొలిసారిగా 'ది ఒడిస్సీ' సినిమా మొత్తాన్ని ఐమ్యాక్స్ 70 ఎంఎం కెమెరాలతో చిత్రీకరించడం విశేషం..

గ్రీకు పురాణాల్లోని ఒడిస్సియస్ అనే రాజు జీవిత ప్రస్థానం ఆధారంగా ఫాంటసీ యాక్షన్ మూవీగా 'ది ఒడిస్సీ' తెరకెక్కింది. జులై 17న విడుదల కానున్న ఈ సినిమా కోసం భారత్ తోపాటు ప్రపంచంలోని అన్ని ఐమ్యాక్స్ స్క్రీన్లను కేటాయించారు. ఈ తెరలన్నింటినీ కొన్నివారాల పాటు ఈ సినిమా కోసం బ్లాక్ చేశారు. ఈ నేపథ్యంలో జులై 31న విడుదల కానున్న మరో హాలీవుడ్ చిత్రం "స్పైడర్‌మ్యాన్: బ్రాండ్ న్యూ డే' ప్రదర్శనకు ఐమ్యాక్స్ స్క్రీన్లు అందుబాటులో లేవు. దీంతో ఈ సినిమాను 'ప్రీమియం లార్జ్ ఫార్మాట్', '4డీఎక్స్' ఫార్మాట్లలో విడుదల చేయనున్నారు.

ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న 'స్పైడర్మ్యాన్' ఫ్రాంఛైజీలో వస్తున్న 'స్పైడర్‌మ్యాన్: బ్రాండ్ న్యూ డే'ను ఐమ్యాక్స్ థియేటర్లలో ప్రదర్శించడానికి వీలుగా చిత్రీకరించారు. అయితే ఐమ్యాక్స్ నిర్వహణ సంస్థ 'ది ఒడిస్సీ'కి ప్రాధాన్యమిచ్చి తమ స్క్రీన్లను ఆ చిత్రానికి కేటాయించింది.

## 'జైలర్ 2'.. హృతిక్ షూటింగ్ పూర్తి




'జైలర్ 2'లో తన షూటింగ్ పార్ట్‌ను బాలీవుడ్ అగ్రకథానాయకుడు హృతిక్ రోషన్ పూర్తి చేశారు. టైగర్ కా హుకూం.. అంటూ 'జైలర్' చిత్రంతో తనదైన స్టయిల్లో సందడి చేశారు రజనీకాంత్. దీనికి సీక్వెల్‌గా 'జైలర్ 2' రూపొందుతోన్న విషయం తెలిసిందే. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో హృతిక్ రోషన్ అతిథి పాత్రలో కనిపిస్తున్నారు. ఆయన పాత్రకు సంబంధించిన షూటింగ్ కూడా పూర్తయినట్లు సమాచారం. సెప్టెంబర్ 11న ఈ సినిమా విడుదల కానుంది.

రజనీకాంత్, హృతిక్ రోషన్ దాదాపు 40 ఏళ్ల తరువాత 'జైలర్ 2' సినిమాలో కలిసి నటించనున్నారు. 1986లో విడుదలైన 'భగవాన్ దాదా' అనే హిందీ సినిమాలో వీరిద్దరూ నటించారు. అప్పుడు పదేళ్ల వయసున్న హృతిక్ రోషన్ బాలనటుడిగా నటించాడు. ఈ సినిమాను హృతిక్ తండ్రి రాకేశ్ రోషన్ నిర్మించారు. ఇటీవల ఓ కార్యక్రమంలో ఈ సినిమా గురించి హృతిక్ మాట్లాడుతూ.. తన పక్కన ఉన్నది భారతీయ సినిమాలోనే ఒక అతిపెద్ద లెజెండ్ అనే విషయం అప్పట్లో తెలియలేదన్నారు.

## 'బాహుబలి 3' ఖాయం!

'బాహుబలి 3' ఉంటుందా.. లేదా ఎంతోకాలంగా ప్రేక్షకులను ఊరిస్తున్న ప్రశ్నకు సమాధానం దొరికింది. స్వయంగా ఆ సినిమా నటులే ఆ విషయం ప్రకటించారు. తాజాగా ఈ సినిమా 'బాహుబలి: ది టార్చ్ బేరర్' టైటిల్‌తో నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. డిజిటల్ స్ట్రీమింగ్ కన్నా ముందు సదరు ఓటీటీ సంస్థ ఓ వీడియోను ప్రదర్శించింది. ప్రేక్షకులకు సర్‌ప్రైజ్ ఇస్తూ 'బాహుబలి 3' ఉంటుందని ఆ వీడియోలో అధికారికంగా ప్రకటించారు.

ప్రభాస్, రానా, అనుష్క, సత్యరాజ్, రమ్యకృష్ణ కీలక పాత్రల్లో ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన ఎపిక్ యాక్షన్ మూవీ 'బాహుబలి'. రెండు భాగాలుగా వచ్చిన ఈ మూవీ టాలీవుడ్ సత్తాను ప్రపంచదేశాలకు తెలిసేలా చేసింది. తాజాగా 'బాహుబలి: ది టార్చ్ బేరర్' నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే దీని స్ట్రీమింగ్‌కు ముందు నెట్‌ఫ్లిక్స్ ఓ వీడియోను ప్రదర్శించింది. అందులో సినీ ప్రియులకు సర్ప్రైజ్ ఇస్తూ 'బాహుబలి 3' ఉంటుందని అధికారికంగా చెప్పారు. ఇప్పుడీ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

'ప్రపంచం ఈ ప్రకటనను ఊహించలేదు.. మీ అందరికోసం బాహుబలి మూడో భాగం రానుంది' అని ప్రభాస్, రానా, అనుష్క వెల్లడించారు.

ఇక ఈ వీడియోలో అనుష్క గురించి ప్రభాస్ మాట్లాడుతూ ఈ చిత్రం తనకు ఓ ఎమోషనల్ జర్నీ అని ప్రభాస్ భావోద్వేగానికి గురయ్యారు. ఇక సత్యరాజ్ మాట్లాడుతూ.. సెట్లో కాస్ట్యూమ్స్ చాలా ఉండేవని కనుచూపుమేరలో మొత్తం డ్రెస్ ఉండేవని అదిచూసి ఆశ్చర్యపోయినట్లు చెప్పారు. ఏదేమైనా 'బాహుబలి 3' ఉంటుందని చెప్పడంతో అభిమానులు ఆనందిస్తున్నారు.

గతంలో 'ఆర్‌ఆర్‌ఆర్' ప్రచారంలో రాజమౌళి మాట్లాడుతూ.. బాహుబలి 3 తీయడానికి అవకాశం ఉందని.. ఇప్పుడు కాకపోయినా భవిష్యత్తులో అయినా పార్ట్ 3 తీస్తానని అన్నారు. ఇప్పుడు మరోసారి నటీనటులు దీనిపై స్పష్టత ఇవ్వడంతో 'వారణాసి' తర్వాత జక్కన్న బాహుబలి మూడో భాగం పనులు ప్రారంభిస్తారని ఫ్యాన్స్ భావిస్తున్నారు. రెండుభాగాలతో చరిత్ర సృష్టించిన రాజమౌళి మూడో భాగంతో దాన్ని తిరగరాస్తారని కామెంట్స్ చేస్తున్నారు.



## 'ఓజీ 2'.. చకచకా స్క్రిప్ట్ పనులు



*పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానుల్లో ఇప్పుడు మరో వార్త హుషారు పెంచుతోంది. ఘన విజయం సాధించిన 'ఓజీ'కి ప్రీక్వెల్‌గా వస్తున్న 'ఓజీ 2' స్క్రిప్ట్ పనులు శరవేగంగా సాగుతూ ఇప్పటికే 70 శాతం పూర్తయినట్లు తెలుస్తోంది. ఇటీవల పవన్ కల్యాణ్ స్వయంగా 'ఓజీ' యూనివర్స్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి పవన్, సుజీత్ మధ్య చర్చా వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారింది. తదుపరి చిత్రం ప్రీక్వెల్‌గా ఉంటుందని, ఓజస్ గంభీర పాత్ర మూలాలు, గతాన్ని ఇందులో చూపిస్తారని వెల్లడించడంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. షూటింగ్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ప్రీక్వెల్ కు తమన్ సంగీతం అందించనున్నారని సమాచారం. పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై ఈ చిత్రం రూపొందుతోంది. ఈ భారీ ప్రాజెక్టు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడి కానున్నాయి.*